



# మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక






ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక:50:- ఆదివారం 5 అక్టోబర్ 2025:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు16:- వెలరూ/ 7-

శ్రీకాకుళం : విజయగనరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణ : గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్

ఉక్రెయిన్‌పై డ్రోన్లతో

## బాంబ్ దాడులు

రైల్వేస్టేషన్‌ను టార్గెట్ చేసిన రష్యన్ సైన్యం

రైలు బోగీలు దగ్ధం..

30 మందికి పైగా గాయాలు

దాడులపై ఉక్రెయిన్

అధ్యక్షుడు జెలెన్‌స్కీ మండిపాటు


రష్యన్ ఉన్మాదంపై ప్రపంచం నిర్లక్ష్య ధోరణి వహించవద్దని అభ్యర్థన



2

సుపరిపాలన దిశగా

# కూటమి ప్రభుత్వం



- ఆటో డ్రైవర్ల కోసం "సంక్షేమ బోర్డు"
- ఉబర్, ర్యాపిడో,ఓలా తరహా లో యాప్
- 'ఆటో డ్రైవర్ సేవలో ' సిఎం చంద్రబాబు
- 436 కోట్ల రూపాయలు ఖాతాల్లో జమ

**అమరావతి (మనసులో మాట) అక్టోబర్ 4:** ఆటో డ్రైవర్ల కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించారు. విజయ వాడ సింగ్‌నగర్ మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో "ఆటో డ్రైవర్ సేవలో" కార్యక్రమాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఒకొక్కరికి రూ.15వేల వంతున 2,90,669మంది ఆటో క్యాబ్ డ్రైవర్ల ఖాతాల్లోకి 436 కోట్ల రూపాయలను ముఖ్యమంత్రి జమచేశారు. అంతకుముందు ఉండవల్లిలోని సిఎం క్యాంపు కార్యాలయం నుండి ముఖ్య మంత్రి చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్, ఐటి మినిస్టర్ నారా లోకేష్, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు



పివిఎన్ మాధవ్‌లు వేర్వేరుగా ఆటోల్లో ప్రయాణించి సభా ప్రాంగణానికి చేరుకున్నారు. అంతే కాకుండా వేదికపై ఉన్న నేతలందరూ ఆటో డ్రైవర్ల యూనిఫామ్ షర్టును ధరించారు. నిధులను ఖాతాల్లో జమ చేసిన అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ తమ ప్రభుత్వం

మిగతా 2

గాజా యుద్ధం

## ముగింపునకు ముందడుగు

అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌పై భారత ప్రధాని మోదీ ప్రశంసలు



2

తక్కువ దశల్లోనే

## బీహార్ ఎన్నికలు



2

# త్వరలో జిల్లాల పర్యటన

### క్షేత్రస్థాయిలో కూటమి నేతలతో కలిసి పనిచేయాలి-డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్



**అమరావతి (మనసులో మాట) అక్టోబర్ 4:** త్వరలో జిల్లాల పర్యటనలు చేయనున్నట్లు డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ ప్రకటించారు. మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో శనివారం పార్టీ ఎంపి, ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నామినేటెడ్ పోస్టులపై ఎమ్మెల్యేల అభిప్రాయాలను, క్షేత్రస్థాయి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పవన్‌కల్యాణ్ మాట్లాడుతూ.. పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా చర్యలు చేపట్టాలని ఎంపి, ఎమ్మెల్యేలకు సూచించారు. క్షేత్రస్థాయిలో కూటమి నేతలతో కలిసి పనిచేయాలని ఆయన ఆదేశించారు. ఎక్కడైనా అభిప్రాయ భేదాలు తలెత్తితే ఎప్పటికప్పుడు పరిష్కరించుకోవాలన్నారు. నియోజకవర్గాల్లో పెండింగ్ హామీలు, ప్రధాన సమస్యలను తన దృష్టికి తీసుకురావాలన్నారు. నిత్యం జనాల్లో ఉండేలా కార్యక్రమాలు రూపొందించుకోవాలని పవన్‌కల్యాణ్ సూచించారు.

## గురుకుల పాఠశాలలో 60 మందికి పచ్చకామెర్లు



వారం వ్యవధిలో ఇద్దరి మృతి

**కురుపాం(మనసులో మాట) అక్టోబర్ 4:** పచ్చకామెర్లు, విష జ్వరాలతో పార్వతీపురం మన్యం జిల్లాలో విద్యార్థినులు హడలిపోతున్నారు. కురుపాం బాలికల గురుకుల పాఠశాలలో 60 మంది పచ్చకామెర్లతో బాధపడుతున్నారు. వారం రోజుల వ్యవధిలో

మిగతా 2

# చర్చల్లేవ్.. సరెండరే!

మావోయిస్టులతో ఇక మాట్లాడేందుకు ఏముంది?

బస్తర్ అభివృద్ధికి మావోయిస్టులే అడ్డంకి

మార్చి 31 నాటికి వారిని తుదముట్టిస్తాం

కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా



**రాయ్‌పూర్, (మనసులో మాట) అక్టోబర్ 4:** 'మావోయి స్టులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలని కొందరు కోరుతున్నారు. మేం వారి తో ఎలాంటి చర్చలు జరపం. చర్చల ప్రసక్తే లేదు. వారితో మాట్లాడటానికేముంది? వారు ఆయుధాలు వదిలేసి లొంగిపోయేందుకు సిద్ధంగా ఉంటే మాత్రం స్వాగతిస్తాం' అని

మిగతా 2

రాహుల్ మోటార్ సైకిల్

# డైరీస్ మార్క్సిజం

బ్రెజిల్, కొలంబియా, పెరూ, చిలీ దేశాల్లో పర్యటన

వ్యాపార వర్గాలు, విద్యార్థులు, రాజకీయవర్గాలతో భేటీ

చేగువేరా 'మోటార్ సైకిల్ డైరీస్'తో పోలుస్తున్న నెటిజన్లు



**న్యూఢిల్లీ, (మనసులో మాట) అక్టోబర్ 4:** ఏఐసీసీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ గతంలో చేపట్టిన నాలుగు దేశాల దక్షిణ అమెరికా పర్యటన మార్క్సిస్ట్ భావ జాలాన్ని చాటిచెప్పేలా ఉందని ప్రస్తుతం దేశ వ్యాప్తంగా చర్చ జరుగుతున్నది. రాహుల్ పర్యటిస్తున్న బ్రెజిల్, కొలంబియా, పెరూ, చిలీకి చెందిన నాయకులు బలమైన మార్క్సి స్ట్ ఆలోచనపరులు కావడం, అక్కడి వ్యా పార వర్గాలు, విద్యార్థులు, రాజకీ య, విద్యావేత్తలతో భేటీ కావడం ఆసక్తికరమైన అంశం.ఈ పర్యటనపై నెటిజన్లపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. రాహుల్ కొంతకాలం నుం చి కుల గణన, పేదలకు సంపద పంపిణీ వం టి అంశాలను బలంగా సమర్థిస్తున్నారు. అలాగే, క్రోనీ

మిగతా 2

## విద్య, వైద్యం ప్రభుత్వ బాధ్యత



2

## నీరవ్‌మోదీ అరెస్ట్

నవంబరు 23న..భారత్‌కు అప్పగింత




3

నాగార్జునసాగర్‌కు

## వరద ప్రవాహం

26 గేట్లు ఎత్తి నీటి విడుదల



2

జపాన్‌కు తొలి

## మహిళా ప్రధాని



3

నాసాపై యుఎస్

## షట్‌డౌన్ ప్రభావం



2

DR. K. ATCHUTA RAO MANAGING DIRECTOR

KANCHARLA MEDIA GROUP
BEYOND MEDIA, INTO HEARTS

సంబంధిత ఉద్యోగాలు

- మార్కెటింగ్ టీమ్ లీడర్స్
- మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్
- జిల్లా బ్యూరోలు
- స్టాఫ్ రిపోర్టర్‌లు
- స్ట్రింగర్స్/రూరల్ రిపోర్టర్స్
- సర్క్యులేషన్ ఇంచార్జ్ లు
- డిటిపి ఆపరేటర్స్
- సబ్ ఎడిటర్స్
- డెస్క్ ఇంచార్జ్ లు
- యాడ్ డిజైనర్స్
- కంటెంట్ రైటర్స్
- యాంకర్స్/ న్యూస్ ప్రెజెంటర్స్
- ప్రోగ్రామ్ మేనేజర్ లు
- వీడియో ఎడిటర్స్
- వీడియో గ్రాఫర్స్
- అకౌంటెంట్
- రిసెప్షనిస్ట్
- ఆఫీసు బాయ్స్

విశాఖపట్నం, విజయనగరం మరియు శ్రీకాకుళం జిల్లాలకు, ఆ జిల్లాలలోని మండలాలకు

- అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత - కొత్తవారికి అవకాశం
- స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వబడును
- జీతం : రూ.10, 000/- నుండి 40, 000/- లు వరకు ( టిఏ & డిఏ లు అదనం)
- ప్రతీ ఏటా జీతం పెరుగుదల..
- ప్రతీ ఒక్కరికీ ప్రమాద బీమా మరియు ఆరోగ్య బీమా సౌకర్యం

Head Office : Plot No. 149/12, Ushodaya Junction, Beside Ushodaya Function Hall, Visakhapatnam - 530 017
Marketing Office : Leela Sundarayya Nagar, TIC Point , Land Mark: Hindi College, Sector - 3, Arilova Main Road, Visakhapatnam -530040 Contact : 8125715809 / 0891-4540746
Branches : HYDERABAD, VIJAYAWADA, TIRUPATHI
Email : marketing.kancharlamedia@gmail.com / admin@kancharlatv.com

## ఉక్రెయిన్‌పై డ్రోన్లతో బాంబ్ దాడులు

కీవ్, అక్టోబర్ 4: ఉక్రెయిన్ట్‌-రష్యా దేశాల మ ధ్య యుద్ధం ఇప్పట్లో ముగిసేటట్లు కనిపిం చడంలేదు. రష్యన్ సైన్యాలు శనివారం ఉక్రెయి న్‌లోని సుమీ రైల్వేస్టేషన్‌ను లక్ష్యంగా చేసుకుని డ్రోన్లతో బాంబ్ దాడులు చేశాయి. దాడుల్లో కొన్ని బోగీలు దగ్ధమై 30 మందికి పైగా ఉక్రెయిన్ పౌ రులు క్షతగాత్రులయ్యారు. ప్రమాద తీవ్రత, ప్రాణ నష్టంపై స్పష్టత రానప్పటికీ, ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతు న్నాయని, బోగీల్లో చిక్కుకున్న ప్రయాణికుల కోసం రెస్క్యూ సిబ్బంది గాలిస్తున్నట్లు తెలిసిందిదాడులకు సం బంధించిన దృశ్యాలను ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ దాడులపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ‘సుమీ ప్రాం తంలోని రైల్వే స్టేషన్‌పై రష్యన్ సైన్యం డ్రోన్ దాడులు జరిపింది. దాడుల్లో అనేక మంది గాయపడ్డారు. సామాన్య పౌరులను లక్ష్యంగా చేసుకుని రష్యా దాడులు చేయడం దారుణం. ర ష్యా ఉన్మాద ప్రవర్తన పట్ల ప్రపంచం నిర్లక్ష్య ధోర ణి వహించకూడదు. యుద్ధం ముగింపుపై ఐరోపాదేశాలతో పాటు అమెరికా నుంచి ఎన్నో ప్రకటనలు వింటున్నాం. కానీ, మాకు కేవలం మాటల సాయం సరిపోదు. బలమైన సహకారం అవసరం’ అని పేర్కొన్నారు.

# తక్కువ దశల్లోనే బీహార్ ఎన్నికలు

పాట్నా : బీహార్ అసెంబ్లీ ఎన్నికలను వీలైనంత సాధ్యమైనంత తక్కువ దశల్లో ముగించాలని ఆ రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు శనివారం ఎన్నికల కమిషన్‌కు విజ్ఞప్తి చేశాయి. కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్, ఎన్నికల కమిషనర్లు వివేక్ జోషి, సుఖ్‌బీర్ సింగ్ సంధూలతో బీహార్ రాజకీయ పార్టీల ప్రతినిధులు సమావేశమయ్యారు. రాష్ట్రంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం జరుగుతున్న సన్నాహాలను సమీక్షించేందుకు రెండు రోజుల పర్యటన కోసం ఇసి ప్రతినిధి బృందం శుక్రవారం రాత్రి పాట్నా చేరుకుంది. మొదటి రోజైన శనివారం గుర్తింపు పొందిన 12రాజకీయ పార్టీల ప్రతినిధులను కలిసింది. వీటిలో ఆరు జాతీయ పార్టీలు కాగా మరో ఆరు ప్రాంతీయ పార్టీలు. జాతీయ పార్టీల్లో ఆప్, బిఎస్‌పి, బిజెపి, సిపిఎం, కాంగ్రెస్, నేషనల్ పీపుల్స్ పార్టీ (ఎన్‌పిపి) వుండగా ప్రాంతీయ పార్టీల్లో సిపిఐ(ఎంఎల్) లిబరేషన్, జెడి(యునైటెడ్), లోక్ జనశక్తి పార్టీ (పాశ్వాన్), ఆర్‌జెడి, ఆర్‌ఎల్‌జెపి, ఆర్‌ఎల్‌ఎస్‌పిలు వున్నాయి.

బీహార్‌లో ఓటరు ప్రాతినిధ్యం పెరిగేందుకు గానూ దీపావళి, ఛాత్ పండుగ ముగిసిన తరువాత ఎన్నికలు నిర్వహించాలని రాజకీయ పార్టీలు ఈ సమావేశంలో డిమాండ్ చేశాయి. సాధ్యమైనంత వరకు వీలైనంత తక్కువ దశల్లో నిర్వహించాలని సూచించాయి. ఎన్నికల తేదీలు ప్రకటించిన తర్వాత కనీసం 28రోజులు మధ్యలో గ్యాప్ వుండాలని కూడా సూచించారు. అయితే, ఈ సమావేశంలో ఓటు వేయడానికి బురా?లు ధరించి వచ్చే మహిళలను, వారి ఓటరుకార్డులను పూర్తిగా తనిఖీ చేయాలని బిజెపి ప్రతినిధులు ఇసి బృందాన్ని డిమాండ్ చేశారు. మహిళల బురా?లు తొలగించాలని తెలిపారు. అలాగే, ఓటింగ్ పూర్తయిన తరువాత పోలింగ్ ఏజెంట్లు ఫారమ్ 17సి సేకరించేలా చూడాలని, దీని వల్ల ఓటింగ్ ప్రక్రియ సజావుగా సాగిందో లేదో తెలుస్తుందని, ఇవిఎంలపై ఉన్న సందేహాలు కూడా తొలగిపోతాయని చెప్పారు. అయితే, మహిళలపై బిజెపి నాయకులు చేసిన వ్యాఖ్యలను ఆర్‌జెడి ఖండించింది. బురా? ధరించిన మహిళలను అవమానించటం తగదని, ఇది రాజకీయ కుట్రే అని విమర్శించింది.రెండు దశల్లో ముగించాలని ఆర్‌జెడి డిమాండ్ చేసింది. ఆర్‌జెడి జాతీయ ప్రధాన కార్యదర్శి చిత్తరంజన్ గగన్, ఎంపి అభరు కుష్వాహాలు ఇసి సమావేశానికి హాజరై తుది జాబితాలో తొలగించిన 3.66లక్షల మంది ఓటర్ల పేర్లు, కారణాలను వెల్లడించాలని డిమాండ్ చేశారు. అభరు కుశ్వాహా మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్‌ఐఆర్ తరువాత ఓటరు జాబితా నుంచి ఏకంగా 3,66,000 ఓటర్లను తొలగించారని, దీనిపై తమకు అభ్యంతరాలు ఉన్నాయని అన్నారు. తొలగించిన ఓటర్ల జాబితాను అందుబాటులో ఉంచాలని ఇసి ఆయన కోరారు.జెడియు కార్యనిర్వాహక అధ్యక్షుడు సంజరు ఝా మాట్లాడుతూ ఛాత్ తర్వాత ఒక దశలోనే పోలింగ్ ముగించాలని సూచించారు. వీలయితే మహారాష్ట్ర మాదిరిగా బీహార్‌లోనూ ఒకే విడతలో పోలింగ్ జరపాలని విజ్ఞప్తి చేశారు. ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లిన బీహారీలు దీపావళి,ఛాత్ పండుగలకు స్వస్థలాలకు తిరిగి వస్తారని, కాబట్టి అప్పుడు పోలింగ్ నిర్వహించటం వల్ల ఓటింగ్ శాతం పెరుగుతుందని అన్నారు. బీహార్‌లో నిర్వహించే ముఖ్యమైన పండుగల్లో ఛాత్ ఒకటి. ఈ పండుగను దీపావళి తర్వాత ఆరు రోజులకు జరుపుకొంటారు.లోక్ జనశక్తి పార్టీకి చెందిన నాయకులు మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల సంఖ్యను 1200 నుంచి 800కు తగ్గించాలని కోరారు. సీనియర్ సిటిజన్లను పోలింగ్ బూత్‌లకు తీసుకురావడానికి ఎన్నికల సంఘం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు.ప్రతి పోలింగ్ బూత్‌లోనూ తమ ఏజెంట్‌ను పెట్టుకోవాలని ఇసి ఈ సందర్భంగా అన్ని పార్టీలకూ సూచించింది. ఇటీవల ఇసి చేపట్టిన పలు కొత్త చొరవలను పార్టీల ప్రతినిధులు ప్రశంసించారు.రాజకీయ పార్టీలతో సమావేశానంతరం డివిజనల్ కమిషనర్ల, ఐజిలు, డిఐజిలు, జిల్లా ఎన్నికల అధికారులు, సీనియర్ ఎస్‌పిలు, ఎస్‌పిలతో ఇసి బృందం సమావేశమైంది. ప్రస్తుత బీహార్ శాసనసభ గడువు నవంబర్ 22న ముగియనుంది. కనుక అంతకు ముందే కొత్త శాసనసభ ఏర్పాటు చేయాలి. దీపావళి ఈ నెల 20న వస్తుంది. నాలుగు రోజుల ఛాత్ పండుగ ఈ నెల 28న ముగుస్తుంది. కనుక నవంబర్ మొదటివారంలో ఎన్నికలు జరిగే అవకాశం కనిపిస్తోంది. 2020లో మూడు దశల్లో బీహార్ ఎన్నికలు నిర్వహించారు.

## రాహుల్ ‘మోటార్‌సైకిల్ డైరీస్ మార్క్సిజం’

మొదటి పేజీ తరువాయి

పెట్టుబడిదారీ విధానాన్ని విమర్శిస్తున్నారు. సామ్యవాదం కేవలం మాటలకే పరిమితం కాకుండా, పాలనలో ఉన్న ఈ దేశాలను ఆయన సందర్శించడం వెనుక, ఏదైనా సైద్ధాంతిక అనుబంధం ఉం దా అనే ప్రశ్న సహజంగానే తలెత్తుతున్నది. 73 ఏళ్ల క్రితం నూనుగుమీసాల ప్రాయంలో చేగువేరా, అతడి స్నేహితుడు అల్బెర్టో గ్రెనడో కలిసి చేసిన ప్రయాణం వారి జీవితాలను మార్చివేసింది‘మోటార్ సైకిల్ డైరీస్’ పేరుతో తర్వాత పుస్తకం విడుదలైంది. చే ఏకంగా ప్రపంచ ప్రఖ్యాత విప్లవకారుడయ్యా డు. యాత్రలో చే ప్రత్యక్షంగా చిలీ, పెరూ, వెనుజులా ప్రజల కడగండ్లను చూశాడు. దక్షిణ అమెరికా ఖండంలో రాజ్యమేలుతున్న దోపిడీ, అసమానతలు చూసి విప్లవకారుడిగా అవతరించాడు. సరిగ్గా అలాగే రాహుల్‌గాంధీ గత ఏడాది సార్వత్రిక ఎన్నికల ముందు వామపక్ష ప్రభుత్వం ఏలుతున్న కొలంబియా రాజధాని బొగొటాలో తన పర్యటనను ప్రారంభించారుచేగువేరాకు, ఆయన పర్యటనకు సంబంధం, సారుప్యం లేకపోయినా తన ప్రయాణంలో పదే పదే ‘మోటార్‌సైకిల్ డైరీస్’ అనే ప్రస్తావన తీసుకొచ్చారు. పర్యటన తర్వాత చేగువేరా మాదిరిగానే, రాహుల్ కూడా భారత్ జోడో యాత్ర చేపట్టాడు. భారతదేశవ్యాప్తంగా ఉన్న నిరుపేదల కష్టాలను చూశాడు. అసమానతలను దగ్గరగా చూశాడు. యాత్రలో యువత ఉద్యమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.రాహుల్ కొలంబియాలో భారతీయ బైక్ కంపెనీలను ప్రశం సిస్తూ బజాజ్ పల్సర్‌తో దిగిన ఫొటోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. గత నెలలో బిహార్‌లో ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్‌తో కలిసి చేపట్టిన ‘ఓటర్ అధికార యాత్ర’ సందర్భంగా రాహుల్ బైక్ నడిపారు. స్థానికుడి నుంచి ఆ వాహనం తీసుకుని నడు పగా, అది కాస్త చోరీకి గురైంది. రాహుల్ దీంతో వాహనదారుడికి కొత్త బైక్‌ను కొనిచ్చారు. ఇలా రాహుల్‌కు, బైక్‌లకు తరచుగా సంబంధం కనిపిస్తూనే ఉంది.

## సుపరిపాలన దిశగా కూటమి ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి

ఆటో, మాక్సిక్యాబ్, క్యాబ్ డ్రైవర్లందరికీ అందుబాటులో ఉంటుందని చెప్పారు. ఉబర్, ర్యాపిడో, ఓలా యాప్‌ల వల్ల ఆటో డ్రైవర్లు కొంత ఇబ్బంది పడుతున్నారని, ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వమే ప్రత్యేకంగా యాప్‌ను రూపొందించి అందుబాటులోకి తెస్తుందని చెప్పారు. యాప్ ద్వారా డ్రైవర్లకు బుకింగ్‌లు రావడంతో పాటు ప్రజలకు కూడా పడిగాపులు పడే అవసరం టెక్నాలజీ ద్వారా సహకారం అందిస్తామన్నారు. దీనికోసం అవసరమైతే కంట్రోల్‌రూమ్‌ను కూడా ఏర్పాటు చేస్తామన్నారు. యాప్ ద్వారా వచ్చే ఆదాయాన్ని ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసమే ఖర్చుపెడతామని అన్నాపరు. గత పాలకులు రోడ్లను అసలు పట్టించుకోలేదని, తాము అధికారంలోకి వచ్చేసరికి రోడ్లన్నీ గుంతల మయంగా ఉన్నాయని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 23వేల కిలోమీటర్ల మేర మరమ్మతులు చేసిగుంతలు లేని రోడ్లను తయారు చేశామన్నారు. డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ మాట్లాడుతూ సమర్ధవంతమైన నాయకత్వం, ప్రణాళికా బద్దమైన పాలన ఉంటే ఏ రాష్ట్రమైనా సుభిక్షంగా ఉంటుందన్నారు.

తమ ప్రభుత్వం ప్రతి అడుగులో ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ హామీలకు కార్యరూపం ఇస్తూ ప్రజలందరికీ అండగా నిలుస్తున్నదన్నారు. . స్త్రీ శక్తి పథకంతో ఇబ్బంది పడుతున్న ఆటో డ్రైవర్ల కుటుంబాల్లో భరోసా నింపేందుకే ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని ప్రారంభించినట్లు పవన్‌కల్యాణ్ తెలిపారు. స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం కేబినెట్‌లో చర్చకు వచ్చిన సందర్భంలో ఆటో డ్రైవర్ల ఇబ్బందుల గురించి తాను ప్రస్తావించానన్నారు. ఆటో డ్రైవర్లను ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయబోమని సిఎం మాటిచ్చారన్నారు. ఆటో డ్రైవర్లకు అండగా నిలబడి వారి జీవనోపాధి కాపాడటం బాధ్యతగా భావిస్తున్నామన్నారు. రాష్ట్ర ఐటి శాఖ మంత్రి నారా లోకేష్, రవాణా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్, విజయవాడ ఎంపి కేశినేని చిన్ని, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావుతో పాటు జిల్లాలోని పలువురు ఎమ్మెల్యేలు, రవాణాశాఖాధికారులు పాల్గన్నారు.

# చర్చల్లేవ్. సరెండరే!

మొదటి పేజీ తరువాయి

కేంద్ర హెూం శాఖ అమిత్ షా స్పష్టం చేశారు. ఛత్తీస్‌గఢ్‌లోని జగదల్‌పూర్‌లో శనివారం నిర్వ హించిన ‘బస్తర్ దసరా లోకోత్సవ్’, ‘స్వదేశీ మేళా’లో ఆయన మాట్లాడారుప్రభుత్వం ప్రకటించిన పునరావాస పథకాలను మావోయిస్టులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మావోయిస్టులతో చర్చల ప్రతిపాదనను తోసిపుచ్చారు. మావోయిస్టు పార్టీకి ఆకర్షితులై తప్పుదోవ పట్టిన వారిని, జనజీవన స్రవంతిలో కలిసేలా చూడాలని పిలుపునిచ్చారు. వచ్చే ఏడాది మార్చి 31లోపు ఆ ప్రాంతంలో మావోయిస్టు పార్టీని తుదముట్టిస్తామని పునరుద్ఘాటించారు.బస్తర్ అభివృద్ధికి మావోయిస్టు పార్టీనే అడ్డంకి అని, మార్చి కల్లా ఆ ప్రాంతాన్ని మావోయిస్టు రహిత ప్రాం తంగా మారుతుందన్నారు. మావోయిస్టులు బస్తర్‌లో శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే భద్రతా దళాలు తగిన గుణపాఠం చెప్తాయని హెచ్చరించారు. మావోయిస్టు పార్టీ వల్ల బస్తర్ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదని పేర్కొన్నారుదేశంలోని ప్రతి గ్రామానికి విద్యుత్, తాగునీరు, రోడ్లు, టాయిలెట్లు, ఆరోగ్య బీమా, రేషన్ బియ్యం వంటి అభివృద్ధి ఫలాలు అందుతున్నాయని, కానీ.. బస్తర్ ప్రాంతం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని వాపోయారు. బీజేపీ ప్రభుత్వం గడిచిన పదేళ్లలో ఛత్తీస్‌గఢ్ అభివృద్ధికి రూ.4 లక్షల కోట్లకు పైగా నిధులు కేటాయించిందని తెలిపారు. మావోయిస్టు పార్టీ బస్తర్ అభివృద్ధిని అడ్డుకోలేదని పేర్కొన్నారు. ఆదివాసీల అభ్యున్నతే బీజేపీ లక్ష్యమని స్పష్టం చేశారు.

## గురుకుల పాఠశాలలో 60 మందికి పచ్చకామెర్లు

మొదటి పేజీ తరువాయి

ఇద్దరు విద్యార్థినులు మృతి చెందారని, మరో 19 మందిని మెరుగైన వైద్య పరీక్షల కోసం కేజీహెచ్‌కు తరలించామని సూపరింటెండెంట్ వాణి తెలిపారు. దసరా సెలవులకు బాలికలు ఇళ్లకు వెళ్లారని, అక్కడి నుంచి వచ్చాక వారి ఆరోగ్య పరిస్థితి క్షీణించిందన్నారు. కురుపాం గురుకుల పాఠశాలలో 38 మందికి పచ్చకామెర్లు తీవ్రంగా ఉన్నాయని చెప్పారు. వైద్య బృందం కురుపాం గ్రామంలో నీటి నమూనాలను సేకరించిందని, పీడియాట్రిక్ వైద్యులు బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారని వెల్లడించారు.

## 6 లైన్లతో ఎలివేటెడ్ కారిడార్

అమరావతి (మనసులో మాట) అక్టోబర్ 4: అమరావతిలో నిర్మించిన సీడ్ యాక్సెస్ రోడ్డు (ఇ-3)ని జాతీయ రహదారి వరకూ విస్తరించేందుకు అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎడిసిఎల్) కొత్త ప్రణాళికను రూపొందిస్తోంది. దొండపాడు నుంచి వెంకటపాలెం వరకూ నిర్మించిన ఈ రహదారిని అక్కడ నుండి మణిపాల్ వద్ద 16వ నెంబరు జాతీయ రహదారిలో కలపనున్నారు. 45వ ప్యాకేజీలో భాగంగా రెండోదశలో సీతానగరం నుండి మణిపాల్ ఆస్పత్రి వరకూ సుమారు రూ.613.30 కోట్లతో దీనిలో 6 లైన్ల ఎలివేటెడ్ కారిడార్లు, బ్రిడ్జ్‌లు, అండర్‌పాస్‌లు నిర్మించనున్నారు. 2024 చివర్లో ప్రభుత్వం ఈ అంచనాలు రూపొందించింది. అయితే ప్రాజెక్టులో స్వల్ప మార్పులతో గతంలో ఉన్న అంచనాలు సవరించేందుకు ప్రభుత్వం జిఓ ఆర్‌టి 1089 విడుదల చేసింది. ఎపిసిఆర్‌డిఎ అదనపు కమిషనర్ ఛైర్మన్‌గానూ, ఎడిసిఎల్ చీఫ్ ఇంజినీరు మెంబర్ కన్వీనర్‌గానూ వ్యవహరించే ఈ కమిటీలో ఆర్‌అండ్‌బి, పబ్లిక్ హెల్త్, ఎపిసిఆర్‌డిఎ ఇఎన్‌సిలు, గుంటూరు ఆర్‌డిఓ సభ్యులుగా ఉంటారు. రెండోదశలో నిర్మించే ఎలివేటెడ్ కారిడార్ పనులకు గతంలో నిర్ణయించిన ధరలు సరిపోవని వాటిని సవరించాలని నిర్ణయించి వెంటనే కమిటీ కూడా ఏర్పాటు చేశారు. ఈ రోడ్డును సీతానగరం నుండి ఎన్‌టిఆర్ కట్ట వరకూ ఆధునిక పద్ధతుల్లో వైర్ బ్రిడ్జి, ఎలివేటెడ్ కారిడార్ రూపంలోనూ, మణిపాల్ ఆస్పత్రి వద్ద జాతీయ రహదారికి అండర్‌పాస్ నిర్మించి జాతీయ రహదారిలో ఇంటర్‌ఛేంజ్ పద్ధతిలో నిర్మించాలని ప్రతిపాదనలు చేశారు. ఈ ప్లానులో స్వల్ప మార్పులు జరిగే అవకాశం ఉన్నట్లు తెలిసింది.

## నాగార్జునసాగర్‌కు వరద ప్రవాహం.. 26 గేట్లు ఎత్తి నీటి విడుదల

నాగార్జున సాగర్:(మనసులో మాట) అక్టోబర్ 4: నాగార్జునసాగర్ జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. దీంతో అధికారులు 26 గేట్లను ఎత్తి నీటిని 2.70 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతుండగా.. ఔట్ ఫ్లో కూడా అంతే మొత్తంలో విడుదల చేస్తున్నారు. సాగర్ కుడి కాల్వకు 10,040 క్యూసెక్కులు, ఎడమ కాల్వకు 8,193 క్యూసెక్కులు, పవర్ హౌస్‌కు 33,291 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. స్పిల్ వే ద్వారా 2.16 లక్షల క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు.

## మందస కార్గో ఎయిర్ పోర్టుపై కొత్త డ్రామా

**నేడు పలాసలో రైతులతో సమావేశానికి ఏర్పాట్లు- భగ్గుమన్న రైతులు-సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్లు ప్రకటన**

శ్రీకాకుళం (మనసులో మాట) అక్టోబర్ 4: మందస కార్గో ఎయిర్‌పోర్టుపై ప్రభుత్వం కొత్త డ్రామాకు తెర లేపింది. ప్రాజెక్టు, పోర్టు ఏదేని ప్రాంతంలో నిర్మిస్తే ప్రభావిత గ్రామాల్లో సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవడం సాధారణంగా జరిగేదే. మందస కార్గో ఎయిర్‌పోర్టు నిర్మాణ విషయంలో ప్రభుత్వం ఇందుకు భిన్నంగా నిర్ణయం తీసుకుంది. మందస కార్గో ఎయిర్ పోర్టు ప్రభావిత గ్రామాల్లో కాకుండా ఏ మాత్రమూ సంబంధం లేని పలాసలో నిర్వహించడం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశమైంది. మందసలోని లక్ష్మీపురం, బేతాళపురం రెవెన్యూ గ్రామాల పరిధిలోని ఎనిమిది గ్రామాలు, వజ్రపుకొత్తూరు మండలం మెట్టూరు, చీపురుపల్లి రెవెన్యూ గ్రామాల పరిధిలోని మరో ఎనిమిది మొత్తం 16 గ్రామాల్లో ఎయిర్‌పోర్టు నిర్మాణానికి ప్రాథమికంగా ప్రభుత్వం ప్రతిపాదనలు చేసింది. మొత్తం 1,383.25 ఎకరాలను సేకరించాలని నిర్ణయించింది. భూములు ఇచ్చే రైతులు, స్థానిక ప్రజలతో ప్రభావిత గ్రామాల్లో సమావేశం నిర్వహించాల్సి ఉండగా, పలాసలోని రైల్వే ఇనిస్టిట్యూట్‌లో రైతులతో ఈ నెల ఐదున సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు ఈ నెల మూడున కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేరుతో గ్రామాల్లో దండోరా వేయించారు. సమావేశానికి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, స్థానిక ఎమ్మెల్యే గౌతు శిరీష హాజరు కానున్నారని గ్రామాల్లో టాంటాం వేయించారు. రైతులు హాజరు కాకున్నా ఆయా గ్రామాల టిడిపి కార్యకర్తలతో సమావేశం నిర్వహించి అంతా అంగీకారం తెలిపినట్టు ప్రచారం చేసుకునే ప్రయత్నాల్లో భాగంగానే పలాసలో సమావేశం ఏర్పాటు చేశారన్న చర్చ నడుస్తోంది. మరోవైపు ఎయిర్‌పోర్టుకు వ్యతిరేకంగా 11 నెలలుగా గ్రామాల్లో ఆందోళన చేస్తున్నా కేంద్ర, రాష్ట్ర మంత్రులు ఇప్పటి వరకు ఏ ఒక్క గ్రామంలోనూ



పర్యటించలేదు. ఆగ్రహంతో ఉన్న రైతులు మంత్రులను నిలదీస్తే అసలుకే మోసం వస్తుందన్న సమాచారంతో పలాసను ఎంచుకున్నట్లు తెలిసిందిసమావేశాన్ని బహిష్కరిస్తున్న రైతులు ప్రకటరాంపురం సచివాలయం వద్ద నిరసనఈ సమావేశాన్ని తాము బహిష్కరిస్తున్నట్లు రైతులు ప్రకటించారు. ఈ మేరకు రాంపురం సచివాలయం వద్ద శనివారం మందస కార్గో ఎయిర్‌పోర్టు వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యాన పలు గ్రామాల రైతులు, స్థానిక ప్రజలు తీవ్ర నిరసన తెలిపారు. సచివాలయ అధికారికి వినతిపత్రం అందజేశారు. కార్గో ఎయిర్ పోర్టుకు సెంటు భూమి కూడా ఇవ్వబోమని ఇప్పటికే తేల్చి చెప్పామని, ఇంక చర్చలేమిటని వారు ప్రశ్నించారు. ప్రభావిత గ్రామంలో సమావేశం ఏర్పాటు చేయకుండా సుమారు 30 కిలోమీటర్లు దూరంలో ఉన్న పలాస రైల్వే ఇనిస్టిట్యూట్‌లో ఏర్పాటు చేయడమేమిటని వారు ప్రశ్నిస్తున్నారు.ఎయిర్ పోర్టు అభివృద్ధి పేరుతో పచ్చని ఉద్దానం గ్రామాలను, పంట పొలాలను విధ్వంసం చేయవద్దని గత 11 నెలలుగా తాము శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్నా పట్టించుకోకుండా ముందు సాగడం సరియైనది కాదన్నారు. నిరసన కార్యక్రమంలో రాంపురం సర్పంచ్ పొట్టి ధర్మారావు, చీపురుపల్లి సర్పంచ్ జోగి అప్పారావు, ఎయిర్ పోర్టు వ్యతిరేక కమిటీ అధ్యక్షుడు కొమర వాసు, డాక్టర్ వైఎస్‌ఆర్ ఉద్యాన యూనివర్సిటీ మాజీ బోర్డ్ సభ్యులు బత్తిని లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## నాసాపై యుఎస్ షట్‌డౌన్ ప్రభావం

**వాషింగ్టన్,(మనసులో మాట) అక్టోబర్ 4:** అమెరికాలోని ఫెడరల్ షట్‌డౌన్ ప్రభావం అంతరిక్ష సంస్థ నాసాపై పడింది. ప్రభుత్వ నిధుల లోపం కారణంగా నాసా తాత్కాలికంగా కార్యకలాపాలను నిలిపివేసింది. ప్రభుత్వ ఖర్చు బిల్లు కాంగ్రెస్‌లో ఆమోదం పొందడంలో విఫలమైన తర్వాత యుఎస్ లో ఫెడరల్ షట్‌డౌన్ అమలులోకి వచ్చింది. ప్రభుత్వ విభాగాలు జీతాలు సహా ఖర్చులకు డబ్బును అందుకోలేకపోవడంతో యుఎస్ లోని ప్రభుత్వ కార్యాలయాలు అక్టోబర్ 1న మూసివేయవలసి వచ్చింది. దీంతో నాసాతో సహా అనేక ప్రభుత్వ సంస్థలలో సేవలు నిలిచిపోయాయి.

‘ప్రభుత్వ నిధుల లోపం కారణంగా నాసా ప్రస్తుతం మూసివేయబడింది” అనే సందేశం నాసా అధికారిక వెబ్‌సైట్‌లో పేర్కొన్నారు. షట్‌డౌన్ కారణంగా 15,000 మంది నాసా ఉద్యోగులను తాత్కాలికంగా జీతం లేని సెలవులో ఉంచినట్లు నివేదికలు వెలువడ్డాయి. అయితే స్పేస్‌ఎక్స్ చీఫ్ ఎలోన్ మస్క్ కాంట్రాక్ట్ భాగస్వామి అయిన చంద్రునిపై చేసిన నాసా ప్రయోగం కొనసాగుతుంది. 50 సంవత్సరాల తర్వాత చంద్రునిపై మానవ సహిత ప్రయోగం నాసా నిర్వహిస్తోంది. 10 రోజుల ఈ మిషన్‌ను ‘ఆర్టెమిస్ 2’ అని పిలుస్తారు. ఇది ఫిబ్రవరి 2026లో ప్రారంభం కానుంది.

## గాజా యుద్ధం ముగింపునకు ముందడుగు

**న్యూఢిల్లీ, (మనసులో మాట) అక్టోబర్ 4:** ఇజ్రాయెల్ హమాస్ మధ్య సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న యుద్ధం ముగింపునకు కీలక ముందడుగు పడింది. గాజాలో శాంతి నెలకొల్పేందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రతిపాదించిన 20 సూత్రాల ఫార్ములాను హమాస్ అంగీకరించింది. ఈ తాజా పరిణామాలను భారత్ స్వాగతించింది. గాజాలో శాంతి ప్రయత్నాలకు ట్రంప్ నాయకత్వాన్ని ప్రధాని మోదీ అభినందించారగాజాలో శాంతి ప్రయత్నాల్లో నిర్ణయాత్మక పురోగతి సాధించిన ట్రంప్ నాయకత్వాన్ని స్వాగతిస్తున్నట్లు మోదీ ‘ఎక్స్’ వేదికగా ప్రకటించారు. హమాస్ నుంచి బందీల విడుదలకు అంగీకారం కుదరడం శాంతిస్థాపనకు కీలక ముందడుగని అభిప్రాయ పడ్డారు.

# విద్య, వైద్యం ప్రభుత్వ బాధ్యత



**ఎంవిపి.కాలనీ (మనసులో మాట) అక్టోబర్ 4:** ప్రజలకు కనీస విద్య, వైద్యం సౌకర్యాల కల్పన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని పలువురు వక్తలు పేర్కొన్నారు. కార్పొరేట్, ప్రయివేట్ ఆస్పత్రుల దోపిడీని అరికట్టాలంటే వైద్య రంగాన్ని పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోనే నడపాలని డిమాండ్ చేశారు. మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణను నిరసిస్తూ పశ్చిమగోదావరి, విశాఖపట్నంలో రౌండ్‌టేబుల్ సమావేశాలు నిర్వహించారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో అంబేద్కర్ భవనంలో నిర్వహించిన సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ, జెవివి రాష్ట్ర అధ్యక్షులు కెఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ%ొ% రాష్ట్రంలోని పది మెడికల్ కాలేజీలకు సుమారు రూ.8500 కోట్లు ఖర్చవుతోందని, ఇప్పటికే సుమారు రూ.3500 కోట్లు వరకూ ఖర్చు పెట్టారని, మరో రూ.ఐదు వేల కోట్లు ప్రభుత్వం ఖర్చు పెట్టలేదా? అని ప్రశ్నించారు. పిపిపి అంటే ప్రయివేటీకరణ కాదని స్పీకర్ అయ్యన్నపాత్రుడు అనడాన్ని సవాల్ చేస్తున్నానని, జిఒ నం.590 ఒకసారి చదువుకోవాలని సూచించారు. మెడికల్ కాలేజీలు ప్రయివేటీకరణ కాకుండా కాపాడుకునేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఐక్య ఉద్యమాలకు సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ గోపిమూర్తి మాట్లాడుతూ%ొ% ప్రజలకు వ్యతిరేకంగా, కార్పొరేట్లకు అనుకూలంగా బిల్లులు తెస్తుంటే శాసనమండలిలో వైసిపికి మెజార్టీ ఉన్నా బిల్లులు ఆమోదం పొందుతున్నాయని, ఈ రెండు పార్టీలు ఎవరి ప్రయోజనాల కోసం పనిచేస్తున్నాయో అర్థం చేసుకోవచ్చన్నారు. ప్రత్యేక హెూదా సాధన సమితి కన్వీనర్ చలసాని శ్రీనివాస్ మాట్లాడుతూ.. సినీ నిర్మాతల ఆకలి బాధలపై మాట్లాడే ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్%ొ% స్టీల్‌ప్లాంట్‌లో ఐదు వేల మంది కార్మికులను తొలగించినా, ఇప్పుడు మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేస్తున్నా ఎందుకు నోరుమెదపడం లేదని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే దిగుపాటి రాజగోపాల్ మాట్లాడుతూ..మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ రాజ్యాంగ విరుద్ధమని, విద్య, వైద్యం ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని రాజ్యాంగంలో స్పష్టంగా ఉందన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్‌వి గోపాలన్ మాట్లాడుతూ.. సొంత నియోజకవర్గంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీని అమ్మేస్తున్నా మంత్రి నిమ్మల రామానాయుడు నోరు మెదపకపోవడం బాధాకరమని అన్నారు. సమావేశంలో పలువురు ప్రముఖులు, వివిధ సంఘాల నేతలు పాల్గొన్నారు.‘ప్రభుత్వ వైద్య కళాశాలలు పిపిపిల పరం %- ప్రజలకు నష్టం’ అన్న అంశంపై ప్రజా ఆరోగ్య వేదిక, పీపుల్ ఫర్ ఇండియా విశాఖపట్నం ఛాప్టర్ ఆధ్వర్యంలో అల్లూరి విజ్ఞాన కేంద్రంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ద్రవిడ వర్సిటీ మాజీ ఉప కులపతి ప్రొఫెసర్ కెఎస్.చలం మాట్లాడారు. దక్షిణాదిలోని అతి తక్కువ మెడికల్ కాలేజీలు ఉన్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని, ఇక్కడ విద్యార్థులు అత్యధికంగా ఇతర రాష్ట్రాలకు వెళ్లి వైద్య విద్య అభ్యసిస్తున్నారని తెలిపారు. ఈ స్థితిలో గత ప్రభుత్వం కేటాయించిన మెడికల్ కాలేజీలను ప్రస్తుత ప్రభుత్వం ప్రైవేటీకరించడం సరికాదన్నారు. మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్.శర్మ మాట్లాడుతూ%ొ% సంపద సృష్టిస్తాననే నినాదంతో ముందుకొచ్చిన చంద్రబాబు ప్రభుత్వం పిపిపి పేరుతో ప్రభుత్వ, ప్రజల సంపదను ప్రైవేటుపరం చేస్తోందని విమర్శించారు. పిపిపి విధానాన్ని విరమించి వైద్య కళాశాలను ప్రభుత్వమే నడపాలని, ప్రభుత్వ ఆస్పత్రులను మరింత మెరుగ్గా నిర్వహించాలని, అందుకు అవసరమైన ఉద్యమాలు చేపట్టాలని రౌండ్ టేబుల్ సమావేశం నిర్ణయించింది. సమావేశంలో ప్రజారోగ్య వేదిక బాధ్యులు కామేశ్వరరావు, ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్షులు రామ్మోహన్, ఐసిఐయు అధ్యక్ష, కార్యదర్శులు కామేశ్వరి, వరప్రసాద్, పలు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారులకు క్యూఆర్ కోడ్‌లు



**దిల్లీ,(మనసులో మాట) అక్టోబర్ 4:** జాతీయ హైవేల పొడవునా ఆయా రహదారుల సమాచారం, అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్లు తెలిపేలా క్యూ ఆర్ కోడ్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు ఎన్‌హెచ్‌ఏఐ తెలిపింది. ఇవి సదరు రహదారుల ప్రాజెక్ట్‌కు సంబంధించిన సమా చారంతో పాటు నేషనల్ హైవే నంబర్, హైవే ఛైనేజ్, ప్రాజెక్ట్ పొడవు వివరాలను తెలియజేస్తాయి. ఇందులో హైవే గస్తీ, టోల్ మేనేజర్, రెసిడెంట్ ఇంజినీర్ల నంబర్లు, అత్యవసర హెల్ప్‌లైన్ 1033 నంబర్ అందుబాటులో ఉంటాయని ఎన్‌హెచ్‌ఏఐ ఓ ప్రకటనలో తెలిపింది. దీనికి సంబంధించిన సైన్‌బోర్డులను రహదారుల ప్రారంభ, ముగింపుల వద్ద, పక్కనున్న విశ్రాంత ప్రాంతాలలో, టోల్ ప్లాజాల దగ్గర ఏర్పాటుచేస్తారు. ఎన్‌హెచ్‌ఏఐ క్షేత్రస్థాయి కార్యాలయం, సమీపంలోని ఆసుపత్రులు, పెట్రోల్ పంప్‌లు, మరుగుదొడ్లు, పోలీస్ స్టేషన్లు, రెస్టారెంట్లు, టోల్‌ప్లాజా దూరం, ట్రక్‌లు నిలిపే స్థలం, పంక్చర్ రిపేర్ దుకాణాలు, వాహన సర్వీస్ స్టేషన్లు, ఈ ఛార్జింగ్ స్టేషన్లు తదితర వివరాల్ని ఈ క్యూఆర్ కోడ్‌లు తెలియజేస్తాయి. ఇవి రహదారి భద్రతను మెరుగుపరచడమే కాకుండా, ప్రయాణికులకు ఆయా రహదారుల సమాచారాన్ని, అత్యవసర నంబర్లను అందుబాటులో ఉంచుతాయని, వినియోగదారుల అనుభవాన్ని మెరుగుపరచి జాతీయ రహదారులపై అవగాహన కల్పిస్తాయని ఎన్‌హెచ్‌ఏఐ పేర్కొంది.

# ట్రంప్ సూచన బేఖాతరు.. గాజాపై మళ్లీ ఇజ్రాయెల్ దాడులు

**గాజా(మనసులో మాట) అక్టోబర్ 4:** ఇజ్రాయెల్–హమాస్‌ల మధ్య సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న యుద్ధాన్ని ఆపేయాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పిలుపునిచ్చినప్పటికీ గాజాపై ఇజ్రాయెల్ దాడులను కొనసాగిస్తోంది. శనివారం గాజా స్ట్రిప్‌లో ఐడీఎఫ్ బాంబు దాడులకు పాల్పడటంతో ఆరుగురు మృతి చెందగా పలువురు గాయపడినట్లు స్థానిక అధికారులు వెల్లడించారు. క్షతగాత్రులను ఆస్పత్రులకు తరలించామన్నారు. తాజా దాడుల్లో గాజాలోని ఓ ఇంట్లో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ప్రాణాలు కోల్పోగా ఖాన్ యూనిస్‌లో మరో ఇద్దరు మరణించారని తెలిపారు. బందీల విడుదలకు హమాస్ అంగీకరించడంతో దాడులు ఆపాలని ఇజ్రాయెల్‌కు ట్రంప్ సూచించినప్పటికీ.. గాజాలో బాంబు దాడులు కొనసాగడం గమనార్హం.బందీల విడుదలకు హమాస్ అంగీకరించిన నేపథ్యంలో ఇజ్రాయెల్‌కు ట్రంప్ ఇటీవల కీలక సూచనలు



జారీ చేశారు. గాజాపై బాంబు దాడులను వెంటనే నిలిపివేయాలంటూ ట్రూత్ సోషల్‌లో పోస్టు పెట్టారు. 'హమాస్ ప్రకటన ప్రకారం.. శాశ్వత శాంతికి వారు సిద్ధంగా ఉన్నట్లు నమ్ముతున్నా. ఇజ్రాయెల్ వెంటనే గాజాపై బాంబు దాడులను ఆపాలి. దీంతో మనం బందీలను సురక్షితంగా, త్వరగా విడుదల చేసుకోగలం. ప్రస్తుతం దానిపై దాడులు చేయడం చాలా ప్రమాదకరం' అని రాసుకొచ్చారు. ఇజ్రాయెల్‌కు ట్రంప్ చేసిన సూచనలను హమాస్ అభినందించింది. యుద్ధం ముగింపు, ఖైదీల మార్పిడి, గాజా నుంచి ఇజ్రాయెల్ సైన్యం ఉపసంహరించుకోవడం వంటి వాటిపై వెంటనే చర్చలు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఉద్ఘాటించింది. ఇక, హమాస్ అంగీకారాన్ని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుస్వాగతించారు. ఈక్రమంలోనే ట్రంప్ ప్రణాళికలోని తొలి దశ అమలుచేయడానికి తాము సిద్ధమవుతున్నామని వెల్లడించారు. గాజాపై యుద్ధం ఆపేందుకు ట్రంప్ ప్రతిపాదించిన 20 సూత్రాల ఫార్ములాను అంగీకరిస్తున్నట్లు నెతన్యాహు ప్రకటించిన కొన్ని గంటల్లోనే ఇజ్రాయెల్ మళ్లీ దాడులకు పాల్పడింది.

# ప్రపంచపటం నుంచి తుడిచిపెట్టేస్తాం..

**ఉగ్రవాదాన్ని ఆపకుంటే మీ ఉనికే ప్రమాదంలో పడుతుంది**
**ప్రతిసారీ సంయమనం కుదరదు**
**పాక్‌కు భారత ఆర్మీ చీఫ్ హెచ్చరిక**



**జైపుర్(మనసులో మాట) అక్టోబర్ 4:** పాకిస్థాన్‌కు భారత సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది తీవ్ర హెచ్చరిక చేశారు. ఉగ్రవాద ముఠా లను ఎగదోయడం మానుకోకుంటే ప్రపంచపటంలో పాక్ అస్థిత్వమే ప్రమాదంలో పడుతుందని స్పష్టంచేశారు. శుక్రవారం ఆయన రాజస్థాన్‌లోని అనూప్‌గఢ్‌లో ఒక సైనిక శిబిరాన్ని సందర్శించి, అక్కడ జవాన్లను ఉద్దేశించి మాట్లా డారు. జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకుల ఊచ కోతకు ప్రతిగా పాకిస్థాన్‌పై చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌ను ఆయన ప్రస్తావించారు. పొరుగు దేశం తన తీరును మార్చుకోకుంటే ఆ ఆపరేషన్‌కు సంబంధించిన రెండో వెర్షన్ తీవ్రస్థాయిలో ఉంటుందని సంకేతాలిచ్చారు. "భారత్ ఇప్పుడు పూర్తి సంసిద్ధంగా ఉంది. ఆపరేషన్ సిందూర్ 1.0 సమయంలో చూపిన సంయమనాన్ని ఈసారి మేం చూపలే కపోవచ్చు. ఈ దఫా ఒక అడుగు ముందుకేస్తాం. ప్రపంచ పటంలో కొనసాగాలా.. లేదా అని పాక్ ఆలోచించు కోవా ల్సిన స్థాయిలో మా చర్యలు ఉంటాయి. ప్రపంచ పటంలో తన స్థానాన్ని కాపాడుకోవాలంటే..ప్రభుత్వ ప్రాయోజిత ఉగ్రవాదాన్ని పొరుగు దేశం ఆపాలి" అని పేర్కొన్నారు. ఈ మేరకు పోరుకు సన్నద్ధంగా ఉండాలని భారత సైనికులకు ఆయన పిలుపునిచ్చారు. "పూర్తి సన్న ద్ధంగా ఉండండి. దేవుడు వాంఛిస్తే ఆ అవకాశం త్వరలోనే మనకు వస్తుంది" అని భారత జవాన్లకు ఆయన పిలుపుని చ్చారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌లో ఉగ్రవాద స్థావరాల ఉనికి గురించి ప్రపంచానికి ఆధారాలు అందించామని జనరల్ ద్వివేది పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత బలగాలు 9 లక్ష్యాలపై దాడి చేయగా.. అందులో ఏడింటిపై సైన్యమే దాడి చేసిందన్నారు. మిగతా రెండింటిపై వాయుసేన విరుచుకుపడిందని తెలి పారు. ఉగ్రవాదాన్ని పాక్ ఎగదోయనంతకాలం ఆ దేశానికి చెందిన సాధారణ పౌరులపై మాకు ఎలాంటి కోపంలేదన్నారు. సరిహద్దుల్లో ఉంటున్న సాధారణ పౌరులను తాము సైనికులుగానే పరిగణిస్తామని చెప్పారు. వారు కూడా పోరాటంలో తమతో చేతులు కలపాలన్నారు. 1965, 1971 నాటి యుద్ధాల్లో అదే జరిగిందని పేర్కొన్నారు. "ఇది కేవలం సైన్యం సాగించాల్సిన యుద్ధం కాదు. ఇది దేశ పోరాటం" అని పేర్కొన్నారు.

## దేశం విడిచి వెళ్లిపోతే
# 2,500 డాలర్లు ఇస్తాం: ట్రంప్



**(మనసులో మాట) అక్టోబర్ 4::** రెండోసారి అధికారంలోకి వచ్చినప్పటినుంచి వలసదారులను దేశం నుంచి పంపించేందుకు అధ్యక్షుడు ట్రంప్ ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నారు. అందులోభాగంగా తాజాగా వలసదారుల పిల్లలకు ఆయన యంత్రాంగం ప్రత్యేక ఆఫర్‌ను ప్రకటించింది. స్వచ్ఛందంగా దేశం వీడితే 2,500 డాలర్లు చెల్లిస్తామని తెలిపిందిఅమెరికా ఇమిగ్రేషన్, కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఈ విషయాన్ని వెల్లడించింది. 14 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయసున్న వలసదారుల పిల్లలకు ఈ ఆఫర్ వర్తిస్తుందని తెలిపింది. దేశం నుంచి స్వచ్ఛందంగా వెళ్లాలనుకునేవారికి వన్‌టైమ్ సెటిల్‌మెంట్‌గా ఈ 2,500 డాలర్లు ఇవ్వనున్నట్లు తెలిపింది. దీనిపై స్పం దించేందుకు వారికి 24 గంటల సమయం ఇచ్చినట్లు తెలు స్తోంది. అయితే, ఇది ఎప్పటినుంచి అందిస్తుందనే వివరాలు వెల్లడించలేదు. ఈ ఆఫర్‌ను తొలుత 17 ఏళ్ల పిల్లల నుంచి ప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారని రాయిటర్స్ పేర్కొంది. ఇక, ఈ చర్యలను ఇమిగ్రేషన్ న్యాయవాదులు తీవ్రంగా ఖండించారు. ఇది క్రూరమైన చర్య అని, పిల్లల రక్షణ చట్టాలను ఇది బలహీనపరుస్తుందన్నారు. వారి జీవితాలను ప్రమాదంలో పడేస్తాయని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. 2021 అక్టోబరు నుంచి తల్లిదండ్రులు లేకుండా సరిహద్దులు దాటిన 4,00,000 కంటే ఎక్కువమంది పిల్లలను అమెరికా సరిహద్దు అధికారులు అరెస్టు చేశారు. 2008 చట్టం ప్రకారం వారిని తిరిగి స్వదేశాలకు పంపించే ముందు ఇమిగ్రేషన్ న్యాయమూర్తి ముందు వారిని హాజరుపరచాల్సి

# జపాన్‌కు తొలి మహిళా ప్రధాని

**జపాన్: (మనసులో మాట) అక్టోబర్ 4:**పార్టీలో అంతర్గత విభేదాల నేపథ్యంలో జపాన్‌ప్రధానిగా ఉన్న షిగెరు ఇషిబా ఇటీవల తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో అధికార లిబరల్ డెమోక్రటిక్ పార్టీ అధ్యక్షురాలిగా సనై తకైచి ఎన్నికయ్యారు. ఈక్రమంలో తదుపరి ప్రధానిగా తకైచి బాధ్యతలు తీసుకునేందుకు మార్గం సుగమమైంది. దీంతో జపాన్‌కు తొలి మహిళా ప్రధానిగా తకైచి అరుదైన ఘనత సాధించనున్నారుఇటీవల దేశంలో జరిగిన ఎన్నికల్లో పార్లమెంటు ఎగువ సభలో అధికార పార్టీ మెజార్టీని సాధించలేకపోయింది. దీనికి ముందు దిగువ సభలో కూడా మెజార్టీ కోల్పోయింది. దీంతో ఇషిబాపై ఒత్తిడి పెరగ్గా.. ఆయన తన పదవికి రాజీనామా చేశారు. ఈక్రమంలోనే శనివారం పార్టీలో ఎన్నికలు జరగ్గా.. మాజీ ప్రధాని కుమారుడు షింజిరో కోయిజుమితో పాటు మరో ముగ్గురు అభ్యర్థులను ఓడించి తకైచి విజయం సాధించారు.ఇక, దేశ తదుపరి ప్రధానిని ఎన్నుకునేందుకు జపాన్ పార్లమెంటు అక్టోబరు 15న ఓటింగ్



నిర్వహించనున్నట్లు రాయిటర్స్ తెలిపింది. తాజాగా మాజీ ప్రధాని కుమారుడు షింజిరో కోయిజుమిని ఆమె ఓడించారు. 64 ఏళ్ల తకైచి 1993లో స్వస్థలమైన నారా నుంచి పార్లమెంటుకు ఎన్నికయ్యారు. ఎల్‌డీపీలో ఆర్థిక భద్రత, అంతర్గత వ్యవహారాలు, లింగ సమానత్వ మంత్రితో సహా పలు కీలక పదవుల్లో పనిచేశారు. ఈ గెలుపు తనకు సంతోషం ఇవ్వడం కంటే.. బాధ్యతను పెంచిందని ఈసందర్భంగా తకైచి పార్టీ సభ్యులతో పేర్కొన్నారు.

# యుద్ధం ముగింపుపై ట్రంప్ వార్నింగ్.. దిగొచ్చిన హమాస్



ఇజ్రాయెల్– హమాస్‌ల మధ్య సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న యుద్ధాన్ని ఆపేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ఓ ప్రణాళికను సూచించిన సంగతి తెలిసిందే. దీనిని అంగీకరించకపోతే నరకం చూపిస్తానంటూ హమాస్‌కు తీవ్ర హెచ్చరికలు చేశారు. ఈ బెదిరింపుల నేపథ్యంలో హమాస్ దిగొచ్చింది. ట్రంప్ ప్రణాళికలోని కొన్ని అంశాలను అంగీకరిస్తున్నట్లు ఓ ప్రకటనలో పేర్కొంది.ట్రంప్ ప్రణాళిక ప్రకారం తమ చెరలోని ఇజ్రయెల్‌బందీలందరినీ విడుదల చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపింది. అయితే, ఆయన ప్రతిపాదించిన కొన్ని అంశాల్లోని విషయాలపై చర్చలు జరపాల్సి ఉందని పేర్కొంది. ఈ చర్చలు వెంటనే జరగాలని, అందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపింది. ఇక, గాజా పరిపాలనను స్వతంత్ర సాంకేతిక నిపుణుల పాలస్తీనా సంస్థకు అప్పగించేందుకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించింది. ఈ సందర్భంగా యుద్ధం ముగించి, శాంతి నెలకొల్పేందుకు అరబ్, ఇస్లామిక్, అంతర్జాతీయ భాగస్వాములతోపాటు ట్రంప్ చేస్తున్న ప్రయత్నాలకు కృతజ్ఞతలు తెలిపింది.గాజాపై బాంబు దాడులు ఆపేయండి బందీల విడుదలకు హమాస్ అంగీకరించిన నేపథ్యంలో ఇజ్రాయెల్‌కు ట్రంప్ కీలక సూచనలు జారీ చేశారు. గాజాపై బాంబు దాడులను వెంటనే నిలిపివేయాలంటూ ట్రూత్ సోషల్‌లో పోస్టు పెట్టారు. 'హమాస్ ప్రకటన ప్రకారం.. శాశ్వత శాంతికి వారు సిద్ధంగా ఉన్నట్లు నమ్ముతున్నా. ఇజ్రాయెల్ వెంటనే గాజాపై బాంబు దాడులను ఆపాలి. దీంతో మనం బందీలను సురక్షితంగా, త్వరగా విడుదల చేసుకోగలం. ప్రస్తుతం దానిపై దాడులు చేయడం చాలా ప్రమాదకరం' అని రాసుకొచ్చారు. ఇజ్రాయెల్‌కు ట్రంప్ చేసిన సూచనలను హమాస్ అభినందించింది. యుద్ధం ముగింపు, ఖైదీల మార్పిడి, గాజా నుంచి ఇజ్రాయెల్ సైన్యం ఉపసంహరించుకోవడం వంటి వాటిపై వెంటనే చర్చలు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఉద్ఘాటించింది. ఇక, హమాస్ అంగీకారాన్ని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు స్వాగతించారు. ఈ క్రమంలోనే ట్రంప్ ప్రణాళికలోని తొలి దశ అమలుచేయడానికి తాము సిద్ధమవుతున్నామని వెల్లడించారు.గాజా యుద్ధం ఆపేందుకు ట్రంప్ 20 సూత్రాల ఫార్ములాను ప్రతిపాదించారు. దీనికి ఇజ్రాయెల్ అంగీకరించింది. ఈ క్రమంలోనే హమాస్‌కు ఆదివారం వరకు గడువు విధించారు. అప్పటిలోగా.. ఒప్పందం కుదుర్చుకోవడానికి రాకపోతే హమాస్‌కు నరకం చూపిస్తానంటూ బెదిరించారు. ఈ క్రమంలోనే హమాస్ అంగీకరించింది. ఒప్పందంలో భాగంగా 72 గంటల్లో బందీలందరినీ హమాస్.. 250 మంది ఖైదీలను ఇజ్రాయెల్ విడుదల చేయాలి. అలాగే గాజా పాలనలో హమాస్ పాత్ర ఉండదు. దాని ఆయుధ వ్యవస్థలను, సొరంగాలను ధ్వంసం చేయాల్సి ఉంటుంది.

# నా కుమార్తె కూడా సైబర్ క్రైమ్ బాధితురాలే అక్షయ్‌కుమార్



**ముంబయి,(మనసులో మాట) అక్టోబర్ 4:** "మా ఇంట్లో జరిగిన చిన్న సంఘటన గురించి చెప్పాలనుకుంటున్నా. టీనేజీలో ఉన్న నా కుమార్తె ఆన్‌లైనులో ఓ గేమ్ ఆడుకుంటోంది. ఓ అపరిచితుడి నుంచి 'నువ్వు ఆడా, మగా?' అని మెసేజ్ వచ్చింది. ఫిమేల్ అని రిప్లై ఇచ్చింది. 'నీ న్యూడ్ ఫొటోలు పంపగలవా?' అంటూ అతడు మరో మెసేజ్ చేశాడు. మా అమ్మాయి వెంటనే ఫోను స్విచ్ఛాఫ్ చేసి, జరిగినదంతా వాళ్లమ్మకు చెప్పింది" అని బాలీవుడ్ నటుడు అక్షయ్‌కుమార్ తెలిపారు. బాలికలను ఇటువంటి సైబర్ నేరాలపై అప్రమత్తం చేస్తూ స్కూళ్లలో వారంలో కనీసం ఒక పీరియడ్ పెట్టాలన్నారు. ముంబయిలోని రాష్ట్ర పోలీసుల ప్రధాన కార్యాలయంలో శుక్రవారం జరిగిన 'సైబర్ అవేర్‌నెస్ మంత్ – 2025' కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అక్షయ్‌కుమార్ చిన్నారుల విషయంలో సైబర్ మోసాలు ఎలా జరుగుతున్నాయో చెబుతూ.. ఈ చేదు అనుభవాన్ని పంచుకున్నారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్, పలువురు సీనియర్ పోలీసు అధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## అరేబియా సముద్రంలో
# పోర్టు నిర్మాణం కోసం పాక్ ప్రయత్నాలు



**అమెరికా–(మనసులో మాట) అక్టోబర్ 4:** అమెరికా పాకిస్థాన్‌ల మధ్య సంబంధాలు ఇటీవల బలపడిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. అరేబియా సముద్రంలో పోర్టు నిర్మాణంపై పాక్ అమెరికా అధికారులను సంప్రదించినట్లు తెలుస్తోంది. ఆ దేశ ప్రధాని షెహబాజ్ షరీఫ్, ఆర్మీ చీఫ్ ఆసీం మునీర్ ఇటీవల అగ్రరాజ్యంలో ఈ ప్రతిపాదనలు చేసినట్లు వెల్లడిస్తున్నాయి. ఫైనాన్షియల్ టైమ్స్‌అరేబియా సము ద్రంలో ఓడ రేవు నిర్మించే అంశం గురించి మునీర్ ) యూఎస్ అధికారుల ముందు ఉంచారు. దీంతో తమ దేశంలోని పాస్నీలో లభించే కీలక ఖనిజాల రవాణాకు దీన్ని ఉపయోగించవచ్చనేది పాక్ ఆలోచన. అఫ్గానిస్తాన్– ఇరాన్ సరిహద్దులో ఉన్న బలూచిస్థాన్ ప్రావిన్స్‌లో ఈ పాస్నీ ఒక ఓడరేవు పట్టణం. మునీర్ వైట్‌హౌస్ పర్యటనకు ముందే ఆయన అడ్వైజర్లు యూఎస్ అధికారులతో ఈ విషయంపై చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. అ

# ఫాస్టాగ్ లేని వాహనదారులకు స్వల్ప ఊరట

**దిల్లీ,(మనసులో మాట) అక్టోబర్ 4:** జాతీయ రహదారులపై ఫాస్టాగ్ చెల్లింపుల విషయంలో కేంద్రం రెండు కొత్త నిబంధనలను ప్రవేశపెట్టింది. ఫాస్టాగ్‌లేని వాహనాలు జాతీయ రహదారుల్లోని టోల్‌గేట్ల వద్ద ఇప్పటి వరకు సాధారణ రుసుముకు రెండింతల మొత్తం చెల్లించాల్సి వచ్చేది. ఈ నిబంధనను సడలించింది. ఇలాంటి వాహనదారులు నగదు రూపంలో అయితే ఇప్పటి మాదిరిగానే రెండు రెట్లు చెల్లించాలి. అదే యూపీఐ ద్వారా 1.25 రెట్లు చెల్లిస్తే సరిపోతుంది. ఫాస్టాగ్ ఉన్నవారు రూ.100 చెల్లిస్తే, ఫాస్టాగ్‌లేని వారు నగదు రూపంలో రూ.200, యూపీఐ ద్వారా అయితే రూ.125 చెల్లిస్తే సరిపోతుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. వాహనానికున్న ఫాస్టాగ్ ఖాతాలో డబ్బు ఉన్నప్పటికీ టోలుగేటు వద్ద వసూలు వ్యవస్థ వైఫల్యంతో



తగిన మొత్తం కట్ కాకపోతే వినియోగదారులు ఉచితంగా వెళ్లిపోవచ్చు. కొత్త నిబంధనలు నవంబరు 15 నుంచి అమల్లోకి వస్తాయి.

# కోటా దసరా వేడుకల్లో.. 233 అడుగుల దశకంఠుడు

**రాజస్థాన్(మనసులో మాట) అక్టోబర్ 4:,** రాజస్థాన్‌లోని కోటా పట్టణంలో నిర్వహించిన 132వ జాతీయ దసరా వేడుకల్లో గురువారం రాత్రి 233 అడుగుల రావణుడి బొమ్మను దహనం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ, లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా సహా వేల సంఖ్యలో స్థానికులు ఈ కార్యక్రమానికి హాజరుకాగా.. రావణ దహనానికి సుదీర్ఘంగా ఆరు గంటల సమయం పట్టింది. ఒక దశలో హైడ్రాలిక్ క్రేను సాయంతో బొమ్మపైకి డీజిలు వెదజల్లాల్సి వచ్చింది. అయినా చివరలో కాలకుండా మిగిలిన కొంత భాగాన్ని కూల్చివేసి, నిప్పు పెట్టారు. మధ్యలో.. ఊరేగింపు కోసం తెచ్చిన ఓ ఏనుగు వీవీఐపీలు పాల్గొన్న ఈ వేడుకలో ఇష్టానుసారం డ్రోన్లు ఎగురవేయడం విమర్శలకు దారి తీసింది.



# రాహుల్ జ్ఞానం చూసి మెకానికల్ ఇంజినీర్లు ఆశ్చర్యపోతారు

**దిల్లీ,(మనసులో మాట) అక్టోబర్ 4:** కొలంబియా పర్యటనలో ఉన్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ అక్కడి ఈఐఏ యూనివర్సిటీ విద్యార్థులకు వేసిన ఓ ప్రశ్నపై భాజపా వ్యంగ్యాస్త్రాలు విసిరింది. "ఒక వ్యక్తిని తీసుకెళ్లే కారుకు 3 వేల కేజీల మెటల్ అవసరం. అదే 100 కేజీల మోటార్ సైకిల్‌పై ఇద్దరు ప్రయాణించవచ్చు. 150 కేజీల మెటల్‌తో తయారైన బైక్ ఇద్దరిని ఎలా తీసుకెళ్తుంది..? కారుకు అంత లోహం ఎందుకు అవసరమ వుతోం ది..?" అని రాహుల్ విద్యార్థులను అడిగారు. ఆ ప్రశ్నకు ఆయనే సమాధానం చెప్పే ప్రయత్నం చేశారు. "మోటార్ సైకిల్ ప్రమాదానికి గురైనప్పుడు ఇంజిన్ వేరవుతుంది. దానివల్ల మీకు ఎలాంటి అపాయం జరగదు. కారుకు ప్రమాదం జరిగినప్పుడు ఇంజిన్ కారులోపలికి వెళ్తుంది. కాబట్టి, మీకు హాని జరగకుండా ఇంజిన్‌ను అడ్డుకునేలా కారును డిజైన్ చేస్తారు. ఈ కారు సమస్యకు ఎలక్ట్రిక్ మొబిలిటీనే పరిష్కారం చూపిస్తుంది. అది కారులో మోటార్లను వేర్వేరు చోట్ల అమర్చడానికి దోహదపడుతుంది. తద్వారా సెంట్రలైజ్డ్ ఎనర్జీ సిస్టమ్‌ను విచ్ఛిన్నం చేస్తుంది" అని రాహుల్ వివరించారు. దీనిపై భాజపా అధికార ప్రతినిధి సుధాంశు త్రివేది స్పందిస్తూ.. రాహుల్‌కున్న అద్భుత జ్ఞానాన్ని చూసి ప్రముఖ కార్ల కంపెనీల మెకానికల్ ఇంజినీర్లు సైతం ఆశ్చర్యపోతారని ఎద్దేవా చేశారు.

## నా భర్తతో మాట్లాడనివ్వండి

**దిల్లీ,(మనసులో మాట) అక్టోబర్ 4:** పర్యావరణ ఉద్యమకారుడు, లద్దాఖ్‌కు రాష్ట్ర హోదా కోసం పోరాడుతున్న సోనమ్ వాంగ్‌చుక్‌ను జాతీయ భద్రత చట్టం (ఎన్‌ఎస్‌ఏ) కింద అరెస్టు చేయడం అన్యా యమని ఆయన భార్య గీతాంజలి జె.అంగ్మో పేర్కొన్నారు. వాంగ్‌చుక్‌ను తక్షణమే విడుదల చేసేలా ఆదేశాలివ్వాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. విచారణ లేకుండానే రాజస్థాన్‌లోని జోధ్‌పుర్ జైలులో నిర్బంధించిన తన భర్తను సర్వోన్నత న్యాయస్థానం ఎదుట హాజరుపరచాలని ఆమె కోరారు. వాంగ్‌చుక్‌తో నేరుగా, టెలిఫోన్ ద్వారా మాట్లాడటానికి అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

# నీరవ్‌మోదీ అరెస్ట్



**పంజాబ్ (మనసులో మాట) అక్టోబర్ 4:**పంజాబ్ నేషనల్ బ్యాంక్‌ను రూ.వేల కోట్ల మేర మోసగించి యూకే పారిపోయిన వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ అప్పగింత వ్యవహారం ఓ కొలిక్కి వచ్చినట్లు తెలుస్తోంది. అతడిని భారత్‌కు అప్పగించేందుకు మార్గం సుగమమైనట్లు సమాచారం. నవంబరు 23న నీరవ్‌ను భారత అధికారులకు అప్పగించే అవకాశాలున్నట్లు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయిఅప్పగింత ప్రక్రియకుసంబంధించి భారత ప్రభుత్వం బ్రిటిష్ అధికారులకు తాజాగా హామీపత్రం అందజేసింది. నీరవ్‌ను భారత్‌కు తీసుకొచ్చాక కేవలం మోసం, మనీలాండరింగ్ కేసుల్లో మాత్రమే విచారిస్తామని, ఇతర ఏజెన్సీల కస్టడీకి ఇవ్వబోమని అందులో పేర్కొన్నట్లు సమాచారం. సీబీఐ, ఈడీ, సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీస్, కస్టమ్స్, ఆదాయపు పన్ను విభాగం సంయుక్తంగా ఈ హామీ పత్రాన్ని అందజేసినట్లు సదరు కథనాలు వెల్లడించాయి. అంతేగాక, భారత్‌కు అప్పగించిన తర్వాత నీరవ్ మోదీని ముంబయిలోని ఆర్థర్ రోడ్ జైల్లో ఉంచనున్నట్లు అందులో పేర్కొన్నారట. అతడికి హై ప్రొఫైల్ ఖైదీలకు అందించే సౌకర్యాలు కల్పిస్తామని వెల్లడించినట్లు సమాచారతన అప్పగింత ప్రక్రియను సవాల్ చేస్తూ ఇటీవల నీరవ్ మోదీ మరోసారి కోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. తనను భారత్‌కు అప్పగిస్తే దేశంలోని బహుళ విచారణ సంస్థలు దర్యాప్తు పేరుతో చిత్రహింసలకు గురిచేస్తాయని అతడు తన పిటిషన్‌లో పేర్కొన్నాడు. ఈ కేసు మొత్తాన్ని తిరిగి ప్రారంభించాలని అభ్యర్థించాడు. ఈ పిటిషన్‌ను లండన్ కోర్టు అంగీకరించింది. ఈ క్రమంలోనే భారత దర్యాప్తు సంస్థలు హామీ పత్రాన్ని సమర్పించాయి. దీన్ని పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం.. నవంబరు 23న తదుపరి విచారణ సమయంలో అతడిని భారత్‌కు అప్పగించే అవకాశాలున్నట్లు సదరు కథనాలు పేర్కొన్నాయిఏంటీ కేసు..తప్పుడు ఎల్‌వోయూలతో పీఎన్‌బీని నీరవ్ మోదీ మోసగించిన వైనం 2018 జనవరిలో వెలుగుచూసింది. దీంతో ఈ కుంభకోణంపై ఈడీ, సీబీఐ దర్యాప్తు ప్రారంభించాయి. అయితే, అప్పటికే అతడు దేశం విడిచి పారిపోయాడు. ఈడీ అతడిని పరారైన ఆర్థిక నేరగాడిగా ప్రకటించింది. నీరవ్ తమ దేశంలోనే నివసిస్తున్నాడని 2018 డిసెంబరులో బ్రిటన్ ప్రభుత్వం భారత్‌కు తెలియజేసింది. అతడిని అప్పగించాలని భారత్ విజ్ఞప్తి చేసింది. 2019 మార్చిలో నీరవ్‌ను అక్కడి పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. అతడిని భారత్‌కు అప్పగించడానికి 2021లో అప్పటి బ్రిటన్ హోం మంత్రి ప్రీతి పటేల్ ఉత్తర్వులు జారీ చేశారు. వీటిని సవాల్ చేస్తూ అతడు లండన్ హైకోర్టులో అప్పీల్ చేసుకున్నప్పటికీ కోర్టు తిరస్కరించింది. బెయిల్ కోసం దరఖాస్తు చేసినా అన్నిసార్లు భంగపాటుకు గురయ్యాడు.



మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
EDITORIAL

## నకిలీ ఓట్లకు కళ్లెమెప్పుడు?

భారతీయ ప్రజాస్వామ్యానికి మూలస్తంభమైన ఎన్నికల ప్రక్రియలో విశ్వసనీయతను కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ)పై ఉంది. అయితే ఇటీవల కర్ణాటకలోని ఆ లంద్ నియోజకవర్గంతో పాటు మహారాష్ట్రలోని రాజౌరా నియోజకవర్గంలో వెలు గుచూసిన ఓటర్ల జాబితా అక్రమాల ఆరోపణలు సంస్థ పారదర్శకత, నిష్పాక్షికతపై తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. 2022 డిసెంబర్‌లో ఆలంద్‌లో ఆన్‌లైన్ ఫారం ద్వారా 6,018 ఓటర్ల తొలగింపు అభ్యర్థనలు వచ్చాయి. వీటిలో కేవలం 24 మాత్రమే నిజమైనవిగా గుర్తించారు. మిగిలిన 5,994 మోసపూరితమైనవిగా తేలా యి. ఇది కేవలం స్థానిక సమస్య మాత్రమే కాదు. ఒక పెద్ద పథకం ప్రకారం జరిగిన కుట్రలాగా కనిపిస్తుందిఎందుకంటే ఇ లాంటి అక్రమాలు మహారాష్ట్రలోనూ జరిగాయి. రాజౌరా నియోజకవర్గంలో 6,850కి పైగా బోగస్ ఓట్ల చేర్పులు జరిగాయి. ఈ ఘటనలు ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచడానికి జరిగిన ఉద్దేశపూర్వక ప్రయత్నాలుగా చూడాల్సిన అవసరముం ది. ఈ విషయంలో చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ప్రవర్తన, ప్రతిస్పందనలు మరింత సందేహాలను కలిగిస్తున్నాయిఅయితే ఈ అక్రమాలు మొదట 'ఆలంద్'లో బయటపడ్డాయి. అక్కడ బూత్ లెవల్ అధికారి (బీఎల్ఓ) ఒకరు తమ సొంత కుటుంబ సభ్యుల పేర్ల తొలగింపును గమనించి అప్రమత్తమయ్యారు. ఈ అభ్యర్థనలు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన మొబైల్ నంబర్లతో నమోదయ్యాయని తే లింది. జార?ండ్, చెన్ను, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో ఆటోమేటిక్ సాఫ్ట్‌వేర్ ద్వారా అవకతవకలు జరిగినట్టు అనిపిస్తుంది. క ర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధారామయ్య దీని ని పెద్ద కుట్రగా అభివర్ణించారుకాంగ్రెస్‌కు బలమైన ప్రాంతాలలోనే ఈ తొలగిం పులు ఎక్కువగా జరిగాయని ఆరోపించా రు. అందుకు రాహుల్ గాంధీ ఆధారాలే సాక్ష్యమన్నారు. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం ఉద్దేశ పూర్వకంగా ఓటర్ల జాబితాను మార్చడానికి చేసిన ప్రయత్నమని స్పష్టమవుతుంది. మరోవైపు, 'రాజౌ రా' నియోజకవర్గంలో బోగస్ ఓట్ల చేర్పు లు ఆయా రాష్ట్రాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయానికి బాటలు వేసినట్లు స్పష్టంగా తెలుస్తున్నవ్యవస్థాగత లోపాలుబీబీసీ నిర్వహించిన ఇన్వస్టిగేషన్ ప్రకా రం చూసుకుంటే 2024 అక్టోబర్‌లో ఫి ర్యాదు నమోదైనా.. 11 నెలల తర్వాత కూ డా పోలీసులు ఎటువంటి చర్య తీసుకోలేదు. అలాగే ఫిర్యాదులో పేర్కొన్న వ్యక్తుల ను సంప్రదించలేదు. ఇది స్పష్టంగా వ్యవస్థాగత లోపాలను ఎత్తిచూపుతుంది. కానీ కర్ణాటక సీఐడీ 18 సార్లు ఐపీ అడ్రస్, డెస్టినేషన్ పోర్టులు, ఓటీపీ ట్రయల్స్ వంటి డేటాను అభ్యర్థించినా ఇవ్వలేదుఈ ఆరోపణల విషయంలో చీఫ్ ఎలక్షన్ కమిషన ర్ జ్ఞానేశ్ కుమార్ ప్రతిస్పందన మరింత వివాదాస్పదంగా ఉంది. ఎలాంటి విచారణ చేయకుండానే మొదటి నుంచి ఈ ఆరోపణలను నిరాధారమైనవి అని కొట్టిపారేయడం చూస్తుంటే ఏదో ఒక పార్టీని సమర్థించేలాగా అతని ప్రవర్తన కనిపిస్తుందే తప్ప ఎక్కడా నిష్పాక్షికంగా ఉన్నట్లు కనిపించటం లేదు. ఈ ఆరోపణల నేపథ్యంలో సరైన సమాచారం లేకుండా అక్రమాల వెనుక ఉన్న పెద్ద తలకాయలను కనుగొనడం అసాధ్యంఅందుకే రాహుల్ గాంధీ భారత ఎన్నికల సంఘం.. 'ఓట్ చోరీలను కాపాడుతుంది' అని స్పష్టమైన ఆరోపణలు చేశారు. ఆయన ఆరోప ణలు సమంజసమే అనిపిస్తుంది. ఎందుకంటే ఎన్నికల సంఘం తనంతట తానుగా ఏ విషయాలను వెల్లడించడం లేదు. మూ డేళ్ల తర్వాతే ఈ కుట్ర బట్టబయలైంది. తాజాగా రాహుల్ ఆరోపణల తర్వాత ఆధార్ లింక్డ్ ఈ- వెరిఫికేషన్ ఫీచర్‌ను ప్రవేశపెట్టింది. అయితే ఎన్నికల సంఘం ఈ పని ముందు ఎందుకు చేయలేదన్న ప్రశ్న ఉదయిస్తుంది. మరి ఇలాం టి ఘటనలు దేశవ్యాప్తంగా జరుగుతున్నాయా అనేది కీలక ప్రశ్న.ప్రజాస్వామ్యానికి ముపుఆలంద్, రాజౌరా కేవలం ఉదాహరణలు మాత్రమే కావచ్చు. కానీ ఇలాంటి అ క్రమాలు ఇతర రాష్ట్రాలలోనూ జరిగి ఉం డవచ్చు. ముఖ్యంగా రాజకీయంగా సున్నితమైన ప్రాంతాల్లో సాఫ్ట్ వేర్ ఉపయో గించి ఓటర్ల జాబితాలో సీరియల్ నంబర్లను టార్గెట్ చేసి బల్క్ అప్లికేషన్లు సమ ర్పించడం అనేది ఒక వ్యూహాత్మక ప్రణాళికగా చూడాల్సిన అవసరముంది.కర్ణాటక సీఐడీ దర్యాప్తులో ఫేక్ ఐడీలతో 100 సిమ్ కార్డులు కొనుగోలు చేసినట్టు తేలిం ది. ఇది ప్రొఫెషనల్ నెట్‌వర్క్ ఉనికిని ధృ వీకరిస్తుంది. ఇలాంటి మోసాలు ప్రజాస్వామ్యాన్ని నీరు గార్చుతాయి. ఎందుకంటే ఓ టర్లు తమ హక్కును కోల్పోతారు. అలాగే ఎన్నికల ఫలితాలు మార్చబడతాయి. కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలను బీజేపీ ఇదంతా ఒక డ్రామా అని కొట్టిపారేస్తున్నప్పటికీ తగిన సాక్ష్యాలు ఉన్నప్పుడు దీనిని తేలిగ్గా తీసుకునే అవకాశం లేదు.కాగా ఇటీవలే ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) చేపట్టిన ప్రక్రియపై వివాదాలు, విమర్శలు చెలరేగాయి. అయితే వివాదాల మధ్యనే ఎస్ఐ ఆర్ కసరత్తు అనంతరం బీహార్ ఓటర్ల తుది జాబితాను మంగళవారం విడుదల చేసింది. రాష్ట్రంలో 7.42 కోట్ల మంది ఓట ర్లు ఉన్నట్లు జాబితాలో తెలిపింది. ఎస్ఐఆర్ ప్రక్రియ చేపట్టక ముందు ఈ సంఖ్య 7.89 కోట్లు ఉంటే సవరణల తర్వాత ఓటర్ల సంఖ్య 47 లక్షల మేర తగ్గినట్లు అయింది. అయితే ఆగస్టు 1న ప్రచురించిన ముసాయిదా ఓటరు జాబితా కన్నా (7.24 కోట్లు) ఈసారి 17.87 లక్షల మం ది ఓటర్లు పెరగడం గమనార్హం.రాజకీయ పార్టీలు, వ్యక్తుల నుంచి అందిన అభ్యంతరాలను, ధ్రువీకరణ పత్రాలను నిశితంగా పరిశీలించిన తర్వాత ముసాయిదా జాబితాలో ఉన్న ఓటర్లలో 3.66 లక్షల మందిని తొలగించినట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది.

# జీవక్రియలకు నిర్మాణాత్మక ఆధారాలు

మానవ శరీరానికి కావాల్సిన సూక్ష్మపోషకాల్లో ఖనిజ లవణాలు ముఖ్యమైనవి. ఇవి ఎలాంటి శక్తిని ఉత్పత్తి చేయనప్పటికీ, శరీర నిర్మాణంలో భాగమై భౌతిక, మానసిక విధులన్నీ సాఫీగా సాగిపోడానికి సాయపడతాయి. ఎముకలు, దంతాలు, మృదు కణజాలాల నిర్మాణంలో, కండరాల పనితీరు, హార్మోన్ల ఉత్పత్తి మొదలైన జీవక్రియల నియంత్రణలో కీలకంగా వ్యవహరిస్తాయి. ఎంజైమ్‌లు ఉత్తేజితం కావడానికి తోడ్పడుతూ శరీర రసాయన సమతౌల్యతలో ప్రధాన పాత్ర పోషించే వివిధ రకాల ఖనిజ లవణాల గురించి పోటీ పరీక్షార్థులు సమగ్రంగా తెలుసుకోవాలి. ఒక్కో మూలకం ఉపయోగాలు, అవి లభించే ఆహార పదార్థాలు, లోపం వల్ల కలిగే వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలి.

**ఖనిజ లవణాలు**

మానవ శరీరంలో నిర్మాణాత్మకంగా, క్రియాత్మకంగా అనేక ఖనిజ లవణాలు, మూలకాలు ఉంటాయి. అవి శరీర భాగాల్లో అంతర్నిర్మాణంగా ఉంటాయి. శరీర నిర్మాణానికి ఉపయోగపడే విధానం ఆధారంగా వాటిని మూడు రకాలుగా విభజించవచ్చు.

**1) మేజర్/ముఖ్య మూలకాలు:**

వీటిని 'నిర్మాణాత్మక మూలకాలు' అంటారు. శరీరంలోని వివిధ అణువులు, కణాల్లోని రసాయనాల్లో భాగంగా ఉంటాయి. ఉదా: కార్బన్, హైడ్రోజన్, ఆక్సిజన్, నైట్రోజన్.

**2) మైనర్ మూలకాలు:**

ఇవి ఎముకలు, అమైనో ఆమ్లాలు, శరీర ద్రవాలు, ప్రొటీన్లలో భాగంగా ఉంటాయి. వీటికి ఉదాహరణ కాల్షియం, సోడియం, పొటాషియం, మెగ్నీషియం, ఇనుము, సల్ఫర్, ఫాస్ఫరస్, కోర్లిన్, అయోడిన్.

**3) ట్రేస్ మూలకాలు:**

ఇవి శరీరానికి తక్కువగా అవసరమవుతాయి. కోబాల్ట్, రాగి, జింక్, సెలీనియం, మాంగనీస్, మాలిబ్డినమ్, క్రోమియం, ఫ్లోరిన్.

మూలకాలను నేరుగా కాకుండా ఖనిజ లవణాల రూపంలో ఆహారం ద్వారా తీసుకుంటారు. రోజుకు అవసరమయ్యే పరిమాణం ఆధారంగా మూలకాలను రెండు రకాలుగా విభజించారు.

**1) స్థూల మూలకాలు:**

ఇవి శరీరానికి రోజూ ఒక గ్రాము వరకు అవసరమవుతాయి. కాల్షియం, మెగ్నీషియం, సోడియం, ఫాస్ఫరస్, పొటాషియం, క్లోరిన్.

2) సూక్ష్మ మూలకాలు: ఇవి రోజూ ఒక గ్రాము కంటే తక్కువ కావాల్సి ఉంటుంది. రాగి, కోబాల్ట్, జింక్, క్రోమియం, మాంగనీస్, మాలిబ్డినమ్, సెలీనియం, అయోడిన్.

**ఖనిజ లవణాల ఉపయోగాలు:**

శరీర నిర్మాణానికి, వృద్ధికి అవసరం.

హార్మోన్ల ఉత్పత్తి, ఎంజైముల ఉత్తేజానికి ఉపయోగపడతాయి.


గాయాలు మానడానికి, వ్యాధి నిరోధక శక్తికి కావాలి.

ద్రవాభిసరణ క్రమత, నీటి సమతౌల్యతకు వీటి ఆవశ్యకత ఉంటుంది.

కణం లోపల ఉండే కణద్రవ్యంలోబీ కణం బయట ఉండే ద్రవమైన రక్తంలో ఉన్న ఖనిజ లవణాలు, మూలకాలు వివిధ జీవక్రియలను నిర్వహిస్తాయి.

ఇనుము: హిమోగ్లోబిన్ ఏర్పడటానికి ఇనుము అవసరం. కణంలో శ్వాసక్రియ జరగడానికి అవసరమయ్యే ఎలక్ట్రాన్ ట్రాన్స్‌పోర్ట్ చైన్ రసాయనాల్లో ఈ మూలకం భాగం. దీని లోపంతో రక్తహీనత కలుగుతుంది. ఇలాంటి రక్తహీనతను 'పోషకాహార రక్తహీనత' అంటారు.

లభించే పదార్థాలు: కాలేయం, ఆకుకూరలు, యాపిల్, ఎండిన పండ్లు, మునగ లాంటి వాటిలో ఇనుము ఎక్కువగా ఉంటుంది. ఇనుము లోపాన్ని నివారించడానికి భారత ప్రభుత్వం 'ఐరన్ ప్లస్ ఇనీషియేటివ్, ఎనీమియా ముక్త్ భారత్, నేషనల్ మిషన్ ఆన్ న్యూట్రిషన్' లాంటి కార్యక్రమాలను నిర్వహిస్తోంది. చిన్నపిల్లలు, గర్భిణుల్లో ఇనుము లోపాన్ని నివారించడానికి ప్రభుత్వం బలవర్ధక ఆహారాన్ని, ఇనుముతో ఫోర్టిఫికేషన్ చేసిన బియ్యాన్ని సరఫరా చేస్తుంది.




క్లోరిన్: ఇది శరీరంలో ప్లాస్మా, ఇతర కణబాహ్య ద్రవాల్లో ఉండే ముఖ్యమైన ఆనయాన్. ద్రవాభిసరణ, ఆమ్ల-క్షార క్రమతలకు ఇది అవసరం. జీర్ణాశయంలో స్రవించే హైడ్రోక్లోరిక్ ఆమ్లం ఏర్పడటానికి క్లోరిన్ అవసరం. కన్నీళ్లు, లాలాజలం, చెమట లాంటి వాటిలో ఈ మూలకం ఉంటుంది. దీని లోపం వల్ల కలిగే స్థితిని 'హైపో క్లోరిమియా', ఎక్కువైతే 'హైపర్ క్లోరిమియా' అంటారు.

**లభించే పదార్థాలు:**

పండ్లు, కూరగాయలు, సాధారణ ఉప్పు.

సోడియం: రక్తంలోని ప్లాస్మాలో ఉండే ముఖ్యమైన కాటయాన్. అయాన్లు, నీటిక్రమతకు సోడియం అవసరం. నాడీ ప్రచోదనాల ప్రసారానికి ఉపయోగపడుతుంది. కాలేయం ఉత్పత్తి చేసే పైత్యరసంలోని పైత్యరస లవణాలైన సోడియం గ్లైకోకోలేట్, సోడియం టారోకోలేట్ ఏర్పడటానికి సోడి యం అవసరం. ఇది శరీరంలో ఎక్కువైతే కలిగే స్థితిని 'హైపర్ నేట్రిమియా', తక్కువైతే 'హైపో నేట్రిమియా' అంటారు. దీనివల్ల రక్తపోటు, రక్తనాళాల సంబంధ వ్యాధులు, స్ట్రోక్ లాంటివి కలుగుతాయి.

**లభించే పదార్థాలు:**

పండ్లు, కూరగాయలు, ఉప్పు.

పొటాషియం: కణం లోపల ఉండే కణద్రవ్యంలోని ముఖ్యమైన కాటయాన్. ద్రవాభిసరణ క్రమతకు, నాడీప్రచోదనాల ప్రసారానికి ఇది అవసరం. పొటాషియం తక్కువైతే కండరాలు సరిగా పని చేయకపోవడం, గుండె తక్కువగా కొట్టుకోవడం లాంటివి జరుగుతాయి. ఈ లవణం లోపం వల్ల కలిగే స్థితిని 'హైపో కాలిమియా', ఎక్కువైతే 'హైపర్ కాలిమియా' అంటారు. ఈ స్థితిలో మూత్రపిండాల పనితీరు దెబ్బతింటుంది.

**లభించే పదార్థాలు:**

అరటిపండ్లు, కూరగాయలు, పండ్లు, గింజల్లో పొటాషియం ఎక్కువగా ఉంటుంది.కాల్షియం ఎముకలు, దంతాల్లో ఉంటుంది. రక్తం గడ్డ కట్టడానికి, కండర సంకోచానికి, నాడీ ప్రచోదనాల ప్రసారానికి ఇది అవసరం. దీని లోపం వల్ల ఎముకలు గుల్లబారి, పెళుసుగా మారి త్వరగా విరిగిపోతాయి. ఈ స్థితినే 'ఆస్టియో పోరోసిస్'గా పిలుస్తారు. యుక్త వయసులో కాల్షియం సరిగా అందకపోతే పెరుగుదలలో లోపం, ఎముకలు, దంతాలు సరిగా ఉండవు. శరీరంలో కాల్షియం ఎక్కువైతే కలిగే స్థితిని 'హైపర్ కాల్సిమియా', తక్కువైతే 'హైపో కాల్సిమియా' అంటారు. శరీరంలో కాల్షియం శోషణ జరగాలంటే ఆహారంలో ఎక్కువ ప్రొటీన్ ఉండాలి. ఆహారంలో అధిక మొత్తంలో కార్బోహైడ్రేట్‌లు ఉంటే తక్కువ కాల్షియం శోషణ జరుగుతుంది పాలు, పాల ఉత్పత్తులు, ధాన్యాలు (ఎక్కువగా రాగుల నుంచి), సీతాఫలం నుంచి ఎక్కువ కాల్షియం లభిస్తుంది. ఇది శరీరంలో కార్బన్ డై ఆక్సైడ్ రవాణాకు, విటమిన్-ఏ జీవక్రియకు అవసరం. ఎంజైముల్లో కో-ఫ్యాక్టర్‌గా ఉంటూ, వాటి ఉత్తేజానికి ఉపయోగపడుతుంది. కంటిచూపు బాగా ఉండటానికి, గాయాలు మానడానికి, వ్యాధినిరోధక శక్తి పెరగడానికి జింక్ అవసరం. దీని లోపం వల్ల శ్వాసక్రియ నెమ్మదించడం, శుక్రకణాల సంఖ్య తగ్గడం, జననాంగాల అభివృద్ధి సరిగా జరగకపోవడం మొదలైన ఇబ్బందులు తలెత్తుతాయి. వాణిజ్యపరంగా ఇన్సులిన్ తయారీకి జింక్ అవసరం. విరేచనాల (డయేరియా)ను నియంత్రించడానికి ఈ మూలకాన్ని వాడతారు. దీనినే 'జింక్ థెరపీ' అంటారు.మాంగనీస్: ప్రత్యుత్పత్తి, జ్ఞాపకశక్తి, ఎంజైమ్‌ల ఉత్తేజానికి ఇది అవసరం. దీని లోపం వల్ల వంధ్యత్వం, ప్రత్యుత్పత్తి సమస్యలు కలుగుతాయి.

**కోబాల్ట్: విటమిన్ - బి12లో భాగంగా ఉంటుంది.**

ఫ్లోరిన్: ఎముకల్లో కొద్ది మొత్తంలో ఉంటుంది. దంతాలు ఏర్పడటానికి అవసరం. దంతాలపై ఎనామిల్ తయారీకి ఉపయోగపడి, దంతక్షయాన్ని నివారిస్తుంది. సాధారణంగా దీనిలోపం రాదు. ఒకవేళ లోపం ఉంటే దంతక్షయం జరుగుతుంది. కూరగాయలు, తాగే నీటి నుంచి ఫ్లోరిన్ లభిస్తుంది. తాగే నీటిలో ఈ మూలకం 1.5 పీపీఎం (పార్ట్స్ పర్ మిలియన్) కంటే ఎక్కువైతే ఫ్లోరోసిస్ వ్యాధి వస్తుంది. అధిక ఫ్లోరిన్ ఉన్న భూగర్భ జలాలను తాగేవారిలో ఫ్లోరోసిస్ కనిపిస్తుంది.అనేక ప్రాంతాల్లో నీటిలో అధిక ఫ్లోరిన్ ఉండటాన్ని సహజ కాలుష్యంగా భావించవచ్చు. శరీరంలో ప్రభావితమయ్యే భాగం ఆధారంగా ఫ్లోరోసిస్‌ను 1) దంత ఫ్లోరోసిస్ 2) ఎముకల ఫ్లోరోసిస్ 3) నాడీ సంబంధ ఫ్లోరోసిస్ అని మూడు రకాలుగా విభజించవచ్చు. ప్రజలకు ఫ్లోరిన్ రహిత, సురక్షిత తాగునీటిని అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ తాగునీటి పథకాలను అమలు చేస్తున్నాయి.

అయోడిన్: థైరాయిడ్ గ్రంథి పనితీరుకు అవసరం. దీని లోపంతో సరళ గాయిటర్ వ్యాధి వస్తుంది. గర్భిణుల్లో గర్భస్రావం, చిన్నారుల్లో మానసిక సమస్యలు ఏర్పడతాయి.

**లభించే పదార్థాలు: సముద్ర ఉత్పత్తులు, కూరగాయలు, అయోడైజ్డ్ ఉప్పు.**

ఫాస్ఫరస్: కేంద్రక ఆమ్లాలైన డీఎన్ఏ, ఆర్ఎన్ఏల్లో ఫాస్ఫారిక్ ఆమ్లం రూపంలో ఫాస్ఫరస్ ఉంటుంది. ఎముకలు, దంతాలు ఏర్పడటానికి ఇది అవసరం. ఆమ్ల, క్షార క్రమతకు ఉపయోగపడుతుంది. ఏటీపీ (అడినోసైన్ ట్రైఫాస్ఫేట్)లో భాగంగా ఉంటుంది. ఎంజైమ్‌ల ఉత్తేజానికి, నాడుల నుంచి విద్యుత్తు ప్రచోదనాల ప్రసారానికి అవసరం. ఎముకల్లో ఇతర మూలకాలతో కలిసి ఉంటుంది. దీనిలోపం వల్ల హృదయ, రక్తనాళ సమస్యలు, కండరాలు పట్టివేయడం లాంటివి సంభవిస్తాయి. కార్బోహైడ్రేట్, ప్రొటీన్, లిపిడ్ జీవక్రియలకు ఉపయోగపడుతుంది. ఇన్సులిన్ పనితీరును మెరుగుపరుస్తుంది.ఎంజైమ్‌ల ఉత్తేజానికి, మెలనిన్, హిమోగ్లోబిన్, ఎర్రరక్త కణాల తయారీకిబీ ఇనుము శోషణకు ఇది అవసరం. రాగి లోపం వల్ల ఎనీమియా కలుగుతుంది. దీనినే మైక్రోసైటిక్, నార్మోక్రోమిక్ ఎనీమియా అంటారు. రాగి యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది.




# ఆకట్టుకునేలా మీ రెజ్యూమె



మంచి ఉద్యోగం సాధించాలంటే నైపుణ్యం ఉంటే సరిపోదు. దాన్నీ, అనుభవాన్నీ కీలకమైన 'రెజ్యూమె' ద్వారా సమర్థంగా తెలపాలి. మీరు ఎవరు, ఏం చేయ గలరు, కంపెనీకి ఎంత విలువను తీసుకురాగలరు అనే విషయాలను తెలిపే మీ వ్యక్తిగత మార్కెటింగ్ డాక్యుమెంట్ ఇది. బలమైన, ఆకర్షణీయమైన రెజ్యూమెను తయారు చేసుకోవడం ఉద్యోగార్థుల కర్తవ్యం! రెజ్యూమెను స్వయంగా తయారుచేసుకో వడ మంటే.. అది అధిక సమయం తీసుకునే పని. అందుకని ఆన్‌లైన్ టెంప్లేట్‌లు (గూగుల్ డాక్స్, ఇతర వెబ్‌సైట్లలో లభించేవి) ఉపయోగించడం ఉత్తమం. ఈ టెంప్లేట్లు వృత్తిపరమైన ఫార్మాటింగ్, ఫాంట్, లేఅవుట్‌లతో సిద్ధంగా ఉంటాయి. మనం చేయాల్సిందల్లా వివరాలను నింపడం మాత్రమే.

**ఏటీఎస్ అనుకూలత:**

నేడు చాలా కంపెనీలు అప్లికెంట్ ట్రాకింగ్ సిస్టమ్స్ (ఏటీఎస్) అనే సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగిస్తున్నాయి. ఈ సిస్టమ్స్ రెజ్యూమెను స్కాన్ చేసి, కీ వర్డ్‌లను బట్టి షార్ట్‌లిస్ట్ చేస్తాయి. ఆన్‌లైన్ టెంప్లేట్‌లు సాధారణంగా ఏటీఎస్ సులభంగా చదవగలిగే విధంగా ప్లెయిన్ టెక్స్ట్ ఫార్మాట్‌లో రూపొందుతాయి. కాబట్టి, (గ్రాఫిక్స్ లేదా సంక్లిష్టమైన బాక్సులకు దూరంగా సరళమైన, స్పష్టమైన ఫార్మాటింగ్‌ను ఎంచుకోవాలి.

ఉద్యోగ వివరణతో రెజ్యూమెను సరిపోల్చండి

ఉద్యోగం కోసం దరఖాస్తు చేసేటప్పుడు చాలామంది చేసే పెద్ద తప్పు ఏంటంటే ఒకే రెజ్యూమెను అన్ని కంపెనీలకూ పంపడం. ప్రతి ఉద్యో గానికీ రెజ్యూమెను ఆ ఉద్యోగ వివరణ (జాబ్ డిస్క్రిప్షన్)కు అనుగు ణంగా మార్చాలి.ముఖ్య పదాలను గుర్తించడం: జాబ్ డిస్క్రిప్షన్ (జేడీ)లో తరచుగా ఉపయోగించిన ముఖ్య పదాలను (కీ టర్మ్స్) గుర్తించాలి. జేడీలో పైథాన్, డేటా అనాలిసిస్, ఎజైల్ మెథడాలజీ లాంటి పదాలుంటే రెజ్యూమెలోని 'నైపుణ్యాలు', 'అనుభవం' విభాగాల్లో వాటిని కచ్చితంగా చేర్చటం అవసరం.సంబంధిత అంశాలకే ప్రాధాన్యం: గతంలో చేసిన పనులన్నింటినీ కాకుండా.. దరఖాస్తు చేస్తున్న ఉద్యోగానికి ప్రత్యక్షంగా సంబంధమున్న అనుభవాన్నీ, నైపుణ్యాలనూ మాత్రమే హైలైట్ చేయాలి. మార్కెటింగ్ ఉద్యోగానికి దరఖాస్తు చేస్తుంటే టెక్నికల్ కోడింగ్ ప్రాజెక్టుల కంటే సోషల్ మీడియా ప్రచారంలో ఉన్న అనుభవానికో, కంటెంట్ రైటింగ్ అనుభవానికో ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడం సముచితం.

**నైపుణ్యాల విభాగం: స్పష్టంగా, నిక్కచ్చిగా**

నైపుణ్యాల విభాగంలో కేవలం 'టీమ్ వర్క్' లేదా 'కమ్యూనికేషన్' లాంటి సాధారణ పదాలను కాకుండా సాంకేతిక నైపుణ్యాలనూ, భాషా నైపుణ్యాలనూ స్పష్టంగా వివరించాలి. సాంకేతిక నైపుణ్యాలు: బాగా తెలిసిన సాఫ్ట్‌వేర్‌లు, ప్రోగ్రామింగ్ భాషలు (జావా, ఎస్క్యూఎల్, పైతాన్), డేటాబేస్‌లు, డిజైన్ టూల్స్ (ఫిగ్మా, ఫొటోషాప్) లాంటివాటిని బుల్లెట్ పాయింట్లుగా స్పష్టంగా పేర్కొనాలి.

**సాఫ్ట్ స్కిల్స్:**

వీటిని అనుభవ విభాగంలో ఉదాహరణలతో చూపాలి. ఉదాహరణకు- 'సమస్యా పరిష్కార నైపుణ్యాలు' అని కాకుండా, 'క్లిష్టమైన క్లయింట్ సమస్యను పరిష్కరించడం ద్వారా ఖర్చులను 15% తగ్గించాను' అని రాస్తే నైపుణ్యం ఆచరణలో కనిపిస్తుంది.

**అనుభవాన్ని ఆకర్షణీయంగా రాయడం**

విద్యార్థులకూ, తాజా ఉద్యోగార్థులకూ పని అనుభవం తక్కువగా ఉండవచ్చు. అందుకే ఇంటర్న్‌షిప్ అనుభవం, కళాశాల ప్రాజెక్టులు, వాలంటీర్ పని లాంటి విభాగాలను ప్రభావవంతంగా రాయాలి.చర్యను సూచించే పదాల (యాక్షన్ క్రియలు) వాడుక: 'బాధ్యత వహించాను', 'పని చేశాను' లాంటి నిస్తేజమైన పదాలకు బదులు 'నడిపించాను' 'సృష్టించాను' 'మెరుగుపరిచాను' 'సాధించాను' లాంటి శక్తిమంతమైన పదాలను ఉపయోగించాలి.

ఫలితాలను కొలవాలి: కేవలం బాధ్యతలను చెప్పడమే కాకుండా, సాధించిన ఫలితాలను సంఖ్యల రూపంలో చూపాలి.

**సాధారణం: 'సోషల్ మీడియా కంటెంట్ సృష్టించాను'.**

ఆకర్షణీయం: 'సోషల్ మీడియా ఎంగేజ్‌మెంట్‌ను 3 నెలల్లో 40% పెంచే 15 రకాల కంటెంట్‌ను రూపొందించాను'.

**సాధారణం: 'ప్రాజెక్ట్ సమర్పణలో సహాయం చేశాను'.**

ఆకర్షణీయం: 'టీమ్ ప్రాజెక్ట్ సమర్పణను 2 వారాలు ముందుగానే పూర్తి చేయడానికి డేటా అనాలిసిస్‌తో మద్దతు ఇచ్చాను'.రెజ్యూమె..కెరియర్‌కు విహంగ వీక్షణం లాంటిది. దాన్ని దోషాలు లేకుండా ఆకర్షణీయంగా ఉంచాలి. ప్రతి దరఖాస్తుకూ దాన్ని మార్చాలి. ఫలితాలను బేరీజు వేసుకోవాలి. శక్తిమంతమైన రాత కోసం ఏఐ టూల్స్ సహాయం తీసుకోవాలి. ఈ సూత్రాలను పాటిస్తే కలల కొలువును సాధించే దిశగా తొలి అడుగు వేయగలుగుతారు.

**జెమినీ/చాట్ జీపీటీతో మెరుగుదల**

ఈ రోజుల్లో జెమినీ, లేదా చాట్ జీపీటీ లాంటి లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ (ఎల్ఎల్ఎం) రెజ్యూమెను మెరుగుపరచడంలో అద్భుతంగా ఉపయోగపడుతున్నాయి.

**సమర్థ కథనం కోసం:**

ఒక ప్రాజెక్టు గురించి రాసినప్పుడు అదంత ప్రభావవంతంగా లేదని భావిస్తే, ఆ పేరాను ఎల్ఎల్ఎంలో పేస్ట్ చేసి, 'ఈ విషయాన్ని మరింత వృత్తిపరంగా, శక్తిమంతమైన పదాలతో తిరిగి రాయి' అని అడగవచ్చు.

**క్లుప్తతా.. స్పష్టతా:**

అనుభవ విభాగం చాలా పెద్దగా ఉంటే, 'దీన్ని కనీసం 30 పదాల్లో క్లుప్తీకరించి, కీలకమైన చర్యలను మాత్రమే హైలైట్ చేయండి' అని ఆదేశించవచ్చు. ఈ టూల్స్ మీ రాతలోని వ్యాకరణ దోషాలను సరిచేసి, స్పష్టతను మెరుగుపరుస్తాయి. తద్వారా రిక్రూటర్లను ఆకట్టుకునే కథనాన్ని అందిస్తాయి.

**కీలక సూచనలు**

1 నిడివి ఒక పేజీకే పరిమితం చేయండి: మీ అనుభవం 10 సంవత్సరాల కంటే తక్కువ ఉంటే, రెజ్యూమె ఒక పేజీకి మించకూడదు. రిక్రూటర్లు త్వరగా స్కాన్ చేయడానికి ఇది చాలా ముఖ్యం.

**2 ఉద్యోగానికి తగ్గట్టు మార్చండి:**

ఒకే రెజ్యూమెను అందరికీ పంపవద్దు. దరఖాస్తు చేసే ఉద్యోగ వివరణలో ఉన్న ముఖ్య పదాలనూ, నైపుణ్యాలనూ రెజ్యూమెలో కచ్చితంగా చేర్చండి.

**3 ఏటీఎస్ అనుకూల ఫార్మాట్:**

రెజ్యూమె ఫార్మాట్ సరళంగా, స్పష్టంగా ఉండాలి. క్లిష్టమైన గ్రాఫిక్స్, రంగులూ, పట్టికలను అతిగా వాడకండి. ముఖ్య పదాలను ఏటీఎస్ సులభంగా గుర్తించేలా రాయండి.

**4 ఫలితాలను సంఖ్యల్లో చూపండి:**

చేసిన పనుల గురించి చెప్పేటప్పుడు కేవలం బాధ్యతలు కాకుండా, సాధించిన ఫలితాలను సంఖ్యల రూపంలో (ఇన్ని రూపాయల లాభం/ఇంత శాతం మెరుగుదల) వివరించండి.

**5 సమర్థ ప్రొఫెషనల్ సమ్మరీ:**

రెజ్యూమె పైభాగంలో 3-4 వాక్యాల్లో మొత్తం అనుభవం, ముఖ్య నైపుణ్యాలూ, లక్ష్యాన్ని క్లుప్తంగా, శక్తిమంతంగా వివరించండి.

**6 ప్రూఫ్‌రీడ్ తప్పనిసరి:**

వ్యాకరణ దోషాలూ, అక్షర దోషాలూ, ఫార్మాటింగ్ లోపాలూ లేకుండా చూసుకోవాలి. అలాంటి తప్పులు నిర్లక్ష్యాన్ని సూచిస్తాయి.

**7 సరైన ఫైల్ ఫార్మాట్:**

రెజ్యూమెను పీడీఎఫ్ ఫార్మాట్‌లో పంపండి. ఫైల్ పేరును వృత్తిపరంగా పెట్టండి.

**8 అనవసర సమాచారం వద్దు:**

వ్యక్తిగత విషయాలైన పుట్టిన తేదీ, మతం, వైవాహిక స్థితి లాంటి అనవసరమైన వివరాలను చేర్చవద్దు. హాబీలూ, ఉద్యోగానికి సంబంధించినవైతేనే రాయండి.

**9 సంప్రదింపు వివరాలు స్పష్టంగా:**

పేరు, ఫోన్ నంబర్, వృత్తిపరమైన ఈ-మెయిల్ ఐడీ, లింక్డ్ఇన్ ప్రొఫైల్ లింక్‌నూ, గిట్‌హబ్/హాకర్‌రాంక్/లీట్‌కోడ్ లింక్‌ను స్పష్టంగా కనిపించేలా పైభాగంలో రాయండి.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం
ఆదివారం 5 అక్టోబర్ 2025 పేజీ :5

# జాలరి పేటలో అన్న సమారాధన కార్యక్రమం వద్ద అపశృతి.

**16 మంది చిన్నారులకు తీవ్ర గాయాలు.**

**బాధితులను పరామర్శించిన బిజెపి నేత మూల వెంకటరావు.**



**విశాఖపట్నం(మనసులో మాట) అక్టోబర్ 4:** విశాఖ నగరంలోని జాలారి పేటలో శనివారం అన్న సమారాధన కార్యక్రమం వద్ద అపశృతి చోటు చేసుకుంది. అన్న సమారాధన కోసం ఏర్పాట్లు చేస్తుండగా ఒక్కసారిగా వంటకాలు నేలకొరిగాయి. ఈ ఘటనలో స్థానికంగా ఉన్న 16 మంది చిన్నారులు తీవ్రంగా గాయపడ్డారు వారిని హుటాహుటిన కేజీహెచ్ కు తరలించి వైద్యం అందిస్తున్నారు. పిల్లలు వారి తల్లిదండ్రుల రోదనలతో ఆసుపత్రి ప్రాంతమంతా ఆందోళనకరంగా మారింది మరోవైపు ఈ సమాచారం తెలుసుకున్న భారతీయ జనతా పార్టీ బీసీ నేత మూల వెంకట్రావు ఆసుపత్రికి వెళ్లి పిల్లలను పరామర్శించారు

అలాగే తల్లిదండ్రులను ఓదార్చారు. ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి పిల్లల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. బాధితులకు నాణ్యమైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఈ సందర్భంగా మూల వెంకటరావు మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, జిల్లా అధ్యక్షులు పరశురాం ఆదేశాల మేరకు ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించామని తెలియజేశారు. పిల్లలకు అవసరమైన వైద్య సాయం అందించడం కోసం బిజెపి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. పిల్లలు త్వరగా కోలుకోవాలని దుర్గాదేవిని ప్రార్థిస్తున్నట్లు తెలియజేశారు.

# డీసీసీబీ ప్రభుత్వ స్థలం.. మీ సొంత జాగీర్ కాదు

**ఎమ్మెల్సీ బొత్సపై డీసీసీబీ ఛైర్మన్ కిమిడి నాగార్జున ఫైర్**



**విజయగనరం: (మనసులో మాట) అక్టోబర్ 4:** డీసీసీబీ వారి సొంత జాగిరా? ఏమిటీ అహంకార ధోరణి పైడిమాంబ సిరిమోనోత్సవ కార్యక్రమం ను డీసీసీబీ నుంచి వీక్షిస్తామని శాసన మండలి లో ప్రతి పక్ష నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ రెండు జిల్లాలు అధికారులకి లేఖ పంపారని.. ఇది ఎలా సాధ్యంని డీసీసీబీ ఛైర్మన్ కిమిడి నాగార్జున ప్రశ్నించారు. డీసీసీబీ కార్యాలయంలో నాగార్జున విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ ఇలాంటి విషయంలో ప్రెష్మీట్ నిర్వహించడం పట్ల విచారం వ్యక్తం చేశారు.ఎవరిని అడిగి ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ డీసీసీబీలో ఏర్పాటులు చేయమని కోరుతున్నారన్న విషయం ఆశ్చర్యం కలుగుతున్నదన్నారు. డీసీసీబీ అనేది ప్రభుత్వ రంగ సంస్థ అనే విషయం బొత్స మరచి పోయారా.. అని ప్రశ్నించారు. శాసన మండలిలో బొత్స సత్యనారాయణ వ్యవస్థలు గురించి, పలు విషయాలు పై మాట్లాడుతున్నారని, విజయనగరం డీసీసీబీ విషయం గురించి వచ్చినప్పుడు ఆయన డీసీసీబి ప్రైవేట్ స్థలం కాదు, ప్రభుత్వ స్థలం అనే విషయం మరిచిరా అంటూ నాగార్జున ప్రశ్నించారు. డీసీసీబీ ఛైర్మన్ గా తాను, డీసీఎంఎస్ ఛైర్మన్ గా గోంప కృష్ణ గారు, జిల్లాలో 94 ప్రాథమిక సహకార సంఘాలు అధ్యక్షులు, అదే విధంగా డీసీసీబీ అధికారులు అంతా పైడిమాంబ సిరిమనోత్సవాన్ని డీసీసీబీ నుంచి వీక్షించాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. డీసీసీబీ ప్రస్తుతం కూటమి ఆధ్వర్యంలో ఉందని, ఈ విషయం ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ మరచి పోయారా అంటూ ధ్వజమేత్తారు. ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ అహంకార ధోరణితో కాకుండా, ఈ విషయంను రాజకీయచేయకుండా, హుందాగా వ్యహరించాలని డీసీసీబీ ఛైర్మన్ నాగార్జున సూచించారు.గ్రామ స్థాయిలో కార్యకర్తలును తీవ్ర ఇబ్బందులుకు గురి చేశారని అన్నారు.గత వైసిపి పాలనలో టిడిపి కార్యకర్తలు అనే నేపంతో ఫీల్డ్ అసిస్టెంట్లులను, అవుట్సోర్సింగ్ ఉద్యోగులను అక్రమంగా తొలిగించారు. అర్హులు అయినా టిడిపి కార్యకర్తలుకు పింఛన్ లు రద్దు చేశారు. ఇంట్లో శుభకార్యాలు వేరు. రాజకీయాలు వేరు అని నాగార్జున హితవు పలికారు.

# సూపర్ జి.ఎస్.టి కాంపెయిన్ షెడ్యూల్ ననుసరించి చేయాలి:

**జిల్లా కలెక్టర్ ఎస్.రాం సుందర్ రెడ్డి**



**విజయనగరం, (మనసులో మాట) అక్టోబరు 04:** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జరిగిన పంట నష్టాలను, రహదారులు, విద్యుత్ తదితర నష్టాలను అంచనా వేసి శనివారం సాయంత్రం లోగా పంపాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి ఆదేశించారు. ఎటువంటి వివాదాలకు తావు లేని, ఖచ్చితమైన , పారదర్శకమైన అంచనాలను క్షేత్ర స్థాయిలో పర్యటించి వాస్తవాలను పంపాలని సూచించారు. శనివారం ఉదయం కలెక్టర్ యూరియా సరఫరా, భారీ వర్షాలు, జి.ఎస్.టి కాంపెయిన్ తదితర అంశాల పై టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యూరియా సరఫరా పై వ్యవసాయ శాఖ అధికారుల నుండి అభిప్రాయాన్ని తీసుకున్నారు. సక్రమంగా పంపిణీ జరిగేలా చూడాలన్నారు. సూపర్ జి.ఎస్.టి పై ఏ రోజు షెడ్యూల్ ఆ రోజు పాటించాలని సూచించారు. కార్యక్రమాల వివరాలను వెబ్సైట్ నందు అప్లోడ్ చేయాలని సూచించారు. ఈ టీసి లో జె సి సేధు మాధవన్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఎన్డీయే ప్రభుత్వం విశాఖకు దసరా కానుక ప్రకటించింది



**విశాఖపట్నం,(మనసులోమాట),అక్టోబరు 4:** కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం విశాఖకు దసరా కానుక ప్రకటించింది. జిల్లాలోని తీర ప్రాంత పరిరక్షణకు రూ.222.22 కోట్ల మంజూరుకు అనుమతిచ్చింది. ఇందులో కేంద్రం వాటా రూ.200 కోట్లు. ప్రకృతి వైపరీత్యాలతో ప్రభావితమయ్యే ప్రాంతాలకు రికవరీ, రీకన్స్ట్రక్షన్ ప్రాజెక్టు కింది జాతీయ ప్రకృతి వైపరీత్య నిర్వహణ నిధి నుంచి ఈ సాయం అందించనుంది. జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థతో కలిసి విశాఖ మహాప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్డీఏ) ఈ ప్రాజెక్టు చేపట్టనుంది. ఈ పనుల సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) రూపకల్పన ఇదివరకే పూర్తయింది. ప్రమాద తీవ్రత ఇలా... బంగాళాఖాతం అల్లకల్లోలంగా మారిన ప్రతిసారి విశాఖ తీరం దెబ్బతింటోంది. అలల తీవ్రతకు బీచ్ రోడ్డు కోతకు గురవుతోంది. పర్యాటక ప్రదేశాలు సముద్రంలో కలిసిపోతున్నాయి. ఏకంగా బీచ్లే మాయమైపోతున్నాయి. జాతీయ తీర ప్రాంత పరిశోధన కేంద్రం (ఎన్సీసీఆర్) అంచనా ప్రకారం 1990–2018 మధ్య కొన్ని మీటర్లు సముద్రంలో కలిసిపోయింది. ఈ 28 ఏళ్లలో 40.1 శాతం ప్రాంతం స్థిరంగా ఉంటే 37.5 శాతం ప్రాంతంలో కొత్తగా ఇసుక మేటలు ఏర్పడ్డాయి. 22.4 శాతం తీరం కోతకు గురైంది. తాజా పరిస్థితి ప్రకారం ఉమ్మడి విశాఖ జిల్లాలో తీరం కోత 16 శాతంగా ఉంటే 41.6 శాతం ప్రాంతంలో ఇసుక మేటలు కొత్తగా ఏర్పడ్డాయి. స్థిరంగా ఉన్న ప్రాంతం 42.4 శాతం. ఇది ఇలానే సాగితే ప్రస్తుతమున్న బీచ్లు కనుమరుగయ్యే ప్రమాదం లేకపోలేదు.

విశాఖ బీచ్ రోడ్డులో పెదవాల్తేరు వద్దున్న జాలరిపేట, జాలరి ఎండాడ, శివగణేష్నగర్, భీమిలి వద్ద మత్స్యకార గ్రామాల వద్ద తీరం కొట్టుకుపోతోంది. ఎక్కువగా గోకుల్పార్క్, కురుసురా జలాంతర్గామి ప్రాంతాలకు తరచూ ముప్పు ఏర్పడుతోంది కోత నివారణకు..రూ.180 కోట్లతో నిర్మాణ పనులు, మరో రూ. 40 కోట్లతో నిర్మాణేతర పనులు చేపట్టనున్నారు. తీరంలో రక్షణ గోడలు, రిటెన్షన్ గోడలు, గ్రోయిన్లు నిర్మిస్తారు. షెల్టర్ బెల్టులు ఏర్పాటు చేస్తారు. భీమిలి వద్ద మత్స్యకార బోట్లు వచ్చే ప్రదేశం, మంగమారిపేట, జాలరి ఎండాడ నుంచి శివగణేష్నగర్ వరకు రక్షణ గోడలు నిర్మించనున్నారు. భీమిలి బీచ్ రోడ్డు, తోట వీధి, ఆర్కే బీచ్ రోడ్డులో రిటెన్షన్ గోడలు, గోకుల్ పార్క్తో పాటు మరికొన్ని చోట్ల గ్రోయిన్లు నిర్మిస్తారు. కోతకు గురవ్వకుండా రుషికొండ, చేపల ఉప్పాడలో చర్యలు చేపడతారు. వీఎంఆర్డీఏ సర్వే ప్రకారం ఉమ్మడి విశాఖ తీరం పొడవు: 131 కి.మీ. గత ఏడాది కోతకు గురైంది: 25.8 కి.మీ. పరిధిలో మత్స్యకార గ్రామాలు : 43 తరచూ కోతకు గురయ్యే ప్రాంతాలు: 15

# అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని రద్దు చేయాలి -

**ప్రజా సంఘాల డిమాండ్**




**విశాఖపట్నం (మనసులోమాట),అక్టోబరు 4:** పెదగంట్యాడలో సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు చేయాలని భావిస్తున్న అదానీ సంస్థ (అనుబంధ కంపెనీ అయిన అంబుజా సిమెంట్స్ లిమిటెడ్ పేరుతో పెడుతున్నారు). ఈ ఫ్యాక్టరీ రూపొందించిన పర్యావరణ ప్రభావ అంచనా నివేదికలో అన్నీ అవాస్తవాలే పేర్కొంది. అడ్డగోలుగా అనుమతులు పొందేందుకు తప్పుడు సమాచారం ఇచ్చిందని ప్రజా సంఘాల నేతలు మండిపడ్డారు. సిమెంట్ పరిశ్రమలు నివాస ప్రాంతాలకు 500 మీటర్ల అవతల ఉండాలని పర్యావరణ నిబంధనలు చెప్తున్నాయి. కానీ నిర్మించ తలపెట్టిన అంబుజా సిమెంట్ కంపెనీకి 130 మీటర్ల దూరంలోపే పెదగంట్యాడలో ఇళ్లు ఉన్నాయని, గాజువాకలో 290 మీటర్ల లోపే ఇల్లు ఉన్నాయనే వాస్తవాన్ని ఆ నివేదిక కప్పిపుచిందని, ఈ ఫ్యాక్టరీ నడవడానికి 4 వేల కిలోలీటర్ల నీరు అవసరం అవుతుందని పర్యావరణ ప్రభావ అంచనా నివేదిక తెలియజేస్తుందన్నారు. అక్కడకు 4 కిమీల దూరంలో ఉన్న డీశాలినేషన్ ప్లాంటు నుండి నీరు తీసుకుంటామని లేని ప్లాంట్ ఉన్నట్లుగా అబద్దాలు వ్రాసారని, ఇప్పటికే ఈ ప్రాంతమంతా పరిమితికి మించిన కాలుష్యంతో నిండిపోయి ఉందనే వాస్తవాలను మరుగున పెట్టిందని పేర్కొన్నారు. అనేక విషతుల్య రసాయనాలు వెదజల్లే అవ కాశం ఉన్న ఆ ప్లాంట్ కారణంగా ఆ ప్రాంత ప్రజలందరికీ క్యాన్సర్ వ్యాధులు, ఊపిరితిత్తుల వ్యాధులు, చర్మవ్యాధులు తదితర అనేక వ్యాధులు వచ్చే అవకాశం ఉందనే విషయాన్ని కూడా ఆ నివేదిక మభ్య పెట్టిందని ప్రజా సంఘాలు ఆరోపించాయి. ఈ విషయాలన్నిటినీ దృష్టిలో పెట్టుకొని ఈ పర్యావరణ ప్రభావ నివేదికను తిరస్కరించాల్సిన కాలుష్య నియంత్రణ మండలి కనీసం నోరు మెదపడం లేదని ప్రజాసంఘాలు ఆరోపించాయి.ఇప్పటికైనా సరే ఈ నెల 8న నిర్వహించనున్న ప్రజాభిప్రాయ సేకరణ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మీడియా సమావేశంలో ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం వెంకటేశ్వర్లు వెంకటేశ్వర్లు, పి ఓ డబ్ల్యు రాష్ట్ర అధ్యక్షులు ఎం లక్ష్మి అరుణోదయ సంస్కృతిక సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బి రామకృష్ణ, మురికివాడ నివాసుల సంక్షేమ సంఘం, మురికివాడ నివాసుల సంక్షేమ సంఘం ఈసర లక్ష్మి, ఐ యఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి పి లక్ష్మి పాల్గొన్నారు.

# ఖద్దరు కన్నా ఖాకీ ఇచ్చిన ధైర్యం ఎక్కువ : కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు



**శ్రీకాకుళం(మనసులోమాట),అక్టోబరు 4:** ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమాన్ని శ్రీకాకుళం లో కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు శనివారం నాడు ఘనంగా ప్రారంభించారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ తో కలసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తొలుత శ్రీకాకుళం నగరంలోని బలగ జంక్షన్ నుండి నగరంలోని పలు కూడళ్ల మీదుగా ఎన్టీఆర్ మున్సిపల్ మైదానం వరకు ఆటో ర్యాలీ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పాల్గొన్నారు. ఆటో డ్రైవర్ యూనిఫామ్ వేసి, రామ్మోహన్ నాయుడు స్వయంగా ఆటో నడపటంతో ఆటో డ్రైవర్ సోదరులు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం మున్సిపల్ గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కేంద్ర మంత్రి పాల్గొని మాట్లాడారు. ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమం అత్యంత సంతృప్తికరమైన కార్యక్రమం అని స్పష్టం చేశారు. దసరా దీపావళి పండగల మధ్య ఆటో డ్రైవర్లకు కూటమి సర్కారు మరో పండుగ తీసుకువచ్చిందని తెలిపారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్న సమయంలో.. ఎన్నికల ముందు ప్రజల్లోకి వెళ్లే ముందు స్త్రీ శక్తి పథకం హామీ ఇచ్చామని.. ఆనాడే ఆటో సోదరుల కష్టాలు గుర్తించి ఈ కార్యక్రమం ఆలోచన చేశామని స్పష్టం చేశారు. మంచి ప్రభుత్వం అని ఓటు వేశారు.. మీ కష్టాలు తీర్చుతామని నమ్మారు కాబట్టే.. మీ నమ్మకాన్ని వమ్ము చెయ్యకుండా ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. స్త్రీ శక్తి వల్ల మహిళల్లో ఆనందం వస్తున్నా.. ఒక ప్రయాణం ఫలవంతం అవ్వాలి అంటే చివరికి ఆటో ప్రయాణం తోనే పరిపూర్ణం అవుతుందని అన్నారు. ఆటో సోదరులు చేసే సేవను ఎవ్వరు చేయలేరని స్పష్టం చేశారు. జిల్లాలో 13887 మంది ఆటో డ్రైవర్లకు ఇరవై కోట్ల ఎనభై మూడు (20.83) లక్షల రూపాయలను అందించడం జరిగిందని, అలాగే రాష్ట్రంలో ఇరవై లక్షల మందికి పైగా కుటుంబాలకు ఈ ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమం ద్వారా లబ్ధి చేకూరనుందని స్పష్టం చేశారు. ఇలాగే ఆటో డ్రైవర్ల ప్రయాణంలో ప్రతీ అడుగులో సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈరోజు ఆటో ఎక్కి వారి కష్టాలు తెలుసుకున్నాను అని తెలిపిన రామ్మోహన్ నాయుడు.. ఖద్దరు కన్నా.. ఖాకీ యూనిఫాం వేసుకుంటేనే ఎక్కువ ధైర్యం వస్తోందని స్పష్టం చేశారు. విమానయాన శాఖ మంత్రిగా విమాన కాక్ పిట్ వెళ్ళేటప్పుడు ఇచ్చే ఆనందం కన్నా.. ఆటో క్యాబిన్ లో ప్రయాణిస్తూ ఉంటే ఎక్కువ సుఖంగా ఉందని రామ్మోహన్ నాయుడు తెలుపడంతో సభా ప్రాంగణం చప్పట్లతో మారుమ్రోగింది. ఆటో డ్రైవర్లు చేసే సేవ ఎవ్వరు చెయ్యలేనిదని, కష్టాల్లో తోడుగా ఉండటం తో పాటు.. శుభకార్యాల్లో కూడా మీ తోడ్పాటు తోనే పరిపూర్ణంగా నడుస్తున్నాయని స్పష్టం చేశారు. అత్యవసర సమయాల్లో మీరు ఇచ్చే సహాయం ఎవ్వరు రీప్లేస్ చెయ్యలేరు అని తెలిపారు. గత ప్రభుత్వంలో ఇదే పథకాన్ని ఇచ్చినా.. వడ్డీ తో సహా వసూళ్లు చేశారని ఎద్దేవా చేశారు. గోతులు, ఫైనులు, పార్కింగ్ భయాలు.. ఇవే గతంలో ఉండేవని.. రోడ్డు కన్నా.. ఆసుపత్రుల్లోనే ప్రయాణీలకు ఎక్కువగా ఉండే పరిస్థితులు అప్పటివి అని రామ్మోహన్ నాయుడు ఎద్దేవా చేశారు. మళ్ళీ ఆటో సోదరులను వారు రెచ్చగొట్టే పరిస్థితులు తీసుకొస్తారని.. అవి నమ్మకుండా.. కూటమి సర్కారును విశ్వసించాలని పిలుపునిచ్చారు. శ్రీకాకుళం నగరంలో ఆటో డ్రైవర్లకు తోడ్పాటు అందించే విధంగా సరైన పార్కింగ్ సదుపాయంతో, సేద తీరేందుకు అన్ని వసతులతో ఒక భవనాన్ని అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఎలక్ట్రిక్ వాహనాల యుగం నడుస్తోందని.. ఆటో డ్రైవర్లు కూడా అటువైపుగా దృష్టి సారించాలని కోరారు. శ్రీకాకుళం లో తాము నిర్మించబోయే ఆటో డ్రైవర్ల భవనంలో ఎలక్ట్రిక్ చార్జింగ్ పాయింట్ ను అందుబాటులో ఉంచుతామని హామీ ఇచ్చారు. జీఎస్టీ 2.0 విప్లవంతో పెద్ద ఎత్తున వాహన కొనుగోలు జరిగాయని, జిల్లాలోనే రెండు వేల వాహనాలు ఈ పదిరోజుల్లో కొనుగోలు చేయడం.. ఎన్డీఏ సర్కారు విజయం అని స్పష్టం చేశారు. ఈ స్థాయి తోడ్పాటు అందిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీకి, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం శాసన సభ్యులు గొండు శంకర్ మాట్లాడుతూ ఆటో, ట్యాక్సీ, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు ఆర్థిక సాయం అందించే పథకానికి శ్రీకారం చుట్టడం ఎంతో ముదావహం అన్నారు . ఆటో డ్రైవర్లకు రూ. 15వేలు ఆర్థిక సాయం అందించడం వారికీ చేయూతగా ఉంటుందన్నారు . అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అన్నారు . ఇచ్చిన మాట ప్రకారం ఆటో, మ్యాక్సీ క్యాబ్, మోటర్ క్యాబ్ డ్రైవర్లకు ఏడాదికి రూ.15,000 ఆర్థిక సహాయంను సీఎం చంద్రబాబు అందిస్తున్నారని పేర్కొన్నారు . ఎన్నికల హామీలలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలు కూటమి ప్రభుత్వం అమలు చేసిందని , వాటితో పాటు కొత్త పథకాలు కూడా అమలు చేస్తుందన్నారు . భారత దేశంలో ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపేందుకు ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు శత విధాలా కృషి చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్రాన్ని విడనాడిన పరిశ్రమలు తిరిగి రాష్ట్రానికి రావడం ఎంతో ఆనందదాయకం అన్నారు . యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రతి నియోజకవర్గంలో రెండు నెలలకు ఒక సారి జాబ్ మేళ నిర్వహిస్తున్నారని తెలిపారు . రాష్ట్రంలో ఉన్న యువత ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వలసపోతున్నారని , దాన్ని ఆపేందుకు ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు , విద్య శాఖ మంత్రి నారా లోకేష్ శత విధాలుగా కృషిచేస్తున్నారని అన్నారు . అనంతరం విజయవాడ లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించిన ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, కూటమి నేతలు, జిల్లా అధికారులు, ఆటో డ్రైవర్ సోదరులు కుటుంబాలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# కంటైనర్ లారీ బోల్తా



**అనకాపల్లి (మనసులోమాట),అక్టోబరు4:** జాతీయ రహదారిలో తాడిమూడు వద్ద శనివారం పెను ప్రమాదం తప్పింది. అనకాపల్లి నుంచి విశాఖ వైపు వెళ్తున్న కంటైనర్ లారీ తాడిమూడు వద్ద అదుపుతప్పి డివైడర్పై బోల్తా పడింది. అదే సమయంలో గాజువాక నుంచి అనకాపల్లి వైపు వెళుతున్న కారుపై పడింది. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనపై పరవాడ పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

# ఉత్పత్తి సాధిస్తూ అడ్డంకులు అధిగమిస్తూ



**విశాఖపట్నం,(మనసులోమాట),అక్టోబరు 4:** విశాఖ ఉక్కు కర్మాగారంలో ఎన్ని ఇబ్బందులు.. ఆటుపోట్లు ఉన్నా.. ఈ ఏడాది జనవరి నుంచి సెప్టెంబరు చివరి నాటికి అధికారులు, ఉద్యోగులు అహర్నిశలూ శ్రమించి లక్ష్యాలను చేరుకుంటున్నారు. తొలి ఆరు నెలలు రెండు బ్లాస్ట్ ఫర్నేస్లు మాత్రమే నడిచినా.. జులై నెల నుంచి బ్లాస్ట్ ఫర్నేస్–3లో ఉత్పత్తి ప్రారంభమై నిలకడగా కొనసాగుతోంది. జనవరి నుంచి సెప్టెంబరు వరకు బ్లాస్ట్ఫర్నేస్–1 (గోదావరి), బ్లాస్ట్ఫర్నేస్–2 (కృష్ణా), బ్లాస్ట్ఫర్నేస్–3 (అన్నపూర్ణ)లో ఉత్పత్తి ఇలా ఉంది(టన్నుల్లో). ఉక్కు శాశ్వత సీఎండీ పోస్టు భర్తీ ఎప్పుడు?గత ఏడాది నియమించిన శక్తిమణి ఇక రానట్లే! విశాఖపట్నం, విశాఖ ఉక్కు కర్మాగారానికి శాశ్వత సీఎండీ (ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్) నియామకం ఎప్పుడనేది అంతుపట్టని అంశంగా మారింది. రూ. లక్షల కోట్ల విలువైన కర్మాగారానికి సీఎండీ లేకుండా నిర్వహణ సాధ్యమా అని కార్మికులు ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం ఇన్ఛార్జి సీఎండీగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న ఎ.కె.సక్సేనా కర్మాగారానికి వచ్చి సుమారు ఏడాదయింది. ఈయన మాంగనీస్ ఓర్ ఇండియా లిమిటెడ్ సీఎండీగాను వ్యవహరిస్తున్నారు. రెండు కీలక సంస్థల బాధ్యతలు చూడాల్సి వస్తోంది. ఉక్కు సీఎండీ పోస్టుకు గతంలో ఇంటర్వ్యూ నిర్వహించి 'ది ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ ట్రావెన్ కోర్' ఈడీ ఎస్.శక్తిమణిని ఎంపిక చేశారు. కానీ, ఆయన ఇప్పటికీ బాధ్యతలు స్వీకరించలేదు. ఆయన ఇక్కడికి రాకుండా చాలా మంది అడ్డుపడినట్లు చర్చ సాగుతోంది. 'ది ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ ట్రావెన్ కోర్' కర్మాగార సీఎండీ పోస్టు భర్తీకి శుక్రవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇందులో ఎస్.శక్తిమణిని ఎంపిక చేస్తూ పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ సెలక్షన్ బోర్డు శుక్రవారం ప్రకటన విడుదల చేయడం గమనార్హం. దీంతో శక్తిమణి ఇక ఉక్కుకు రారనే విషయం తేటతెల్లమైపోయింది. శాశ్వత సీఎండీ లేక కొన్ని కీలక నిర్ణయాలు ఆలస్యం అవుతున్నట్లు కార్మికులు పేర్కొంటున్నారు.

### పైడితల్లి అమ్మవారి పండుగను

## ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి



విజయనగరం రూరల(మనసులోమాట),అక్టోబరు4: విజయనగరం పైడితల్లి అమ్మవారి పండగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని జిల్లా ఇన్‌ఛార్జి, హెూంమంత్రి వంగలపూడి అనిత కోరారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయాలని అధికారులును ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లో పైడితల్లి అమ్మవారి ఉత్సవాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. సామాన్య భక్తులు అమ్మవారిని దర్శించుకునేలా ఏర్పాట్లు చేయాలని కోరారు. కలెక్టర్ రామ సుందర్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 7న దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారని చెప్పారు. ఏర్పాట్లపై కలెక్టర్ మంత్రికి వివరించారు. అనంతరం విజయనగరం ఉత్సవ ఏర్పాట్లపై మంత్రి సమీక్షించారు. ఏర్పాట్ల వివరాలను సంయుక్త కలెక్టర్ సేదు మాధవన్ మంత్రికి వివరించారు. ఎస్పీ ఏ.ఆర్ దామోదర్, ఎమ్మెల్యే అదితి గజపతిరాజు, తూర్పు కాపు కార్పొరేషన్ ఛైర్ పర్సన్ పాలవలస యశస్వి, డీసీసీబీ ఛైర్మన్ కిమిడి నాగార్జున, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఊళ్లను ఊడ్చేసింది.. పంటను ముంచేసింది



**మెరకముడిదాం(మనసులోమాట),అక్టోబరు4:** ఊళ్లన్నీ చెరువులయ్యాయి.. రోడ్లన్నీ వాగులయ్యాయి.. చెట్లు కుప్పకూలాయి. పంటలు నేలకొరిగాయి. స్తంభాలు ధ్వంసం కాగా.. విద్యుత్తు తీగలు తెగిపడ్డాయి.. ఏ దారిలో వెళ్లినా భయమే.. ఏ గ్రామంలో చూసినా వర్షమే.. ఉమ్మడి జిల్లాలో గురువారం కనిపించిన దృశ్యాలివి. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఏకధాటిగా కురిసిన వర్షానికి ఈదురుగాలులు తోడవడంతో పలు మండలాలు చిగురుటాకులా వణికాయి. ఇప్పటికీ పలు ప్రాంతాలు కోలుకోలేదు. సీఎం చంద్రబాబు సమీక్ష.. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమరావతి నుంచి జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. తాజా పరిస్థితులను తెలుసుకున్నారు. మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.4 లక్షల చొప్పున పరిహారం అందించాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. పంట నష్టాన్ని ప్రాథమికంగా అంచనా వేసి నివేదించాలన్నారు. 39.6 మి.మీ వర్షపాతం నమోదు జిల్లాలో గురువారం ఉదయం నుంచి శుక్రవారం ఉదయం వరకు 39.6 మిల్లీమీటర్ల సరాసరి వర్షపాతం నమోదైంది. అత్యధికంగా గరివిడి మండలంలో 88.6 మి.మీ, గుర్ల- 80, చీపురుపల్లి- 68, నెల్లిమర్ల- 66.8, వంగర- 57, తెర్లాం- 54.4, మెరకముడిదాం- 51.2 మిల్లీమీటర్ల వర్షం కురిసింది.మెరకముడిదాం మండలం శ్యామాయవలసలోని నేలవాలిన అరటి తోట288 హెక్టార్లలో పంట నష్టం జిల్లా వ్యాప్తంగా 288.8 హెక్టార్లలో పంటకు నష్టం వాటిల్లినట్లు వ్యవసాయ, ఉద్యానశాఖ అధికారులు తెలిపారు. ఎక్కువగా వరి, మొక్కజొన్న, పత్తి, అరటి, బొప్పాయి, కూరగాయల పంటలు దెబ్బతిన్నాయన్నారు. మెంటాడ, డెంకాడ, గంట్యాడ, పూసపాటిరేగ, నెల్లిమర్ల, చీపురుపల్లి, దత్తిరాజేరు మండలాల్లో తీవ్ర ప్రభావం కనిపించిందని చెప్పారు.దెబ్బతిన్న పంటలు.. తీవ్ర వాయుగుండం ప్రభావంతో రెండు జిల్లాల్లో జన జీవనం స్తంభించింది. నదులు, వాగులు, గెడ్డలు ఉప్పొంగడంతో పొలాలన్నీ ముంపుబారిన పడ్డాయి. ఇళ్లు, చెట్లు, స్తంభాలు కుప్పకూలాయి. రోడ్లన్నీ జలమయమయ్యాయి. జిల్లాలో 333 హెక్టార్లలో వరి నాశనమైంది. 105.8 హెక్టార్లలో బొప్పాయికి నష్టం వాటిల్లింది. గంట్యాడ, బొండపల్లి మండలాల్లో రెండు ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. గంట్యాడ మండలం చంద్రంపేట కాజ్‌వేపై నీరు చేరడంతో రాకపోకలు నిలిచిపోయాయి.విద్యుత్తు శాఖకు నష్టం విజయనగరం జిల్లాలో రూ.23 లక్షల మేర నష్టం జరిగినట్లు ఏపీఈపీడీసీఎల్ అధికారులు తెలిపారు. 3.9 కి.మీల పరిధిలో 33 కేవీ, మరో 3.9 కి.మీల మేర 11 కేవీ లైన్లు తెగిపోయాయి. 11 కేవీ ఫీడర్లు 43 దెబ్బతిన్నాయి. ఏకంగా 250 స్తంభాలు కుప్పకూలాయి. ఇప్పటివరకు 6.6 కి.మీల లైన్లను సరిచేశామని, 120 కొత్త స్తంభాలు వేశామని ఎస్ఈ లక్ష్మణరావు తెలిపారు. 39 ఫీడర్లను సరిచేశామని వెల్లడించారు. లోడ్ మోనిటరింగ్ సెల్(94906 10102) ఏర్పాటు చేశామని, అక్కడ జేఈ స్థాయి ఉద్యోగిని నియమించామన్నారు. సమస్యలుంటే 1912ను సంప్రదించాలని సూచించారు. గజపతినగరం మండలం చిట్టాయవలసలో విషాదం చోటు చేసుకుంది. విద్యుత్తు తీగలు తెగిపడడంతో ఒక దూడ సహా నాలుగు పాడిగేదెలు మృత్యువాతపడ్డాయి. అక్కడే ఉన్న కాపరి లెంక లక్ష్మీనారాయణకు త్రుటిలో ప్రమాదం తప్పింది.నదీతర ప్రాంతంలో అప్రమత్తంగా ఉండాలి నాగావళి నది వరద పెరిగే అవకాశం ఉన్నందున అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ రాంసుందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం రేగిడి మండలంలోని సంకిలి వద్ద నాగావళి నదిని పరిశీలించారు. ఆర్డీవో ఆశయ్య తదితరులు పాల్గొన్నారు. వరదల నేపథ్యంలో అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసినట్లు కలెక్టర్ ఎస్.రాంసుందర్‌రెడ్డి తెలిపారు. 12 కమాండ్ కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్లు డీఆర్వో శ్రీనివాసమూర్తి వెల్లడించారు. 24 గంటలు పనిచేస్తాయని, ఇబ్బందులుంటే చెప్పాలన్నారు. ఎలాంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా తక్షణ సహాయం అందించేందుకు సిబ్బందికి ఆదేశాలు జారీ చేసినట్లు ఎస్పీ దామోదర్ అన్నారు.



## రెండు వంశధార కరకట్టల నిర్మాణం



**హిరమండలం (మనసులోమాట),అక్టోబరు4:** భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలోని తుంగతంపల్లి వద్ద కోతకు గురైన వంశధార గట్టును తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షుడు కల్మటి వెంకటరమణ, కలెక్టర్, ఎస్పీ, ఇతర శాఖల అధికారులతో కలిసి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు పరిశీలించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. వంశధార కరకట్టల నిర్మాణానికి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. రెండు ప్యాకేజీల్లో పనులు చేపడతామన్నారు. గొట్టా బ్యారేజీ వద్ద దిగువన మరమ్మతులు చేపడతామన్నారు. వరదలు కారణంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా జిల్లా కలెక్టర్, ఇతర శాఖల అధికారులు సమర్థంగా పనిచేశారన్నారు. అక్కడక్కడ చిన్నచిన్న సమస్యలు నెలకొన్నాయని.. వాటిని పరిశీలిస్తామని చెప్పారు. వ్యవసాయ పంటలు ముంపునకు గురైన ప్రదేశాల్లో ప్రాథమికంగా జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ అధికారుల ద్వారా సమాచారం సేకరిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం తుంగతంపల్లి గ్రామస్థులతో మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

## టెక్కలిలో అద్భుతం.. శివలింగం వద్ద నాగుపాము ప్రత్యక్షం

**టెక్కలి పట్టణం(మనసులోమాట),అక్టోబరు4:** శ్రీకాకుళం జిల్లా టెక్కలిలోని అద్భుతం జరిగింది. శనివారం జగతిమెట్ట కొండపై వెలసిన జగదీశ్వరాలయంలోని శివలింగం వద్ద నాగుపాము ప్రత్యక్షమైంది. పూజలు చేసిన అనంతరం.. గర్భగుడి నుంచి ఆలయ అర్చకుడు చదువుల శివవరప్రసాద్ బయటకు వచ్చారు. కాసేపటి తర్వాత స్వామివారికి భోగం పెట్టేందుకు ఆలయంలోకి వెళ్లగా శివలింగం వద్ద మఠం వేసి నాగుపాము బుసలుకొడుతోంది. ఇది చూసిన అర్చకుడు ఆశ్చర్యానికి గురయ్యారు. విషయం బయటకు తెలియడంతో పలువురు భక్తులు అక్కడకు చేరుకుని పూజలు నిర్వహించారు. 1953లో ఈ ఆలయంలో శివలింగాన్ని ప్రతిష్ఠించారని ఆయన తెలిపారు. ఈ ఆలయంలో శివలింగం చెంతకు నాగుపాములు ప్రవేశించడం పరిపాటిగా మారిందని ఆయన వెల్లడించారు.



# విద్యుత్ ప్రమాదం సంభవిస్తే దిక్కెవరు?




**శ్రీకాకుళం(మనసులోమాట),అక్టోబరు4:** జిల్లా నలుమూలల నుంచి పేదలు ఈ పెద్దాసుపత్రినే ఆశ్రయిస్తుంటారు. తమ ఆరోగ్యానికి భరోసా దొరుకుతుందని, తమలాంటి నిరుపేదలకు ఇదే పెద్ద దిక్కని వస్తుంటారు. 930 పడకలతో ఉన్న ఈ ఆస్పత్రిలో మాత్రం సమస్యలు రాజ్యమేలుతున్నాయి. ముఖ్యంగా విద్యుత్ ప్రమాదం సంభవిస్తే దిక్కెవరనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. అదే జిల్లా కేంద్రం శ్రీకాకుళంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి(రిమ్స్). మొత్తం ఆసుపత్రికి సంబంధించి ఎలక్ట్రీషియన్లు ముగ్గురే ఉన్నారు. వీరిలో రెగ్యులర్ ఎలక్ట్రీషియన్ ఒకరు కాగా, మరొకరు కాంట్రాక్టు పద్ధతిలో, ఇంకొకరు ఔట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్నారు. ఏళ్లు గడుస్తున్నా కొత్త నియామకాలు జరగడం లేదు. వాస్తవానికి ఆస్పత్రిలో 25 మంది విద్యుత్ సిబ్బంది అవసరం. కానీ, కేవలం ముగ్గురు మాత్రమే సేవలందిస్తున్నారు. రిమ్స్‌కు సంబంధించి ఇటీవల కొత్త ఉద్యోగాల కోసం నోటిఫికేషన్‌ను అధికారులు జారీ చేశారు. ఇందులో ఎలక్ట్రీషియన్ పోస్టులకు చోటు లేకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. శ్రీకాకుళం జీజీహెచ్‌లో తరచూ షార్ట్ సర్క్యూట్ ఘటనలు సంభవిస్తున్నాయి. కొద్ది నెలల కిందట పిడియాట్రిక్ వార్డులో విద్యుత్ ప్రమాదం జరిగింది. అయితే, ఎటువంటి అపాయం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. మరోసారి జరిగిన షార్ట్ సర్క్యూట్‌తో కంప్యూటర్లు పాడైపోయాయి. ఇలా తరచుగా సంఘటనలు జరుగుతున్నా ఎలక్ట్రీషియన్లను కనీసం ఔట్ సోర్సింగ్ పద్ధతిలోనైనా నియమించక పోవడంపై రోగులు ఆందోళన చెందుతున్నారు. ప్రధానంగా ఎమర్జెన్సీ, పీడియాట్రిక్ తదితర వార్డుల్లో ఏసీలు తరచుగా పాడైపోతున్నాయి. విద్యుత సరఫరాలో హెచ్చు తగ్గులు, షార్ట్ సర్క్యూట్ ప్రమాదాలే ఇందుకు కారణం. ఆసుపత్రికి అనుబంధంగా ఉన్న వైద్య కళాశాల(రిమ్స్)లోని లైబ్రరీలో ఇటీవల జరిగిన షార్ట్ సర్క్యూట్‌తో కంప్యూటర్లు, ఏసీలు, సీలింగ్, ఫర్నీచర్ కాలిపోయాయి. ఈ ప్రమాదం నుంచి విద్యార్థులు త్రుటిలో తప్పించుకున్నారు. అయినా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఎవరైనా ప్రాణాలు కోల్పోతే గానీ, చర్యలు తీసుకోరా...అని విద్యార్థులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జీజీహెచ్ అధికారులు స్పందించి, సమస్య తీవ్రతను గుర్తించి ఎలక్ట్రీషియన్ల నియామకానికి తక్షణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# చిన్న వయసులోనే టీకా



**విశాఖపట్నం,(మనసులోమాట),అక్టోబరు 4:** శారీరక పరిశుభ్రత లేకపోవడం, చిన్న వయసులోనే లైంగిక ప్రక్రియ ప్రారంభం, ఎక్కువ మందితో సురక్షితం కాని లైంగిక సంబంధాలు తదితర కారణాలతో పలువురు మహిళలు హ్యూమన్ ప్యాపులోమా వైరస్ (హెచ్‌పీవీ) ఇన్‌ఫెక్షన్ బారిన పడుతున్నారు. ఫలితంగా గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ వస్తుంది. ఈ నేపథ్యంలో బాలికలకు హెచ్‌పీవీ టీకా వేయిస్తే.. భవిష్యత్తులో క్యాన్సర్ బారిన పడే ముప్పు తగ్గుతుందని వైద్యులు చెబుతున్నారు. 12 ఆసుపత్రుల్లో సదుపాయాలు.. తొలిదశలో క్యాన్సర్‌ను గుర్తించేందుకు ఏడాదికోసారి పాప్‌స్మియర్ పరీక్ష చేయించుకోవాలి. కొద్దిరోజులుగా వైద్యులు హెచ్‌పీవీ డీఎన్ఏ పాప్‌స్మియర్ పరీక్ష చేస్తున్నారు. క్యాన్సర్ కణాలు లేకపోతే అయిదేళ్లకోసారి ఈ పరీక్ష చేసుకుంటే సరిపోతుంది. జిల్లాలో కేజీహెచ్, హెూమీబాబా క్యాన్సర్ ఆసుపత్రితోపాటు మరో 10 ప్రైవేటు ఆసుపత్రుల్లో క్యాన్సర్ చికిత్స అందుబాటులో ఉంది. ఎన్టీఆర్ వైద్య సేవ కింద ఒక్కొక్కరి చికిత్సకు ప్రభుత్వం రూ.1.5 లక్షల నుంచి రూ.2 లక్షల వరకు ఖర్చు చేస్తోంది. 1947 కేసులు.. నాన్-కమ్యూనికబుల్ డిసీజ్ (ఎన్‌సీడీ) 3.0 సర్వేలో జిల్లాలో మహిళలకు క్యాన్సర్ పరీక్షలు చేశారు. మొత్తం 1,947 మందిలో అనుమానిత లక్షణాలు గుర్తించారు. వారిలో 40 మందిని చికిత్స కోసం కేజీహెచ్‌లోని ప్రివెంటివ్ అంకాలజీ కేంద్రానికి పంపారు.

క్యాన్సర్ నియంత్రణకు కృషి: క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ దిగుమర్తి రఘునందనరావు ఆధ్వర్యంలో ఉమ్మడి విశాఖ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ స్క్రీనింగ్ చేయడంతోపాటు హెచ్‌పీవీ వ్యాక్సిన్‌పై అవగాహన కల్పిస్తున్నారు. దిగుమర్తి ఫౌండేషన్, బోస్టన్‌కు చెందిన మానవ్‌సేవ స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా ఆగస్టులో గాజువాక, అక్కిరెడ్డిపాలెంలోని మున్సిపల్ పాఠశాలల్లోని 200 మంది బాలికలకు ఉచితంగా టీకా వేశారు. చైతన్య స్రవంతి స్వచ్ఛంద సంస్థ, లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బాలికలకు హెచ్‌పీవీ టీకాలు వేస్తున్నారు. చిన్న వయసులోనే టీకా: 9 ఏళ్ల నుంచి 27 ఏళ్ల మధ్య వయసులో హెచ్‌పీవీ టీకా తీసుకుంటే ప్రభావవంతంగా పనిచేస్తుంది. ఆ తర్వాత పనిచేస్తుందా.. లేదా.. అనేది వైద్యులను సంప్రదించి తీసుకోవాలి. 9 నుంచి 15 ఏళ్ల పిల్లలకు ఒక డోసు ఇస్తే చాలు. 15 ఏళ్లు దాటితే రెండు డోసులు అవసరమవుతాయి. వీటిలో దేశీయ, అంతర్జాతీయ రకాలు అందుబాటులో ఉన్నాయి. ఒక్కో డోసు ధర రూ.3,500 నుంచి మొదలవుతుంది. అందుబాటులో అధునాతన చికిత్స: క్యాన్సర్‌పై అవగాహన పెరగడంతో ఎక్కువ మంది ప్రాథమిక స్థాయిలోనే ఆసుపత్రులకు వస్తున్నారు. క్యాన్సర్‌కు అధునాతన చికిత్స అందుబాటులో ఉంది. ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ కింద పేదలు అన్ని ఆసుపత్రుల్లోనూ ఉచితంగా చికిత్స పొందొచ్చు. నేషనల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రాంలో భాగంగా బాలికలకు ఉచితంగా హెచ్‌పీవీ టీకా ఇస్తే ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది.

## భారత్ - ఆస్ట్రేలియా మ్యాచ్ టికెట్ ధర రూ.150




విశాఖ క్రీడలు నగరంలోని ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో ఈనెల 9 నుంచి జరగనున్న ప్రపంచ కప్ మహిళల వన్డే క్రికెట్ పోటీలకు సంబంధించిన ఏర్పాట్లు, సన్నద్ధతపై శుక్రవారం కలెక్టర్ హరేంధిర ప్రసాద్, పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చి, జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్ నిర్వాహకులు, ఏసీఏ ప్రతినిధులతో చర్చించారు. మ్యాచ్‌ల నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలు, ఏర్పాట్లు, మహిళా క్రికెటర్ల భద్రత, ప్రేక్షకులకు ఇబ్బందులు లేకుండా చూడటం, మంచినీరు, వైద్య సదుపాయాలు, ట్రాఫిక్ తదితర అంశాలపై చర్చించారు. భారత్ - ఆస్ట్రేలియా మ్యాచ్‌కు టికెట్ ధర రూ.150, మిగిలిన మ్యాచ్‌లకు రూ.100గా నిర్ణయించినట్లు ఏసీఏ ప్రతినిధులు తెలిపారు. టికెట్లు ఆన్‌లైన్‌లో బుక్‌మైషోలో అందుబాటులో ఉంటాయన్నారు. ఆఫ్‌లైన్‌లో స్టేడియం వద్ద గేట్ నెంబరు 17లో అయిదు కౌంటర్లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. సమావేశంలో డీసీపీ-2 మేరీ ప్రశాంతి, ఏసీఏ ప్రతినిధులు విష్ణుదంతు, గిరీష్ డొంగ్రే తదితరులు పాల్గొన్నారు. ఈనెల 9, 12, 13, 16, 26న స్టేడియంలో మొత్తం ఐదు మ్యాచ్‌లు జరగనున్నాయి.

## మరోసారి చిక్కితే జైలుకే



అనకాపల్లి పట్టణం, (మనసులోమాట),అక్టోబరు4: మద్యం తాగి వాహనాలు నడిపేవారు పోలీసులకు పట్టుబడితే రూ. 10 వేల జరిమానా విధించేలా నిబంధనలు కఠినతరం చేశారు. అధిక మొత్తంలో జరిమానా విధిస్తే మార్పు వస్తుందని భావించినా ఫలితం లేకపోతోంది. ఇప్పటికీ పలువురు మద్యం తాగి వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారణమవుతున్నారు. వీరి కారణంగా ఎదురుగా వస్తున్న వాహనదారులు కూడా ప్రమాదాల బారిన పడాల్సి వస్తోంది. ఈ పరిస్థితుల్లో మరింత కఠినంగా వ్యవహరించేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదుచేసే సమయంలో రెండోసారి పట్టుబడిన వారికి జరిమానాతోపాటు జైలుశిక్ష పడేలా చూడాలని నిర్ణయించారు. గతంలో మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ వారికి జైలుశిక్ష ఉండేది. దీంతో చాలామంది భయపడేవారు. రూ. 10 వేల జరిమానా విధించి వదిలేస్తుండటంతో వీరిలో భయం లేకుండా పోతోంది. అనకాపల్లి పట్టణంలో 2024లో 1079 మంది మద్యం తాగి వాహనాలు నడుపుతూ పోలీసులకు పట్టుబడ్డారు. ఈ ఏడాది సెప్టెంబరు 30 వరకు 964 మందికి దొరికారు. మత్తులో వాహనం నడిపేవారిని గుర్తించేందుకు పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ తనిఖీల్లో ఎవరైనా రెండోసారి పట్టుబడినట్లు గుర్తిస్తే కేసులు నమోదు చేస్తున్నట్లు ట్రాఫిక్ సీఐ వెంకట నారాయణ తెలిపారు.

## అనకాపల్లిలో దేవీ విగ్రహాల నిమజ్జనం

అనకాపల్లి **(మనసులోమాట),అక్టోబరు 4:** అనకాపల్లిలో దేవీ విగ్రహాల నిమజ్జన సందడి నెలకొంది. దేవీ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహాలను శనివారం నిమజ్జనం చేశారు. ప్రత్యేక పూజలు చేసిన తర్వాత అనకాపల్లి పురవీధుల్లో అమ్మవారి విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లారు. శారదా నదిలో నిమజ్జనం చేశారు

# సిరిమాను పనులు షురూ..

### చివరి దశకు చేరిన రథాల తయారీ పర్యవేక్షిస్తున్న అధికారులు

**విజయనగరం ,(మనసులోమాట),అక్టోబరు 4:** పైడిమాంబ సిరిమానోత్సవానికి రథ చక్రాలు సిద్ధమవుతున్నాయి. పూజారి బంటుపల్లి వెంకటరావు నివాసముండే హుకుంపేటలో రథాలను వండ్రంగులు తయారు చేస్తున్నారు. కొన్ని రథాలకు చక్రా లన్నీ ఉన్నప్పటికీ వాటి పీటలు, ఇరుసులను కొత్తవి ఏర్పాటు చేస్తున్నారు. సిరిమానును నాటుబండిపై ఊరేగించడం ఆనవాయితీ. దీంతో పాటు జాలరి వల, అంజలి రథం, పాలధార రథాలకు సంబంధించిన బండ్లు పూజారి పర్యవేక్షణలో రూపుదిద్దుకుంటున్నాయి. ఇటీవల గంట్యాడ మండలం కొండతామరాపల్లి నుంచి సిరిమాను చెట్టును విజయనగరం తీసుకువస్తుండగా రామవరం వద్ద బండి చక్రం విరిగిపోయిన సంఘటన తెలిసిందే. గతంలో కూడా సిరిమానోత్సవంలో ఇలాంటి సంఘటనలు జరిగాయి. ఈ నేపథ్యంలో అధికారులు, సిరిమానోత్సవానికి సంబంధించిన అన్ని రథాలను పక్కాగా తయారుచేసి నాణ్యతలో రాజీ పడకుండా చూస్తున్నారు. సిరిమాను చెట్టు మానుగా మలిచే ప్రక్రియ తుది దశకు చేరుకుంది. ఆదివారం నాటికి సిరిమానుతో పాటు రథచక్రాలన్నీ సిద్ధం చేయడానికి ఏర్పాట్లు ఊపందుకున్నాయి. పైడిమాంబ ఆలయ ధర్మకర్తల మండలిని నియమిస్తూ ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీచేసింది. రాష్ట్రంలోని అన్ని ప్రముఖ ఆలయాలకు ధర్మకర్తల మండళ్లని నియమించినా ఈ దేవస్థానానికి ఇంతవరకు నియామకం జరగలేదు. ఇదే విషయమై ఆంధ్రజ్యోతిలో పలు కథనాలు వచ్చాయి. తాజాగా ప్రభుత్వం ధర్మకర్తల మండలిని నియమిస్తూ శుక్రవారం నిర్ణయం తీసుకుంది. ధర్మకర్తల మండలికి ఛైర్మన్‌గా దేవస్థానం వంశ పారంపర్య ధర్మకర్త పూసపాటి అశోక్‌గజపతిరాజు, సభ్యులుగా కె.కామేశ్వరరావు, జి.ఆనందరావు, ఎల్.కుమారి, వి.వెంకటలక్ష్మీ, డి.కృష్ణంరాజు, పి.రామయ్యపంతులు, ఎల్.స్వాతికుమారి, కె.తులసీ, డి.పద్మావతి, కె.గోపాల్‌రెడ్డి నియమితులయ్యారు. ప్రభుత్వ ధర్మకర్తల మండలికి సంబంధించి ఉత్తర్వులు ఇవ్వడంతో ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. సోమవారం తొలేళ్ల ఉత్సవం ప్రారంభం కానునుండంతో దేవస్థానం అధికారులు శనివారం నాడే వీలైతే ప్రమాణ స్వీకారం చేయించేలా ప్రణాళిక సిద్ధం చేశారు. విజయనగరం ఉత్సవాల ఏర్పాట్లపై పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే పూసపాటి అదితిగజపతిరాజు శుక్రవారం కలెక్టర్ రామసుందర్‌రెడ్డిని కలిసి సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ గత ఏడాది నిర్వహించిన అన్ని వేదికల్లో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, వెన్యూ ఇన్‌చార్జి అధికారులంతా ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్నారని చెప్పారు. అమ్మవారి గుడి నుంచి బొంకులు దిబ్బ వరకూ చేపట్టే ర్యాలీని జిల్లా ఇన్‌చార్జి మంత్రి వంగలపూడి అనిత ప్రారంభిస్తారని చెప్పారు.




గోవా గవర్నర్‌ను కలిసిన కలెక్టర్

విజయనగరం కలెక్టరేట్, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతిరాజును ఆయన క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ రామసుందర్ రెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. విజయనగరం ఉత్సవాలు, అమ్మవారి పండుగపై కొద్దిసేపు మాట్లాడుకున్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
కోస్తాంధ్ర

| తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా |
|---|---|---|
| గుంటూరు | ప్రకాశం | నెల్లూరు |

ఆదివారం 5 అక్టోబర్ 2025



# ఆటో డ్రైవర్లకు రూ.4 .5 కోట్లు ఆర్థిక సహాయం

**సీఎమ్ ఆర్ ఎఫ్ సహాయంగా**
**40 మందికి రూ.35.61 లక్షల మంజూరు**
**ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి**



**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 4:** రాజమండ్రి రూరల్ నియోజకవర్గ పరిధిలో మొత్తం 3 వేల మంది ఆటో డ్రైవర్లకు రూ.4 కోట్లు 50 లక్షల ఆర్థిక సహాయం అందించగా, రాజమండ్రి అర్బన్ పరిధిలో 8 వార్డులలో 510 మందికి, రూరల్‌లో 2011 మందికి, కడియం మండలంలో 479 మందికి ప్రయోజనం చేకూరిందని రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. స్థానిక మున్సిపల్ స్టేడియంలో శనివారం ఉదయం నిర్వహించిన 'ఆటో డ్రైవర్ల సేవలో' సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమానికి, అభివృద్ధికి సమాన ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల జీవితాలను మెరుగుపర్చే దిశగా మేనిఫెస్టోలో లేనప్పటికీ 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకాన్ని ప్రారంభించడం చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నేరుగా ఆటో డ్రైవర్ల బ్యాంకు ఖాతాల్లో మొత్తాలను జమ చేయడం కూటమి ప్రభుత్వ ప్రజాహిత దృక్పథానికి నిదర్శనమని అన్నారు. అలాగే ప్రభుత్వం పింఛన్ల పెంపు, మహిళా సుహృద్భావ నిధి, రైతు భరోసా, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉద్యోగ హామీ, రోడ్లు, మౌలిక వసతుల అభివృద్ధి వంటి అనేక కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తోందని వివరించారు. ఆటో డ్రైవర్లను, వారి కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయడమే కాకుండా, రోడ్డు భద్రత, వాహన రిజిస్ట్రేషన్, పన్ను సడలింపులపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎక్కడా ఆటోలపై ఫైన్లు వేయడం లేదని, గ్రీన్ టాక్స్‌ను 20 వేల రూపాయల నుండి 3 వేల రూపాయలకు తగ్గించామని, డీజిల్, పెట్రోల్ ధరలను పెంచకపోవడంతో పాటు మద్యం ధరలను కూడా తగ్గించి ప్రజలపై భారం పడకుండా చర్యలు తీసుకున్నామని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి వివరించారు. సీఎం రిలీఫ్ ఫండ్ (సీఎంఆర్ఎఫ్) కింద ఇప్పటి వరకు రాజమండ్రి రూరల్ నియోజకవర్గ పరిధిలో 147 మంది లబ్ధిదారులకు రూ. 1,88,91,144 మంజూరై, వైద్య సేవల కోసం కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించామని తెలిపారు. ఈ దఫాలో మరో 40 మందికి రూ. 35,61,000 ఆమోదించామని, సుమారు రూ.5 లక్షల 98 వేల రూపాయల చెక్కులు అందజేశామని తెలిపారు. చెక్కులు అందుకున్న వారిలో జీ సత్యనారాయణ (రూ.2.25 లక్షలు), ఎం ఝాన్సీ భవాని (రూ.45 వేలు), ఎస్‌కే రాజియా సుల్తాన్ (రూ.25,500), బీ దుర్గా గణేష్ (రూ.30,500), జే వీరబాబు (రూ.41,000), ఎస్ చంద్రబాబు (రూ.1.7 లక్షలు), వీ గంగా (రూ62,000) ఉన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి ఎస్ సరళ వందనం, ఎంపీడీవో లోలు కేఎస్ ఆర్మ్ స్ట్రాంగ్, కే రమేష్, డాక్టర్ గోరంట్ల రవి కిరణ్, తదితర ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ఆటోడ్రైవర్లను ఆదుకున్న కూటమి ప్రభుత్వమే

**తూ.గో. లో 11,915మందికి 17కోట్ల87లక్షలు**
**వెల్లడించిన మంత్రి నిమ్మల**



**రాజమండ్రి (మనసులో మాట) అక్టోబరు 4:** కూటమి ప్రభుత్వం సంక్షేమానికి పెద్దపీట వేసిందని, మేనిఫెస్టోలో లేనప్పటికీ సీఎం చంద్రబాబు నాయుడు ఆలోచనతో ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి 15 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం చారిత్రాత్మక నిర్ణయమని జిల్లా ఇంచార్జి మంత్రి నిమ్మల రామా నాయుడు అన్నారు. శనివారం స్థానిక శ్రీ వెంకటేశ్వర ఆనం కళాకేంద్రంలో ఆటో డ్రైవర్ల సేవలో – జిల్లా స్థాయి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత కంబాల చెరువు వద్ద సీఎం చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. అనంతరం అక్కడినుంచి కళాకేంద్రం వరకు మంత్రి స్వయంగా ఆటో నడిపారు. తరువాత మంత్రి నిమ్మల కలెక్టర్, ఇతర ప్రజా ప్రతినిధులుతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ఆటోడ్రైవర్లసేవలో కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు. రాష్ట్రంలో అర్హులైన ఆటో, ట్యాక్సీ, కేబ్ డ్రైవర్లకు ఆదుకోవడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 2,90,669 మంది ఆటో డ్రైవర్లకు రూ. 436 కోట్లు వారి బ్యాంకు ఖాతాలలో జమ చేసారన్నారు. తూర్పు గోదావరి జిల్లాలో ఆటో డ్రైవర్ల సేవలో పథకం ద్వారా సుమారు 11,915మందికి 17కోట్ల87లక్షలు అందించినట్లు కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ సోము వీర్రాజు, అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, జిల్లా జాయింట్ కలెక్టర్ వై మేఘ స్వరూప్, రుడా ఛైర్మన్ బొడ్డు వెంకట రమణ, జిల్లా రవాణా అధికారి ఆర్ సురేష్, ఆటో డ్రైవర్లు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మెరుగైన మెనూతో మధ్యాహ్న బడి భోజనం

**డీఐ బీ దిలీప్ కుమార్-ఎన్ఎస్ బీ పాఠశాలను**
**సందర్శించి సూచనలు చేసిన డీఐ**
**-నో బ్యాగ్ డే కృత్యాల పరిశీలన**



**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 4:** రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందని అర్బన్ రేంజ్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ బీ దిలీప్ కుమార్ అన్నారు. స్థానిక జాంపేటలో గల ఎన్ఎస్ బీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను శనివారం ఉదయం సందర్శించారు. పాఠశాల వసతులను పరిశీలించారు. రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకంలో తల్లిదండ్రులు, విద్యార్థుల అభీష్టం మేరకే మెనూలో మార్పులు చేయడం జరిగిందన్నారు. విద్యార్థులకు స్వయంగా బడి భోజనాన్ని వడ్డించారు. దివ్యాంగ విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రతి శనివారం పాఠశాలలో అమలు చేస్తున్న 'నో బ్యాగ్ డే' కృత్యాలను పరిశీలించి కొన్ని సూచనలు చేశారు. ప్రతి వారం నిర్వహించే కృత్యాలను భద్రపరచాలని, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించాలని ప్రధానోపాధ్యాయులను ఉపాధ్యాయులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీ సింహాద్రిరావు, ఉపాధ్యాయులు ప్రసాద్, వరహాగిరి కృష్ణమోహన్, రమణారెడ్డి, రాధామణి పాల్గొన్నారు.

# స్వచ్ఛ స్ఫూర్తి



చౌడువాడ (మనసులోమాట), అక్టోబరు 4: ప్రభుత్వ ఆశయాన్ని సఫలం చేస్తూ శుభ్రతకు పెద్దపీట వేసిన చౌడువాడ కీర్తి ఇప్పుడు రాష్ట్రవ్యాప్తమైంది. ఈ గ్రామం రాష్ట్రస్థాయిలో రెండు స్వచ్ఛ అవార్డులు దక్కించుకుంది. జిల్లాలోని పరిశుభ్ర పంచాయతీ, ఆసుపత్రి పురస్కారాలు రెండూ చౌడువాడకే దక్కడం విశేషం. చౌడువాడ పంచాయతీలో చెత్త ఎక్కడపడితే అక్కడ పడేయకుండా పాలకవర్గం గట్టి కృషి చేస్తోంది. సర్పంచి దాడి ఎరుకునాయుడు, కార్యదర్శి రమేశ్ ఆదేశాల మేరకు క్లాప్‌మిత్రలు రోజూ మూడు చక్రాల బండిపై ఇంటింటికి తిరిగి తడి–పొడి చెత్త వేర్వేరుగా సేకరిస్తున్నారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా పంచాయతీకి సమకూర్చిన ట్రాక్టరు ద్వారా మొత్తం వ్యర్థాల్లో రోజూ టన్నువరకు గ్రామంలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రానికి తరలిస్తున్నారు. 2017లో తెదేపా ప్రభుత్వ హయాంలో రూ. 12 లక్షలతో నిర్మించిన సంపద తయారీ కేంద్రాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటున్నారు. ఇక్కడ తడి వ్యర్థాల నుంచి వర్మీకంపోస్ట్ తయారు చేసి పంచాయతీకి ఆదాయాన్ని సమకూరుస్తున్నారు. కాలువల్లో మురుగు నీరు ఎక్కడా నిల్వ ఉండకుండా చూస్తుండటంతో దోమల బెడద లేకుండా పోయింది. జిల్లాస్థాయి అధికారులు అధికారులు చౌడువాడ సంపద కేంద్రాన్ని ఆదర్శంగా గుర్తించి పలు మండలాల వారికి ఇక్కడ శిక్షణ కూడా ఇచ్చారు. ఈ కృషిని గుర్తిస్తూ ప్రభుత్వం తాజాగా చౌడువాడకు రాష్ట్రస్థాయిలో గుర్తింపునిస్తూ స్వచ్ఛ పురస్కారం ప్రకటించింది. చౌడువాడ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం భవనం వైద్యాధికారి మాలమనాయుడు, ఇతర సిబ్బంది శుభ్రతకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఆసుపత్రి లోపల గదులతోపాటు ఆవరణ మెత్తం శుభ్రంగా కనిపిస్తుంది. ప్రాంగణమంతా పచ్చదనంతో ఉద్యానాన్ని తలపిస్తుంది. ఆహ్లాదకర వాతావరణంతో ప్రభుత్వం ఈ ఆరోగ్యకేంద్రానికి స్వచ్ఛ ఆసుపత్రి పురస్కారం ప్రకటించింది. ఆసుపత్రికి వైద్యం నిమిత్తం వచ్చే రోగులకు అన్ని సౌకర్యాలుండటంతో సంతృప్తిగా తిరిగి వెళ్తున్నారు. గ్రామంలో సేంద్రియ ఎరువు తయారు చేసి టన్ను రూ. 8 వేలకు విక్రయిస్తున్నాం. పొలాల్లో వాడేందుకు రైతులు కొనుక్కుని పట్టుకుపోతున్నారు. పొడిచెత్త తయారీ ఉత్పత్తిని టన్ను రూ. 5 వేలకు అమ్ముతున్నాం. వీటి ద్వారా పంచాయతీకి రూ.లక్షన్నర వరకు ఆదాయం సమకూరింది. పంచాయతీ కార్యదర్శి సురేశ్‌బాబు గ్రామంలో ప్రజారోగ్య పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ చెత్తా చెదారాన్ని ఎప్పటికప్పుడు తొలగిస్తున్నాం. రోజులో నాలుగైదుసార్లు పర్యవేక్షిస్తున్నాం. పచ్చదనం, పరిశుభ్రత పరంగా ముందున్నందుకు ఇప్పుడు రాష్ట్రస్థాయి అవార్డు దక్కింది.

# అమలాపురం పురపాలికలో అడ్డగోలు వ్యవహారాలు



**అమలాపురం(మనసులోమాట), అక్టోబరు4:** స్థానిక సంస్థలను గత ప్రభుత్వ హయాంలో సొంత జాగీరులా పాలకులు మార్చేశారు. ప్రభుత్వ పథకాల పేరుతో వైకాపా పార్టీ ప్రచారానికి సొమ్ములు దారి మళ్లించారు. అమలాపురం పురపాలికలో నాడు సాగించిన అడ్డగోలు వ్యవహారాలు అన్నీ ఇన్నీ కావు. 2023–24లో సుమారు రూ.26 లక్షలను నిబంధనలకు విరుద్ధంగా ఖర్చుచేశారు. ఫలితంగా నగర పంచాయతీకి ఎక్కువ, పురపాలక సంఘానికి తక్కువన్నట్లుగా తయారైంది. సమస్యలను గాలికొదిలేసి.. పన్నుల రూపంలో చెల్లించిన సొమ్మును ప్రజా సమస్యల పరిష్కారానికే వినియోగించాలి. అమలాపురంలో అభివృద్ధి పనుల జోలికి పోలేదు. రూ.లక్ష నుంచి రూ.2 లక్షలు వెచ్చిస్తే పరిష్కారమయ్యేవి సైతం గాలికి వదిలేశారు. ఇక్కడ పాతకాలం నాటి పైపులను మార్చకపోవడంతో తరచూ లీకవడం, తాగునీరు కలుషితమై రోగాలబారిన పడుతున్నారు. భూపయ్య అగ్రహారంతో పాటు నల్లవంతెన–ఎర్రవంతెన వరకు, విత్తనాల కాలువ గట్టు–అబ్బిరెడ్డి వారి వీధి, వడ్డిగూడెం సూర్యనగర్‌కు వెళ్లే రోడ్ల అభివృద్ధిని విస్మరించారు. 202324లో పురపాలక సొమ్మును ఇలా వాడేశారు.. 2022 జనవరిలో రూ.250 పింఛను పెంచినపుడు చేపట్టిన కార్యక్రమానికి రూ.70 వేలు ఖర్చుచేశారు. ఈ మొత్తాన్ని 2023 ఏప్రిల్‌లో పురపాలక నిధుల నుంచి మళ్లించేశారు. 2023 జనవరిలో మరో రూ.250 పింఛను పెంచారు. అప్పుడు అల్పాహారాలు, నీటి సీసాలు, ఫ్లెక్సీలు, నీలిరంగు వస్త్రం, టేబుళ్ల కోసం రూ.93 వేలు.. టెంట్‌లు, కూలర్లకు రూ.98 వేలు.. కుర్చీలు, సౌండ్ సిస్టమ్, ఇతరత్రా ఖర్చులకు రూ.81,350 కలిపి మొత్తంగా రూ.2.72 లక్షల పురపాలక నిధులు ఖర్చుచేశారు. అల్లవరం మండలం బోడసకుర్రులో టిడ్కో ఇళ్ల ప్రారంభోత్సవం సందర్భంగా ఫ్లెక్సీలు, టీ, కాఫీలు, స్నాక్స్, నీటి సీసాల కోసం రూ.86,800 నిధులు మళ్లించారు. గతయేడాది జనవరిలో వాలంటీర్లకు వందనం పేరుతో సన్మానాలు చేపట్టారు. వేదిక, కూలర్లు, నీటి సీసాలు, సోఫా, కుర్చీలకు రూ.98,100.. సౌండ్ సిస్టమ్, అలంకరణ, పుష్పగుచ్ఛాలకు రూ.38 వేలు.. ఫ్లెక్సీలతో పాటు ఎరుపు, ఆకుపచ్చని తివాచీలకు రూ.94,300..ఎండుఫలాల బాక్సులు, బిస్కెట్‌లు, కుర్చీలు, ఫ్లెక్సీలకు మరో రూ.97,500 (మొత్తం రూ.3.27 లక్షలు) వాడేశారు. సత్యనారాయణ గార్డెన్స్‌లో వైఎస్సార్ చేయూత నిర్వహించినందుకు పురపాలక నిధుల నుంచి 2023 మే నెల 22న రూ.6.06 లక్షలు మళ్లించేశారు. బాలయోగి స్టేడియంలో గతేడాది జనవరిలో వైఎస్సార్ ఆసరా కింద సదుపాయాల కోసం రూ.10.33 లక్షలు రెండు విడతలుగా డ్రా చేశారు.

# మత్స్యకారుల ఆశలకు రెక్కలు



**భీమవరం, నరసాపురం,(మనసులోమాట),అక్టోబరు4 :** బియ్యపుతిప్పలో ఫిష్ ల్యాండింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తే నరసాపురం, మొగల్తూరు మండలాల్లోని వేలాది మంది మత్స్యకారులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి, లబ్ధి చేకూరుతుంది. దీంతోపాటు ఇతర జిల్లాలకు చెందిన సముద్ర వేట సాగించే మత్స్యకారులకు కూడా ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. దీనిపై దృష్టి సారించాలని ఇటీవల కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లడం, ఆయన సానుకూలంగా స్పందించడంతో మత్స్యకారుల్లో ఆశలు రేకెత్తుతున్నాయి. తెదేపా హయాంలమత్స్యకారుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అప్పటి తెదేపా హయాంలోనే ఫిష్ ల్యాండింగ్ కేంద్రం ఏర్పాటుకు బీజం పడింది. ఆరెకరాల స్థలం సేకరించి తొలి విడత నిధులు మంజూరు చేశారు. టెండర్లు పూర్తిచేసి స్థలాన్ని చదును చేసి మెటీరియల్ తీసుకొచ్చారు. 2018లో ఆ పనులకు మంత్రి లోకేశ్ శంకుస్థాపన చేశారు. ప్రభుత్వం మారడంతో ప్రాజెక్టు సాకారం కాలేదు. హార్బర్ అని చెప్పి..
హార్బర్ నిర్మించాలని తొలుత భావించారు. కానీ గోదావరి సముద్రంలో కలిసే సంగమ ప్రాంతం కావడంతో పూడిక ఏర్పడి పెద్ద పెద్ద ఓడలు నిలిపేందుకు కష్టమవుతుందని ఫిష్ ల్యాండింగ్ సెంటర్ నిర్మాణానికి నిర్ణయించారు. కానీ వైకాపా సర్కారు ప్రజలను పక్కదోవ పట్టించి హార్బర్ నిర్మిస్తామంటూ గొప్పలు చెప్పింది. చినమైనవానిలంక వద్ద సముద్రం ఒడ్డున కార్గో పోర్టు నిర్మిస్తామని చెప్పినా అడుగు ముందుకు పడలేదు. బియ్యపుతిప్పలో ఫిష్ ల్యాండింగ్ కేంద్రం పూర్తయితే దూరాభారం తగ్గడంతోపాటు జెట్టి, చేపల వేలం పాట నిర్వహించేందుకు విశాలమైన గదులు, చేపలు ఎండబెట్టేందుకు ప్లాట్ ఫాంలు, శీతల గోదాములు, ఐస్ తయారీ పరిశ్రమలు అందుబాటులోకి వస్తాయి.

# పర్యాటక ప్రాంతాల్లో లిడ్ క్యాప్ స్టాళ్లు ఏర్పాటు



**గుంటూరు(మనసులోమాట), అక్టోబరు4:** రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాల్లో లిడ్ క్యాప్ స్టాళ్లు ఏర్పాటు చేసి లెదర్ ఉత్పత్తులకు ప్రోత్సాహం అందజేస్తామని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. గుంటూరులోని శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో లిడ్ క్యాప్ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ.. గడిచిన ఐదేళ్లలో చర్మకారులను పట్టించుకోలేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లిడ్ క్యాప్‌కు ప్రోత్సాహం అందజేయాల్సి ఉందన్నారు. శిక్షణ పొందిన వారికి ధ్రువపత్రాలను మంత్రి అందించారు.

# సౌరశక్తి.. పేదింట దీప్తి

**రాజోలు, మామిడికుదురు,(మనసులోమాట), అక్టోబరు4:** ప్రధానమంత్రి సూర్యఘర్ యోజనలో ఎస్సీ, ఎస్టీ వినియోగదారులకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చింది. వీటిని ఉచితంగా ఏర్పాటు చేయడంతో పాటు సౌర పలకలు అమర్చిన స్థలానికి ప్రతినెలా కొంత మొత్తాన్ని ఇచ్చేందుకు సంకల్పించింది. ఆసక్తి ఉన్నవారిని ఎంపిక చేసేందుకు అధికారులు కార్యాచరణ చేస్తున్నారు. ఉప డివిజన్లలజిల్లాలోని అమలాపురం, కొత్తపేట, రాజోలు, ముమ్మిడివరం ఉప డివిజన్లలో 65,246 ఎస్సీ, 1,537 ఎస్టీ వెరసి 66,783 మంది వినియోగదారులు ఉన్నారు. ఇప్పటివరకు 9,320 మంది సౌర పలకలు ఏర్పాటు చేసుకునేందుకు ముందుకొచ్చారు. ఇంకా 57,463 మందిని ఈ పథకంలోకి తీసుకువచ్చి వారికి ప్రయోజనం కల్పించాల్సి ఉంది. మరింత ఎక్కువ మంది వీటిని ఏర్పాటు చేసుకునే దిశగా ప్రత్యేకంగా దృష్టి పెట్టామని అమలాపురం ఈఈ కె.రాంబాబు తెలిపారు. ఇవీ ప్రయోజనాలు ఒక కిలోవాట్ సామర్థ్యమున్న సౌర పలకలను ఏర్పాటు చేసుకుంటే 120 యూనిట్లు ఉత్పత్తి కాగా వినియోగదారుడుకి రూ.338 బిల్లు వస్తుంది. ఏడాదికి రూ.8 వేలు ఆదా కాగా ప్రభుత్వ రాయితీ రూ.30 వేలు వస్తుం 2 కిలోవాట్లకైతే ఏడాదికి రూ.20 వేలు ఆదాకాగా రాయితీ రూ.60 వేలు వస్తుంది 3 కిలోవాట్లకైతే ఏడాదికి రూ.32,400 ఆదా కాగా రూ.78 వేలు రాయితీ లభిస్తుంది. ఎస్సీ, ఎస్టీ వినియోగదారులకు 200 చదరపు అడుగుల్లో సౌర పలకల ఏర్పాటు ప్రక్రియ ఉచితంగా చేస్తారు. దీనికిగాను ప్రతినెలా రూ.200 అద్దె రూపంలో చెల్లిస్తారు.



# ఆయుష్మాన్ భారత్
# ఆరోగ్య ఖాతా యాప్‌లో నమోదు

**రాజమహేంద్రవరం,(మనసులోమాట), అక్టోబరు4:** కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రుల్లో రోగుల వివరాల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ సత్ఫలితాలిస్తోంది. రోగి వ్యాధి, పరీక్షలు, మందులు, ఎన్నిసార్లు ఏయే సమస్యతో ఆసుపత్రికి వచ్చారు.. తదితర వివరాలన్నీ ఈ–ఆసుపత్రి విధానంలో ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య ఖాతా(అభా) యాప్‌లో నమోదు చేస్తుండటంతో వైద్యులు వారికి మరింత మెరుగైన సేవలందించేందుకు ఉపయుక్తంగా ఉంటోంది. దీని ద్వారా జిల్లా, రాష్ట్రంలో ఉన్న ఆసుపత్రులే కాకుండా దేశంలోని ఏ ప్రభుత్వ ఆసుపత్రికెళ్లినా ఆధార్ నంబరు ఆధారంగా ఈ వివరాలన్నీ వైద్యులకు తెలుస్తాయి. తద్వారా రోగి వద్ద సహాయకులు లేకపోయినా, అపస్మారక స్థితిలో ఉన్నా ఎలాంటి ఇబ్బంది లేకుండా మెరుగైన వైద్యసేవలందించేందుకు అవకాశం ఉంటుంది. రాజమహేంద్రవరం జీజీహెచ్‌లో అభా యాప్‌లో ఆన్‌లైన్ వివరాల నమోదు విజయవంతంగా సాగుతోంది. రాష్ట్రంలోని బోధనాసుపత్రుల్లో మూడో స్థానంలో ఉంది. నిత్యం వచ్చే రోగుల్లో అన్ని విభాగాలు కలిపి సుమారు 80 శాతం రోగుల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ చేస్తున్నారు. ఉపయోగం ఏమిటంటే.. రోగి ఆరోగ్య వివరాలన్నీ ఒక్క క్లిక్‌లో తెలుస్తాయి. కొందరు ఆయా ఆసుపత్రులకు వైద్యానికి వెళ్లినప్పుడు ఎలాంటి మందులు వినియోగిస్తున్నారో, ఏ ఇబ్బందితో గతంలో వీటిని వినియోగించారో వంటి వివరాలు సైతం చెప్పలేకపోతున్నారు. ఈ యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో వివరాల నమోదుతో సులభంగా రోగి ఆరోగ్య చరిత్ర తెలుస్తోంది. నాలుగు దశల్లో నిక్షిప్తం.. ఓపీ రాయించుకునే వారి వద్ద ఆధార్ సంఖ్య, చరవాణికి వచ్చే ఓటీపీ ఆధారంగా వివరాలు నమోదు చేసి చీటీ ఇస్తున్నారు. ఆయా విభాగాల్లో వైద్యుల వద్ద సిబ్బంది మళ్లీ ఆ వివరాలు నమోదు చేసుకుంటున్నారు. వైద్యులు రోగులను పరిశీలించి ల్యాబ్‌లో పరీక్షలు రాస్తే అక్కడ ఆధార్, చరవాణి సంఖ్యను నమోదు చేసుకుని ఏయే పరీక్షలు చేయించుకున్నారో ఆన్‌లైన్ చేస్తున్నారు. ఫార్మసీలో ఆ రోగి ఏయే మందులు తీసుకున్నారో యాప్‌లో నిక్షిప్తం చేస్తున్నారు.



## ఆటో డ్రైవర్లు ఆర్థికంగా ఇబ్బంది పడొద్దనే ' ఆటో డ్రైవర్ల సేవలో' తీసుకొచ్చాం




**ఏలూరు(మనసులోమాట), అక్టోబరు4:** 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించిన సందర్భంగా ఏలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత నగరపాల సంస్థ కార్యాలయం నుంచి సభా ప్రాంగణం వరకు నిర్వహించిన ఆటో ర్యాలీలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ, జిల్లా మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బడేటి చంటి ఆటో నడపగా, పక్కన మంత్రి, నగర మేయర్ షేక్ నూర్జహాన్ కూర్చొని వేదిక వరకు వచ్చారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. సూపర్ సిక్స్‌లో భాగంగా మహిళలకు స్త్రీ శక్తి పథకం ద్వారా ఉచిత ప్రయాణం కల్పించడం ద్వారా ఆటో డ్రైవర్లు ఆర్థికంగా ఇబ్బందులు పడకూడదనే సీఎం చంద్రబాబు ఈ పథకాన్ని తీసుకొచ్చారు. ఈ పథకంలో భాగంగానే ఆటోడ్రైవర్లకు రూ.15 వేలు అందిస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమంతో డబుల్ ఇంజిన్ సర్కార్‌గా ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 10,655 మంది ఆటో డ్రైవర్లకు రూ. 16 కోట్లు ఆర్థిక సహాయం అందజేసినట్లు చెప్పారు. ఏలూరులో 1,880 మంది ఆటో డ్రైవర్లకు రూ.2.82 కోట్లు ఆర్థిక సహాయాన్ని నేరుగా వారి ఖాతాల్లో జమ చేసినట్లు పేర్కొన్నారు.

# ఖాదీ అండగా.. ఉపాధి పండగ



**ఒంగోలు,(మనసులోమాట),అక్టోబరు4:** యువతకు స్వయం ఉపాధి కల్పన దిశగా ఖాదీ గ్రామీణ పరిశ్రమల మండలి (కేవీఐబీ) చేయూతనిస్తోంది. రూ.లక్ష నుంచి అరకోటి వరకు యూనిట్ స్థాపనకు రాయితీ రుణాలందిస్తోంది. జిల్లాలో రాయితీ రుణాలను యువత సద్వినియోగం చేసుకోవడంతో పాటు పలువురికి ఉపాధి కల్పిస్తున్నారు., ఒంగోలు ఏదొకటి చేయాలనే తపన, సొంత కాళ్లపై నిలబడాలనే కాంక్ష బలంగా ఉంటే చాలు కేవీఐబీ ద్వారా రుణం అందుకుని ముందడుగు వేయవచ్చు. ఒంగోలు నగరంలోని ఓ మహిళ బొటిక్ ఏర్పాటు చేసి తాను స్వయంఉపాధి పొందడంతోపాటు పది మందికి ఉపాధి కల్పిస్తున్నారు. ఇదే మాదిరి గ్రామీణ ప్రాంతాల్లో టైలరింగ్ యూనిట్లు, వాటర్ ప్లాంట్లు, విస్తరాకుల తయారీ తదితర యూనిట్లు ఏర్పాటు చేసి రాణిస్తున్నారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన ఓ యువకుడు ఫ్లైయాష్ ఇటుకల తయారీ యూనిట్ ద్వారా పలువురికి పని కల్పిస్తున్నారు. ఏదైనా రంగంలో కాస్త అనుభవం సాధించి కేవీఐబీ రాయితీ రుణాల ద్వారా పురోగమిస్తున్నారు. ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు...: ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం (పీఎంఈజీపీ) వెబ్‌సైట్‌లో ఏ యూనిట్ స్థాపించాలనుకుంటున్నామో వాటి వివరాలు నమోదు చేయాలి. కేవీఐబీ అధికారులు అన్ని పరిశీలించి, బ్యాంకరు సమ్మతం మేరకు రాయితీ రుణాలు మంజూరు చేస్తారు. పల్లెల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఓసీ మహిళలైతే రూ.లక్షకు రూ.35 వేలు, ఇతరులకు రూ.25 వేలు ఇస్తారు. పట్టణ ప్రాంతాల్లో రూ.లక్షకు రూ.25 వేలు, ఇతరులకు రూ.15 వేలు చొప్పున రాయితీ ఇస్తారు. జిల్లాలో ఎక్కువగా రూ.2 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు తీసుకుని యూనిట్లు నడుపుతున్నవారు పెద్దసంఖ్యలో ఉన్నారు. రూ.20 లక్షలతో యూనిట్లు నడిపేవారు తక్కువ సంఖ్యలో ఉన్నారు. రూ.50 లక్షలతో చిన్నపాటి పరిశ్రమలు స్థాపించినవారు ఇద్దరు ఉన్నారు. పారదర్శకంగా మంజూరు..: రాయితీ రుణాలు లక్ష్యాన్ని మించి మంజూరు చేస్తున్నాం. చాలామంది సద్వినియోగం చేసుకుని ఎదుగుతున్నారు. రుణాలకు సంబంధించి రాయితీ సొమ్ము యూనిట్ స్థాపకుల బ్యాంకు ఖాతాలో నేరుగా జమ చేస్తాం. ఎవరైతే రుణం పొందాలనుకుంటున్నారో వారికి రుణం ఇచ్చేందుకు బ్యాంకరు ముందుకొస్తే, అన్ని సక్రమంగా ఉన్నాయో లేదో పరిశీలించి మంజూరు చేస్తాం.

# ఫిబ్రవరిలోనే ఇంటర్ పరీక్షలు



**(మనసులోమాట),అక్టోబరు4:** విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహణ ఇంటర్మీడియట్ పరీక్షలు వచ్చే ఏడాది ఫిబ్రవరిలోనే నిర్వహించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించడంతో అధికారులు సన్నద్ధమవుతున్నారు. ఈ మేరకు ఇంటర్మీడియట్ బోర్డు శుక్రవారం థియరీ, ప్రయోగ, ఒకేషనల్ కోర్సుల పరీక్షలకు సంబంధించిన షెడ్యూలును విడుదల చేసింది. సాధారణంగా మార్చి మొదటి వారంలో పరీక్షలు నిర్వహించడం ఆనవాయితీ.కాగా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పరీక్షల షెడ్యూలులో మార్పులు చేసింది. ఉన్నత విద్య, పోటీ పరీక్షలకు విద్యార్థులకు ఇబ్బందుల్లేకుండా చర్యలు చేపట్టింది. ఫిబ్రవరి 23వ తేదీ నుంచి మొదటి సంవత్సరం పరీక్షలు, 24వ తేదీ నుంచి రెండో సంవత్సరం పరీక్షలు ప్రారంభమవుతాయి. ఇవే తేదీల్లోనే ఒకేషనల్ పరీక్షలు జరగనున్నాయి. ప్రయోగ పరీక్షలు ఫిబ్రవరి 1వ తేదీ నుంచి జరగనున్నాయి. జిల్లాలో ప్రథమ సంవత్సరం 22,500 మంది, ద్వితీయ సంవత్సరం 21,500 మంది విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధమవుతున్నారు.ఒంగోలు నగరం మారిన సిలబస్‌తో తొలిసారి: ఈ ఏడాది ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం సిలబస్ మారింది. కొత్త సిలబస్‌తో మొదటి బ్యాచ్ విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారు. విద్యార్థులకు అవగాహన నిమిత్తం కొన్ని బ్లూప్రింట్ ప్రశ్నపత్రాలు అందుబాటులో ఉంచారు. దీనిపై ఆర్ఐవో ఆంజనేయులు మాట్లాడారు. పరీక్షల షెడ్యూలు వచ్చినందున సిలబస్ పూర్తిచేయడం, విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించడంపై దృష్టిసారించామన్నారు. ఈనెలాఖరు నాటికి ప్రయోగ పరీక్షల కేంద్రాల ఎంపిక జరుగుతుందన్నారు. పూర్తిస్థాయి సౌకర్యాలున్న ప్రయోగ శాలలనే కేంద్రాలుగా ఎంపిక చేస్తామని వివరించారు. మొదటి సంవత్సరం సిలబస్ మారినందున అధ్యాపకులు బోధనపై పట్టు సాధించడానికి ప్రతి శనివారం ఒక్కో సబ్జెక్టు చొప్పున శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రం ఒంగోలు నగరంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శిక్షణ తరగతులు జరుగుతున్నాయని, డిసెంబరు వరకు కొనసాగుతాయన్నారు. జిల్లాలో 250 విద్యాలయాల్లో ఇంటర్మీడియట్ కోర్సులుండగా, ప్రస్తుతం 188 విద్యాయాల్లోనే విద్యార్థులు నమోదయ్యారని తెలిపారు. ఈ ఏడాది డిసెంబరు చివరినాటికి సిలబస్‌ను పూర్తిచేసి జనవరి, ఫిబ్రవరిలో పునశ్చరణ తరగతులు నిర్వహించనున్నట్లు ఆర్ఐవో వివరించారు.

# ఆధార్ ఛార్జీల పెంపు



**(మనసులోమాట),అక్టోబరు4:** అర్ధవీడు : ప్రపంచంలోనే అతిపెద్ద బయోమెట్రిక్ డేటాబేస్ విప్లవంగా ఆధార్ గుర్తింపు పొందింది. 2010, సెప్టెంబర్ 29న మహారాష్ట్రలోని నందుర్బార్ జిల్లాకు చెందిన టెంబాలి గ్రామ మహిళకు తొలి ఆధార్‌కార్డు జారీ చేశారు. గత పదిహేనేళ్లలో 143 కోట్ల మందికి ఆధార్ కార్డులు అందజేశారు. ప్రభుత్వ పథకాలు, ఇతర ప్రయోజనాలను పొందడంలో కార్డు కీలకంగా నిలుస్తోంది. ఇప్పటి వరకు ఆధార్ సేవలపై నామ మాత్రపు ఛార్జీలతో కొనసాగిన యూఐడీఏఐ తాజాగా ఛార్జీలను పెంచింది. ఈ నెల 1వ తేదీ నుంచి 2028, సెప్టెంబరు 30వ తేదీ వరకు అమల్లో ఉంటాయని ప్రకటించింది. జిల్లా వ్యాప్తంగా 38.12 లక్షల ఆధార్ కార్డులు ఉండగా.. రోజువారీగా సుమారు 10 వేలమందికి పైగా వివిధ రకాల ఆధార్ సేవలు పొందుతున్నారు. పెంపు ఇలా.. ఏడేళ్ల నుంచి 17 ఏళ్ల పైబడినవారు ఆధార్‌లో వేలి ముద్రలను నవీకరించుకునేందుకు ఇప్పటివరకు రూ.100 వసూలు చేస్తుండగా, ఆ మొత్తాన్ని రూ.125కు పెంచింది. చిరునామా మార్చుకోడానికి రూ.50 వసూలు చేస్తుండగా ఆ ధరను రూ.75కు పెంచారు. ఇంటికి వెళ్లి నూతన ఆధార్ సేవలు అందించాలంటే గతంలో రూ.700 ఉండగా, తాజాగా అదనంగా రూ.350 చెల్లించాల్సి ఉంది. ఆధార్‌కార్డు కలర్ ప్రింటు ఏఫోర్ సైజులో ఇవ్వడానికి గతంలో రూ.20 ఉండగా, పెంచిన ధరలతో రూ.40కి చేరింది. అయిదేళ్లలోపు పిల్లలకు నూతన ఆధార్ నమోదుతో పాటు బయోమెట్రిక్ ఉచితంగా అందిచనున్నారు. జిల్లా వ్యాప్తంగా 47 గ్రామ సచివాలయాల్లోని ఆధార్ కేంద్రాల్లో పెంచిన ఛార్జీలతో ఈ నెల 1వ తేదీ నుంచి యూఐడీఏఐ సేవలు అమల్లోకి వచ్చాయి.

# చర్చిల్లో వరుస చోరీలు..




**యర్రగొండపాలెం పట్టణం(మనసులోమాట),అక్టోబరు4:** యర్రగొండపాలెంలో 9 నెలల నుంచి చర్చిలే టార్గెట్‌గా చోరీలు జరుగుతున్నాయి. బుధవారం రాత్రి వినుకొండ రోడ్డులోని పౌర సరఫరాల గోదాం ఎదురుగా పునరుద్ధాన చర్చిలో చోరీ జరిగింది. రెండు కీబోర్డులు, స్ట్రేంజర్లు, యాంప్లిఫైర్లు, కానుక పెట్టెలోని నగదు, సిలిండర్ మొత్తం సుమారు రూ.2లక్షలు విలువ కలిగిన ఉపకరణాలు దొంగిలించుకు పోయారు. దీంతో చర్చి పాస్టర్ ప్రభుదాస్ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్సై చౌడయ్య వెళ్లి పరిశీలించారు. మార్కాపురం క్లూస్ టీమ్ వచ్చి వేలి ముద్రలు సేకరించింది. కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఇదే విధంగా రెండు నెలల క్రితం కొండారెడ్డి కాలనీపై భాగంలో ఉన్న చర్చిలో చోరి జరిగి ఉపకరణాలు దొంగిలించుకు పోయినట్లు పాస్టర్ శ్రీను తెలిపారు. అంతకు ముందు పదిరోజుల కిందట తిరుమలగిరి కాలనీ మూలమలుపు వద్ద ఉన్న మెరికల్ చర్చిలో ఉపకరణాలు ఎత్తుకెళ్లారు. ఆరునెలల నెలల కిందట వినుకొండ రోడ్డు బేతేలు చర్చిలో రెండు సార్లు దొంగలు పడి పలు విలువైనవి తీసుకెళ్లారు. అప్పట్లో స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదుచేశారు. దీంతో క్రైస్తవ సోదరులే కాదు, స్థానికులు సైతం తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ఎస్సై చౌడయ్యను సంప్రదించగా చోరీల నియంత్రణకు ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు.

# జిల్లాకు 53 స్వచ్ఛ అవార్డులు




**గుంటూరు,(మనసులోమాట),అక్టోబరు4:** గుంటూరు జిల్లాకు అందిన స్వచ్ఛ ఆంధ్ర అవార్డులను కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా ప్రకటించారు. ఈ మేరకు గురువారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అవార్డుల వివరాలు వెల్లడించారు. జిల్లాకు 5 రాష్ట్ర స్థాయి, 48 జిల్లా స్థాయి అవార్డులు వచ్చాయని తెలిపారు. స్వచ్ఛ నగర, మండలాలు, గ్రామ పంచాయతీలు, పాఠశాలలు, ఆసుపత్రులు, కార్యాలయాలు, రైతు బజార్లు, బస్ స్టేషన్లు, పరిశ్రమలు మొదలైన వివిధ విభాగాల్లో పురస్కారాలకు ఎంపిక చేసినట్లు వివరించారు. జిల్లా స్థాయి పరిశీలన 1,12,833 కేంద్రాల్లో నిర్వహించామని, ఇందులో 1,317 జిల్లా స్థాయి నామినేషన్లు ఎంపిక చేశారన్నారు. రాష్ట్ర స్థాయి అవార్డుల పంపిణీ ఈ నెల 6న విజయవాడలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. స్వర్ణ ఆంధ్రా స్వచ్ఛ ఆంధ్రా ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ఇవి స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు. గుంటూరు నగరపాలక సంస్థ, మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ, స్వచ్ఛ గ్రామం విభాగంలో పొన్నూరు స్వచ్ఛ అంగన్‌వాడీ కేంద్రం, చుట్టుగుంట రైతు బజార్ రాష్ట్ర స్థాయి అవార్డులకు ఎంపిక కాగా.. జిల్లా స్థాయిలో మరో 48 అవార్డులు వివిధ విభాగాల్లో ఎంపికయ్యాయన్నారు. సమావేశంలో జేసీ అశుతోష్ శ్రీవాస్తవ, నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, డీఆర్వో ఎన్.ఎస్.కె.ఖాజావలి, డీపీవో బి.వి.నాగ సాయికుమార్ పాల్గొన్నారు.

# అమృతమూర్తీ.. వందనమమ్మ



**ఇంద్రకీలాద్రి, (మనసులోమాట),అక్టోబరు4:** ఇంద్రకీలాద్రిపై శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం సెప్టెంబరు 22 నుంచి నిర్వహిస్తున్న దసరా ఉత్సవాలు మహా పూర్ణాహుతితో గురువారం ముగిశాయి. 11 రోజుల పాటు 11 అవతారాల్లోని అమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు. యాగశాలలో వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య అర్చకులు పూజా ద్రవ్యాలు.. పట్టు చీరను హోమగుండం చుట్టూ మూడు సార్లు ప్రదక్షిణలు చేసి అగ్నిదేవుడికి సమర్పించారు. పూర్ణాహుతితో ఉత్సవాలు ముగిశాయి. వేడుకలు బాగా నిర్వహించారని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కితాబిచ్చారు. కమిషనర్ రామచంద్రమోహన్, ఈవో శీనానాయక్, స్థానాచార్య శివప్రసాదశర్మ, వైదిక కమిటీ సభ్యులు పాల్గొన్నారు. మహామండపంలో హారతి స్వీకరిస్తున్న భక్తులు ఆదాయం రూ.5.64 కోట్లువిజయవాడ వన్‌టౌన్: దసరా మహోత్సవాలు గురువారంతో ముగిశాయి. మొత్తం రూ.5,64,92,561 ఆదాయం సమకూరింది. గతేడాదితో పోలిస్తే రూ.97,26,709 తగ్గింది. ఉత్సవాలు ప్రారంభం నుంచే ఉచిత దర్శనాలపైనే అధికారులంతా దృష్టి సారించారు. తొలిరోజు సుర్శనాలు.. ఐదో రోజు నుంచి రూ.300, రూ.100 టికెట్లు రద్దు చేశారు. గతేడాది కంటే ఐదు లక్షలకు పైగా భక్తులు అధికంగా వచ్చారు. చిన్నారుల కళార్చన..సినీ నటుడు శర్వానంద్‌కు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఎంపీ కేశినేని శివనాథ్ దంపతులు తదితరులుఇంద్రకీలాద్రిపై మీడియా పాయింట్‌లో మాట్లాడుతున్న నందమూరి మోహనకృష్ణ, పక్కన మోహనరూప, రేఖారాణి తదితరులు

# తిరుపతి విమాన సర్వీసుకు విశేష స్పందన



**కోరుకొండ (మనసులోమాట),అక్టోబరు4:** ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలకు చెందిన విమాన ప్రయాణికులకు ఈ దసరా రెట్టింపు ఆనందాన్ని ఇచ్చింది. ఇప్పటివరకు హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, దిల్లీ, ముంబయి నగరాలకు విమాన సర్వీసులు ఉండేవి. ఇప్పుడు తిరుపతికి సైతం అందుబాటులోకి రావడంతో ఏడుకొండలవాడి దర్శనానికి రెక్కలు కట్టుకుని వెళ్లిపోవచ్చని సంబరపడుతున్నారు. కేవలం గంటన్నరలోనే..ఉభయ గోదావరి జిల్లావాసులు తిరుపతి వెళ్లాలంటే 8 నుంచి 10 గంటల సమయం పడుతుంది. విమానంలో కేవలం గంటన్నర వ్యవధిలో చేరిపోవచ్చు. ఈ సర్వీసు రోజూ ఉదయం 9.50 గంటలకు రాజమహేంద్రవరం నుంచి బయలుదేరి 11.20కు తిరుపతి చేరుతుంది. తిరుపతిలో ఉదయం 7.40కు బయలుదేరి 9.25 గంటలకు ఇక్కడికి వస్తుంది.రెండు రోజుల్లో 211 మంది..తిరుపతి విమాన సర్వీసుకు తొలి రెండు రోజుల్లోనే ప్రయాణికుల నుంచి విశేష స్పందన వచ్చింది. తొలిరోజు రాజమహేంద్రవరం నుంచి 66, రెండోరోజు 67 మంది చొప్పున తిరుపతికి వెళ్లారని అలయన్స్ ఎయిర్ విమానయాన సంస్థకు చెందిన రాజమహేంద్రవరం విమానాశ్రయం మేనేజరు మీసాల నరసింగ్ రావు తెలిపారు. తిరుపతి నుంచి మొదటి రోజు 38 మంది ప్రయాణికులు రాగా, రెండో రోజున 40 మంది వచ్చారు.. ప్రస్తుతం 70 సీట్లలో సగం టికెట్లు రూ.1,999లకు, మిగిలినవి రూ.4 వేలుగా అందిస్తున్నారు.ఎంతో సమయం ఆదా..రైలు లేదా బస్సులో తిరుమల వెంకన్న దర్శనానికి వెళ్లేవాడిని. గంటల తరబడి ఎదురుచూపులు, ప్రయాణంతో చాలా సమయం వృథా అయ్యేది. వృత్తిరీత్యా నాకు ఇబ్బందిగా ఉండేది. ఇప్పుడు చాలా త్వరగా వెళ్లిపోవచ్చు. అనీష్ నెహ్రూ, ప్రయాణికుడు

# మత్స్యకారుల ఆశలకు రెక్కలు



**భీమవరం, (మనసులోమాట),అక్టోబరు4:** బియ్యపుతిప్పలో ఫిష్ ల్యాండింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తే నరసాపురం, మొగల్తూరు మండలాల్లోని వేలాది మంది మత్స్యకారులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి, లబ్ధి చేకూరుతుంది. దీంతోపాటు ఇతర జిల్లాలకు చెందిన సముద్ర వేట సాగించే మత్స్యకారులకు కూడా ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. దీనిపై దృష్టి సారించాలని ఇటీవల కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లడం, ఆయన సానుకూలంగా స్పందించడంతో మత్స్యకారుల్లో ఆశలు రేకెత్తుతున్నాయి. తెదేపా హయాంలోనేమత్స్యకారుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అప్పటి తెదేపా హయాంలోనే ఫిష్ ల్యాండింగ్ కేంద్రం ఏర్పాటుకు బీజం పడింది. ఆరెకరాల స్థలం సేకరించి తొలి విడత నిధులు మంజూరు చేశారు. టెండర్లు పూర్తిచేసి స్థలాన్ని చదును చేసి మెటీరియల్ తీసుకొచ్చారు. 2018లో ఆ పనులకు మంత్రి లోకేశ్ శంకుస్థాపన చేశారు. ప్రభుత్వం మారడంతో ప్రాజెక్టు సాకారం కాలేదు. హార్బర్ అని చెప్పి..హార్బర్ నిర్మించాలని తొలుత భావించారు. కానీ గోదావరి సముద్రంలో కలిసే సంగమ ప్రాంతం కావడంతో పూడిక ఏర్పడి పెద్ద పెద్ద ఓడలు నిలిపేందుకు కష్టమవుతుందని ఫిష్ ల్యాండింగ్ సెంటర్ నిర్మాణానికి నిర్ణయించారు. కానీ వైకాపా సర్కారు ప్రజలను పక్కదోవ పట్టించి హార్బర్ నిర్మిస్తామంటూ గొప్పలు చెప్పింది. చినమైనవానిలంక వద్ద సముద్రం ఒడ్డున కార్గో పోర్టు నిర్మిస్తామని చెప్పినా అడుగు ముందుకు పడలేదు. బియ్యపుతిప్పలో ఫిష్ ల్యాండింగ్ కేంద్రం పూర్తయితే దూరాభారం తగ్గడంతోపాటు జెట్టి, చేపల వేలం పాట నిర్వహించేందుకు విశాలమైన గదులు, చేపలు ఎండబెట్టేందుకు ప్లాట్ ఫాంలు, శీతల గోదాములు, ఐస్ తయారీ పరిశ్రమలు అందుబాటులోకి వస్తాయి.

# కాల్వలో మహిళ గల్లంతు.

**ముదినేపల్లి(మనసులోమాట),అక్టోబరు4:** ఏలూరు జిల్లా ముదినేపల్లిలో శుక్రవారం తెల్లవారుజామున పోలరాజ్ కాల్వలో వీరంకి విమల(65) గల్లంతైంది. ఆమె ఆచూకీ కోసం శనివారం మధ్యాహ్నం ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందం రంగంలో దిగింది. రెండు రోజులుగా కైకలూరు అగ్నిమాపక సిబ్బంది ఆమె జాడ కోసం గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. దీంతో అమలాపురం నుంచి వచ్చిన ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందం గాలింపు చర్యలను ముమ్మరం చేసింది. కాకినాడకు చెందిన మూడో బెటాలియన్ బృందం ఎస్సై సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈ చర్యలు చేపట్టారు. ఆర్ఐ రాజశేఖర్, వీఆర్వో హనుమంతరావు, సిబ్బంది పర్యవేక్షిస్తున్నారు.

# కారవాన్‌లో పర్యాటక ప్రదేశాలు సందర్శించేలా ఏర్పాట్లు



**బాపట్ల,(మనసులోమాట),అక్టోబరు4:** జిల్లాలో పర్యాటకరంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు చేయడానికి సన్నాహాలు చేస్తోంది. కలెక్టర్ వినోద్‌కుమార్ ప్రత్యేక చొరవ తీసుకుని కారవాన్ పర్యాటకాన్ని ప్రోత్సహిస్తున్నారు. హైదరాబాద్ నుంచి జిల్లాలో బీచ్‌లకు వచ్చే పర్యాటకుల కోసం వీటిని నడపాలని నిర్ణయించారు. పడవల్లో విహారం ప్రాజెక్టు పట్టాలెక్కించటానికి ఇప్పటికే హౌస్‌బోట్ తయారు చేయిస్తున్నారు. ఇవి అందుబాటులోకి రావటం ద్వారా జిల్లాలో పర్యాటక రంగం కొత్తపుంతలు తొక్కుతుంది.

బీచ్ ఒడ్డున కూర్చొని సూర్యోదయం, సూర్యాస్తమయం, పౌర్ణమి వేళ చంద్రకాంతిలో అలల సవ్వడి దృశ్యాలు తిలకించడానికి పర్యాటకులు ఆసక్తి చూపుతుంటారు. హైదరాబాద్ నుంచి పండగ సెలవులు, వారాంతంలో వేలమంది జిల్లాలోని సూర్యలంక, రామాపురం బీచ్‌లకు వస్తున్నారు. ఈ క్రమంలోనే పర్యాటకశాఖ, అటవీశాఖ, ప్రైవేటు రిసార్టులు కిటకిటలాడుతున్నాయి. కాటేజీలను నెల ముందుగానే బుక్ చేసుకుంటున్నారు. బీచ్ ఒడ్డున కాటేజీలు లభించటం లేదు. వసతిపరంగా కొంత ఇబ్బంది ఉంది. కారవాన్ లోపల పరిశీలిస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్ జిల్లాలో పర్యాటకరంగాన్ని అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో కారవాన్ టూరిజాన్ని ప్రవేశపెట్టారు. ప్రైవేటు సంస్థల ద్వారా పర్యాటక శాఖ ఆ వాహనాలను పర్యాటకులకు అందుబాటులోకి తెస్తోంది. లగ్జరీ సౌకర్యాలతో కూడిన వాహనాన్ని శుక్రవారం రప్పించి కలెక్టర్ పరిశీలించారు. దీనిని నడుపుతున్న ప్రైవేటు సంస్థ ప్రతినిధికి ఆయన పలు సూచనలు చేశారు. మూడు కుటుంబాలు సెలవుల్లో భాగ్యనగరం నుంచి జిల్లాలో బీచ్‌లకు వచ్చి గడిపి వెళ్లటానికి కార్లలో రవాణా, వసతి, కాటేజీల అద్దెకు రూ.60 వేల నుంచి రూ.70 వేల వరకు ఖర్చవుతోంది. కారవాన్ ద్వారా రూ.40 వేల నుంచి రూ.50 వేలలోపు ప్యాకేజీతో జిల్లాలో ప్రముఖ బీచ్‌లు సూర్యలంక, రామాపురం, వాడరేవు, బాపట్ల భావనారాయణ స్వామి, మోటుపల్లి వీరభద్రస్వామి ఆలయాలు, చీరాల చేనేత ఉత్పత్తుల తయారీ, వేటపాలెం జీడిపప్పు ప్రాసెసింగ్ కేంద్రాల సందర్శన వంటివి ఏర్పాటు చేస్తున్నారు. కారవాన్‌లో 12 నుంచి 14 మంది ఉండటానికి వసతులు ఉన్నాయి. బీచ్ ఒడ్డున ఆపి ఉంచి వీటి లోపల కూర్చునే రాత్రులు బీచ్ అందాలు తిలకించటానికి అవకాశం కల్పించనున్నారు. భోజన వసతి కోసం చెఫ్, ప్రసిద్ధ ప్రాంతాల ప్రాధాన్యం వివరించడానికి గైడ్‌ను అందుబాటులో ఉంచుతున్నారు. పర్యాటకులు ఎక్కడ కావాలంటే అక్కడ వాహనాన్ని ఆపి విశ్రాంతి తీసుకునే వెసులుబాటు ఉంది. కాటేజీలు ఖాళీ లేకపోయినా వసతి పరంగా ఎలాంటి సమస్య రాదు. దీనిపై కలెక్టర్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ హైదరాబాద్ నుంచి జిల్లాకు వచ్చే పర్యాటకులకు విశిష్ట అనుభవాన్ని, ఉత్తమ అనుభూతిని తక్కువ ఖర్చుతో అందించేలా కారవాన్ టూరిజాన్ని అందుబాటులోకి తెస్తున్నామన్నారు. సూర్యలంక బీచ్ వద్ద ప్రత్యేక బస్సును శని, ఆదివారాలు ప్రదర్శనగా

# శాశ్వత భూ హక్కు భూ రక్ష పథకం




**భీమవరం (మనసులోమాట),అక్టోబరు4:** వైకాపా ప్రభుత్వం శాశ్వత భూ హక్కు- భూ రక్ష పథకం పేరిట ఆర్భాటంగా చేపట్టిన రీ సర్వేతో సమస్యలు పరిష్కారానికి నోచుకోకపోగా.. తప్పులు కుప్పలుగా దొర్లాయి. ఈ లోపాలను సరిదిద్ది రైతులకు న్యాయం చేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇప్పటికే రెండు దశల్లో ప్రక్రియ పూర్తి కాగా.. తాజాగా మూడో విడత రీ సర్వే ప్రారంభించింది.తాడేపల్లిగూడెం పట్టణం, భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఉభయ జిల్లాల్లో మూడో విడత భూముల రీ సర్వేకి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ మేరకు రెవెన్యూ యంత్రాంగం పశ్చిమ గోదావరి జిల్లాలోని 16 మండలాల్లో 22 గ్రామాలను ఎంపిక చేసినట్లు కలెక్టర్ నాగరాణి తెలిపారు. నీ మొదటి, రెండో విడతలో చిన్న గ్రామాలకు ప్రాధాన్యమివ్వగా.. మూడో విడతలో పెద్ద గ్రామాలను ప్రభుత్వం ఎంపిక చేసింది. ఏలూరు జిల్లాలో 103, పశ్చిమలో 124 బృందాలను నియమించింది. ఒక్కో బృందంలో ఇద్దరు గ్రామ సర్వేయర్లు, ఒక వీఆర్వో ఉంటారు. క్షేత్ర స్థాయిలో డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే, మండల సర్వేయర్లు, రీ సర్వే ఉప తహసీల్దార్లు నిరంతరం పర్యవేక్షిస్తుంటారు. 175 రోజుల్లో ప్రక్రియ పూర్తి చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. భూమి ఉన్న రైతు పేరు, గ్రామం, మండలం, జిల్లా, సర్వే నంబరు, విస్తీర్ణం, ఖాతా సమాచారం నమోదు తప్పనిసరి. రైతులను పొలాల వద్దకు పిలిచి గ్రౌండ్ ట్రూథింగ్ చేపట్టాలి. ఈ ప్రక్రియ పూర్తయ్యాక దస్త్రాలు తయారు చేయాలి.

# బ్రహ్మోత్సవాలకు విజయవంతం



**తిరుమల, (మనసులోమాట), అక్టోబరు 4:** శ్రీవారి బ్రహ్మోత్సవాలు విజయవంతంగా నిర్వహించామని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాలు సమన్వయంతో సేవలందించినట్లు తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడుచెప్పారు. ఏర్పాట్లపైఏపీసీఎం చంద్రబాబునాయుడు, సౌకర్యాలపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేసినట్లు చెప్పారు. అన్నమయ్య భవనంలో గురువారం ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ కలిసి పలు వివరాలు వెల్లడించారు. సమావేశంలో తితిదే సీవీఎస్వో మురళీకృష్ణ, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ, సదాశివరావు, జానకిదేవి, జి.భానుప్రకాష్ రెడ్డి, శాంతారామ్, నరేష్ అధికారులు పాల్గొన్నారు. వివరాలు ఇలా..బ్రహ్మోత్సవాల్లో 8 రోజుల్లో దర్శించుకున్న భక్తులు: 5.08 లక్షల మంది హుండీ ఆదాయం: రూ.25.12 కోట్లు అన్నప్రసాదాలు: 26 లక్షల మందికి లడ్డూల విక్రయం: 28 లక్షలుఆర్టీసీ సేవలుట్రిప్పులు: తిరుపతి నుంచి తిరుమలకు: 14,459 ప్రయాణికులు: 4.40 లక్షల మందితిరుమల నుంచి తిరుపతికి: 14,765 ప్రయాణికులు: 5.22 లక్షల మందికళా బృందాలు: 298 కళాకారులు: 6976 మంది రాష్ట్రాలు: 28పుష్పాలు: 60 టన్నులు శ్రీవారి సేవకులు: 4 వేల మంది మొత్తం రాష్ట్రాలు: 7 పోలీసులు: 4 వేల మంది తితిదే విజిలెన్స్: 1800 మంది వైద్యసేవల కోసం 50 మంది వైద్యులు, 60 మంది పారామెడికల్ సిబ్బందిని, 14 అంబులెన్స్‌లు ఉపయోగించామన్నారు. ఆరోగ్యశాఖ సిబ్బంది: 2800 మంది

# నకిలీ మద్యం తయారీ ముఠా గుట్టురట్టు



**అన్నమయ్య జిల్లా (మనసులో మాట), అక్టోబరు 4:** ములకల చెరువులో నకిలీ మద్యం తయారు చేస్తున్న ముఠాను పోలీసులు గుర్తించారు. ఈ క్రమంలోనే దాడులు నిర్వహించి.. రూ.1.75 కోట్ల విలువైన నకిలీ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. కడప ప్రొహిబిషన్, ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్?రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. విజయవాడకు చెందిన జనార్దన్?రావు, అతని అనుచరుడు రాజు కలిసి ములకలచెరువు కనుగొండ ఆర్చి ప్రాంతంలో ఓ ఇంటిని అద్దెకు తీసుకుని నకిలీ మద్యం తయారు చేస్తున్నారు. పలు ప్రభుత్వ మద్యం దుకాణాలు సహా.. తంబళ్లపల్లె నియోజకవర్గంలోని ప్రాంతాలకు సరఫరా చేస్తున్నారు. ప్రభుత్వ ధర కంటే తక్కువకే ఇస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. పెద్దతిప్ప సముద్రం మండలంలో ఇటీవల జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా నకిలీ మద్యం తరలిస్తున్న వాహనాన్ని అడ్డుకున్నారు. సీసాల మీద ఉన్న లేబుళ్లను స్కాన్ చేయడంతో.. అక్రమ మద్యం తయారీ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. అధికారులు గత నాలుగు రోజులుగా నిఘా ఉంచి దాడులు నిర్వహించారు. 15 వేల నకిలీ మద్యం సీసాలు, 1,050 లీటర్ల స్పిరిట్ క్యాన్లు, 1,500 లీటర్ల బ్లెండ్(తయారైన నకిలీ మద్యం), 10 వేల ఖాళీ మద్యం బాటిళ్లు, మూతలు, స్టిక్కర్లు, తయారీ పరికరాలు, ఇతర సామగ్రితోపాటు సరఫరాకు వినియోగిస్తున్న వాహనాన్ని సీజ్ చేశారు. తమిళనాడులోని కృష్ణగిరికి చెందిన మరిమారన్, తిరుపత్తూరుకు చెందిన సురేశ్, సూర్య, ఆనందన్, ఒడిశా బ్రహ్మపుర్‌కు చెందిన ఆనంద్ దాస్, మిథున్, విశాఖపట్నానికి చెందిన సయ్యద్ అలీ, వాహన డ్రైవర్ బాలరాజును అదుపులోకి తీసుకున్నారు. నకిలీ మద్యం కలిగి ఉన్న బెల్ట్ షాపు నిర్వాహకుడు, రంగసముద్రానికి చెందిన నాగరాజు, పెద్దతిప్ప సముద్రంలోని మద్యం దుకాణ నిర్వాహకుడు కట్టా సురేంద్రనాయుడును అరెస్టు చేశారు. జనార్దన్‌రావు, రాజు, ములకల చెరువులోని రాక్? స్టార్ మద్యం దుకాణ నిర్వాహకుడు రాజేశ్ తదితరులపైనా కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు

# సిరుల పంటేనోయి పచ్చి బొప్పాయి



**రైల్వేకోడూరు, (మనసులో మాట), అక్టోబరు 4:** పండించే రైతులకు బహుళార్థ ప్రయోజనాలను చేకూర్చిపెట్టే ఏకైక ఉద్యాన పంట బొప్పాయి. ఈ పంటకు ఉమ్మడి కడప జిల్లాలో రైల్వేకోడూరు ప్రిసిద్ధి. ఇక్కడ ఏటా సుమారు మూడు వేల ఎకరాలకు పైగా బొప్పాయి సాగవుతోంది. ప్రధాన ఉద్యాన పంటల్లో బొప్పాయిది అగ్రస్థానం. కేవలం ఫలాలు మాత్రమేగాక పాలు, పత్రాలతో పాటు పంట చివరిదశలో లభించే కాయలు కూడా ఇక్కడి రైతులు, వ్యాపారులకు కోట్లు కురిపిస్తుంటాయి.

పంట కాలం.. కాసుల వర్షం : బొప్పాయి తొమ్మిది నెలల పంట కాలంలో ఆరు నెలలకు రెండు విడతల కోతలు జరుగుతాయి. తొలిదశల్లో మేలైన ఫలాలు అందడంతో అవి మహారాష్ట్ర, దిల్లీ, బెంగళూరు వంటి ఇతర రాష్ట్రాలకు ఎగుమతవుతాయి. ఆరు నెలల తరువాత చివరి కాత ఉంటుంది. ఇవి పక్వం దశకు చేరవు. కాయల పరిమాణం తగ్గిపోయి చిన్నవిగా ఉంటాయి. వాటిని బొప్పాయి పాలు సేకరించడానికి ఆ తరువాత చిప్స్ తయారీకి రైతులు అమ్మేస్తుంటారు. ఎకరాకు రూ.2 వేలు చెల్లించి రైతుల వద్ద వ్యాపారులు ఈ కాయలను కొనుగోలు చేస్తారు. వాటిని పీలింగ్ పరిశ్రమల వద్దకు తీసుకు వచ్చి యంత్రాల ద్వారా పైనున్న తొక్కను ఒలిచి, ముక్కలుగాచేసి ఉప్పు కలిపిన నీటిలో వారం నుంచి నెలరోజుల వరకు నానబెడతారు. దీనివల్ల కాయలు చెడిపోకుండా నిల్వ ఉంటాయి. అలా నిల్వచేసిన ఒప్పులను మరో యంత్రం ద్వారా చిన్నచిన్న ముక్కలుగా తరుగుతారు. వాటిని మంచినీటిలో శుభ్రంచేసి కడప, తిరుపతి వంటి పట్టణాలతోపాటు బెంగుళూరు, నాగపూర్, విజయవాడ, తెనాలి, కోల్‌కతా, కోయంబత్తూరు, మహారాష్ట్ర ప్రాంతాలకు ఎగుమతి చేస్తారు. విస్తరిస్తున్న పరిశ్రమలు, వ్యాపారం : జిల్లాలోకెల్లా ఈ పీలింగ్ పరిశ్రమలు రైల్వేకోడూరులోనే అధికంగా ఉన్నాయి. నాలుగేళ్ల క్రితం వరకు ఎనిమిది పరిశ్రమలుండగా ఇప్పుడు వాటి సంఖ్య 20కి చేరుతోంది. ఆరునెలల పాటు కొనసాగే ఈ వ్యాపారంలో సుమారు రూ.పది కోట్ల వ్యాపారం జరుగుతోంది. పీలింగ్ చేసిన బొప్పాయి టన్నుకు రూ.5 నుంచి రూ.8 వేల వరకు పలుకుతుంది. ఇక్కడ కిలో రూ.5 పలికే బొప్పాయి ఒప్పులు చిప్స్, టూటీఫ్రూటీగా మారినప్పుడు

# ఉచితంగా జొన్నలు, రాగులు బొక్కేస్తున్నారు



**అనంతపురం (మనసులో మాట), అక్టోబరు 4:** రాష్ట్ర ప్రభుత్వం చౌక దుకాణాల ద్వారా జొన్నలు, రాగులు పంపిణీ చేస్తోంది. వాటిని లబ్ధిదారుకు పంపిణీ చేయాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో కొందరు డీలర్లు... వ్యాపారులకు అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు. జిల్లాలో 1,645 చౌక దుకాణాల పరిధిలో 6,57,828 కార్డులు ఉన్నాయి. కార్డుకు జొన్నలు మూడు కిలోలు, రాగులు కిలోల చొప్పున పంపిణీ చేయాలి. జిల్లాకు సంబంధించి నెలకు జొన్నలు 19,73,484 కిలోలు, రాగులు 6,57,828 కిలోలు కేటాయిస్తున్నారు. బియ్యం బదులు ఉచితంగా జొన్నలు, రాగులు తీసుకోవచ్చని కొందరు డీలర్లు చెప్పడం లేదు. దీనిపై కార్డుదారులకు సైతం అవగాహన లేకపోవడంతో దందా చేస్తున్నారు. జొన్నలు, రాగులు ఇస్తున్నట్లు వేలిముద్రలు తీసుకుని బియ్యం ఇచ్చి పంపుతున్నారు. మిగుల్చుకున్న వాటిని అమ్మేసుకుంటున్నారు. 70 శాతం మేరకు..జొన్నలు, రాగులు అక్రమంగా తరలిస్తున్నా పట్టుకోలేని పరిస్థితి. కారణం రైతులు పండించనవి అని చూపుతుండటం గమనార్హం. ప్రతి నెలా 70 శాతం జొన్నలు, రాగులు వ్యాపారులకు అమ్మేసుకుంటున్నారు. ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో జొన్నలు క్వింటాలు రూ.3,400 నుంచి 3,600 రాగులు రూ.4,500 వరకు 4,700 వరకు ధర పలుకుతున్నాయి. చీటీ ఇవ్వకుండా...కొత్త రేషన్‌కార్డులు వచ్చిన తర్వాత లబ్ధిదారులు వేలిముద్ర వేయగానే ఈ–పోస్ యంత్రంలో కుటుంబ సభ్యుల వివరాలు ప్రత్యక్షమవుతాయి. ఏయే సరకులు.. ఎన్నెన్ని కిలోలు అన్నది అందులో నమోదు చేసిన తర్వాత డీలర్లు తూకం వేసి ఇవ్వాలి. అనంతరం ఈ–పోస్ యంత్రంలో సరకుల చీటీ బయటకు వస్తుంది. దుకాణం నంబరు, కార్డుదారుడి పేరు, తీసుకున్న సమయం తదితరల వివరాలన్నీ ఉంటాయి. కాగా కొందరు డీలర్లు చీటీనే ఇవ్వడం లేదు. సరకులు ఇవ్వాల్సిందే.. వెంకటేశ్వర్లు, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి

బియ్యం వద్దంటే ఉచితంగా జొన్నలు, రాగులు పంపిణీ చేయాలి. ప్రతి నెలా విధిగా అందజేయాల్సిందే. ప్రభుత్వం కేటాయించే సరకులు ఇవ్వాల్సిందే. సరకులు పక్కదారి పట్టిస్తున్న తీరుపై ఫిర్యాదు చేస్తే బాధ్యులపై చర్యలు తీసుకుంటాం.

## అసభ్యకర సందేశాలపై పోలీసు నిఘా



**రాయచోటి, (మనసులో మాట), అక్టోబరు 4:** సామాజిక మాధ్యమాల్లో భావ ప్రకటన స్వేచ్ఛ శృతి మించుతోంది. వ్యక్తులు, రాజకీయ నాయకులు, ప్రభుత్వాలను లక్ష్యంగా చేసుకొని దురుద్దేశంతో పెట్టే అసభ్యకర సందేశాలను నిలువరించేందుకు పోలీసుశాఖ గట్టి చర్యలు చేపట్టింది. వీటిపై అందుతున్న ఫిర్యాదులను స్వీకరిస్తూ చర్యలకు ఉపక్రమిస్తున్నారు. అసభ్యకర, కించపరిచేలా ఉండే పోస్టులను ఇతర గ్రూప్‌లకు షేర్ చేసినా కేసుల రూపంలో మెడకు చుట్టుకునే అవకాశం ఉంది. జిల్లాలో ఈ ఏడాది 57 కేసులు నమోదు కాగా గత అయిదేళ్ల కాలంలో సుమారు 185 కేసులువరకు నమోదయ్యాయి. ఫిర్యాదుచే యొచ్చిలా..డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యూ.సైబర్‌క్రైమ్.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయవచ్చు. వాటిని అధికారులు పరిశీలించి కేసులు నమోదు చేస్తారు. ఆయా పోలీసు స్టేషన్లకు నేరుగా వచ్చి కూడా ఫిర్యాదు చేయవచ్చు. అనుచిత వ్యాఖ్యలు, ధూషణలతో వ్యక్తిత్వ హననానికి ఎవరైనా పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి హెచ్చరికలు జారీ చేశారు. జిల్లాలో పరిస్థితి ఇలా... సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లపై పెట్టిన అసభ్యకర పోస్టులపై రాయచోటి, సంబేపల్లె, లక్కిరెడ్డిపల్లె, చిన్నమండెం పోలీసు స్టేషన్లలో ఫిర్యాదుల ఆధారంగా కేసులు నమోదయ్యాయి. రాజంపేటకు చెందిన ఓ నేతపై సామాజిక కేసులు నమోదు చేయగా సంబంధిత వ్యక్తులను ఇటీవల అదుపులోకి తీసుకొని విచారించారు. పోస్టులు పెట్టే వారే కాకుండా వారిని వెనకుండి ప్రోత్సహించే వారు, వాట్సప్ గ్రూప్ అడ్మిన్లను పోలీసు వర్గాలు గుర్తిస్తున్నాయి. సామాన్య వ్యక్తులైతే క్షణాల్లోనే పట్టేసి వారికి నోటీసులిస్తున్నారు.

# మేయర్ పదవికి కార్పొరేటర్ల పోటాపోటీ



**కడప (మనసులో మాట), అక్టోబరు 4:** నిబంధనల ప్రకారం కడప నగర పాలక సంస్థ పాలకవర్గ పదవీ కాలం 2026 మార్చి 17 వరకు ఉన్నప్పటికీ మేయర్ పీఠం నుంచి సురేష్‌బాబు తొలగింపునకు గురయ్యారు. అనంతరం డిప్యూటీ మేయర్ ముంతాజ్‌బేగంకు తాత్కాలికంగా ఆ బాధ్యతలు అప్పగించారు. ఆమె ఓసీ సామాజిక వర్గానికి చెందినవారు కావడం.. కడప మేయర్ స్థానం బీసీ రిజర్వ్‌డ్ అయినందున మేయర్ పదవికి తిరిగి ఎన్నికలు నిర్వహించే అంశాన్ని అధికారులు పరిశీలిస్తున్నారు. కార్పొరేషన్‌లో మొత్తం 50 మంది కార్పొరేటర్లుండగా ఇద్దరు మృతిచెందారు. మిగిలిన 48 మందిలో ఒకరు తెదేపా, మరో ఎనిమిది మంది వైకాపా నుంచి ఆ పార్టీలో చేరారు. దీంతో కార్పొరేషన్‌లో వైకాపా బలం మాజీ మేయర్ సురేష్‌బాబుతో సహా 39 మందిగా ఉంది. ఈ సమీకరణాల నేపథ్యంలో కుర్చీ కోసం ఆ పార్టీ కార్పొరేటర్ల మధ్య ఇప్పుడు పోటీ నెలకొంది.నాకంటే కాదు నాకు నగర పాలక సంస్థ మూడు పాలకవర్గాల్లో ప్రాతినిధ్యం వహించిన ఒక సీనియర్ కార్పొరేటర్ మేయర్ పీఠం కోసం తీవ్రంగా పోటీ పడుతున్నారు. వైకాపాలోని ముగ్గురు అగ్రనాయకుల్లో ఒకరు ఆయనకు అభయం ి నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న దంపతుల జంట కూడా ప్రయత్నాలు మొదలుపెట్టారు. చిన్నచౌకు నుంచి ఒక మహిళా కార్పొరేటర్ తరఫున ఆమె సమీప బంధువు అగ్రనాయకుల్ని ఆశీస్సులు కోరారు.

## పునుగు పిల్లుల స్వేదమంటే దేవదేవుడికి ఎంతో ఇష్టం



**తిరుపతి (జీవకోన), (మనసులో మాట), అక్టోబరు 4:** శ్రీవారికి ప్రతి శుక్రవారం అభిషేకంతో పాటు ఏడాదికోసారి పునుగు గిన్నె, కస్తూరి గిన్నె పేరుతో నిర్వహించే అభిషేక సేవలోనూ పునుగు తైలాన్ని వినియోగిస్తారు. ఈ తైలం కోసం పునుగు పిల్లులను తితిదే ప్రత్యేకంగా తిరుపతి శ్రీవేంకటేశ్వర జంతు ప్రదర్శనశాలలో పెంచుతోంది. తీసే విధానం.. పునుగు పిల్లులకు పెరినియల్ గ్రంథులు ఉంటాయి. అవి నిత్యం చెమటలాంటి ద్రవం విసర్జిస్తాయి. ఆ సమయంలో రాళ్లకు, చెట్లకు శరీరాన్ని రాపిడి చేస్తాయి. వాటికి అంటుకున్న ద్రవం కొంత సమయం తరువాత గట్టిపడి జిగురుగా మారుతుంది. అదే పునుగు తైలం. ఎస్వీ జూపార్కులో ప్రతి గురువారం తితిదే అధికారులు సేకరించి, శుక్రవారం స్వామివారికి అభిషేకానికి ఉపయోగిస్తారు. వీటి పర్యవేక్షణకు ఇద్దరు జూ వైద్యులను నియమించారు.

## పించ జలాశయంలో భారీగా వరద ప్రవాహం

**సుండుపల్లి: (మనసులో మాట), అక్టోబరు 4:** భారీ వర్షాల నేపథ్యంలో అన్నమయ్య జిల్లా పింఛ ప్రాజెక్టు నిండింది. ఎగువ ప్రాంతాల నుంచి వరద పోటెత్తడంతో జలాశయంలోకి 6,812 క్యూసెక్కుల నీరు వచ్చి చేరింది. దీంతో 6,412 క్యూసెక్కుల నీటిని గేట్ల ద్వారా దిగువకు విడుదల చేస్తున్నట్లు జలాశయ ఏఈ నాగేంద్రనాయక్ తెలిపారు. జలాశయ నదీ పరివాహక ప్రాంతం పీలేరు సమీపంలో శనివారం ఉదయం భారీ వర్షం కురవడంతో సాయంత్రం జలాశయంలో వరద ప్రవాహం పెరిగింది.

# తితిదే డయల్ యువర్ ఈవోలో భక్తుల ఫిర్యాదు



**తిరుమల (మనసులో మాట), అక్టోబరు 4:** దర్శనం ఇప్పిస్తామని మోసాలు.. సిబ్బంది తీరుపై అసంతృప్తి కార్యక్రమంలో మాట్లాడుతున్న తితిదే ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, చిత్రంలో అధికారులు శ్రీవారి ఆలయం లోపల వెండి వాకిలి నుంచి బంగారు వాకిలి వరకు భక్తుల తోపులాట ఎక్కువగా ఉంది, అక్కడ విధుల్లో ఉన్నవారు అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని తిరుపూర్‌కు చెందిన నాగేశ్వరరావు తితిదే ఈవో అనిల్‌కుమార్ సింఘాల్‌కు ఫిర్యాదు చేశారు. శుక్రవారం స్థానిక అన్నమయ్య భవనంలో తితిదే డయల్ యువర్ ఈవో కార్యక్రమం జరిగింది. 23 మంది భక్తులు వివిధ సమస్యలను ఈవో దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఈవో స్పందిస్తూ వెండి వాకిలి నుంచి బంగారు వాకిలి వరకు భక్తులతో ఎలా ప్రవర్తించాలనే దానిపై శ్రీవారి సేవకులు, సిబ్బందికి శిక్షణ ఇస్తున్నాం. క్యూలైన్‌లు సాఫీగా ఉండేలా చర్యలు చేపడతామన్నారు. రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు నెలలో ఒక్కరోజు ప్రత్యేకంగా విడుదల చేయాలని కడపకు చెందిన శ్రీనివాస్, వయోవృద్ధులు, దివ్యాంగులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ప్రతినెలా, 15 రోజులకు ఒకసారి టోకెన్లు జారీ చేయాలని, మూడు నెలలకు ముందు బుక్ చేసుకుంటే వారి అనారోగ్య కారణాలతో రాలేక పోతున్నారని హైదరాబాద్‌కు చెందిన అలేఖ్య, అరుంధతి, సుబ్బలక్ష్మి తెలిపారు. ఈవో స్పందిస్తూ ఎక్కువ మంది భక్తులకు మేలు చేయాలనేదే ముఖ్య ఉద్దేశమని, మీరు సూచించిన అంశాన్ని పరిశీలిస్తామన్నారు. అంగప్రదక్షిణ టోకెన్లు ఆన్‌లైన్‌లో ప్రతినెలా ఇవ్వాలని, ఒకసారి పొందితే ఆరు నెలల వరకు పొందేందుకు అవకాశం లేదని ఖమ్మంకు చెందిన హరికృష్ణ, హైదరాబాద్‌కు చెందిన మాధురి వివరించారు. ఈవో మాట్లాడుతూ చాలా మంది భక్తులు అంగప్రదక్షిణ టికెట్ల జారీపై తనను సంప్రదించారని, తితిదే ధర్మకర్తల మండలిలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

శ్రీవారి దర్శనం ఇప్పిస్తామని కొందరు దళారులు, తితిదే ఉద్యోగులు నగదు తీసుకుని దర్శనం ఇప్పించకపోగా.. తిరిగి నగదు ఇవ్వలేదని తిరుపతికి చెందిన హరిప్రసాద్ ఫిర్యాదు

# ఆర్‌అండ్‌బీ అధికారుల తీరుపై విమర్శలు



**నంద్యాల (మనసులో మాట), అక్టోబరు 4:** బొమ్మలసత్రం–నూనెపల్లె రహదారి ఒక రహదారి నిర్మించాలంటే పక్కా ప్రణాళికలు అవసరం. ఎక్కడ.. ఎంతమేర విస్తరించాలి.. ఎంత నిధులు అవసరం.. సర్వే విధానంపై దృష్టి పెట్టాలి. కానీ ఇవేమీ లేకుండా ఆర్‌అండ్‌బీ అధికారులు గుడ్డిగా పనులు చేపట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. జిల్లా కేంద్రంలో బొమ్మలసత్రంలో ఇప్పటికే ఆర్వోబీ ఉంది. నూనెపల్లెలో మరో ఆర్వోబీ ఉంది. ప్రస్తుతం ఈ రెండింటి మధ్యన మూలసాగరం వద్ద మరో ఆర్వోబీ నిర్మాణానికి ఆమోదం లభించింది. ఇదే మార్గంలో నాలుగు వరుసల రహదారిగా అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరవడం గమనార్హం. మూడు ఆర్వోబీలు పోగా ఈ మార్గంలో కేవలం 1.50 కి.మీల పొడవునా మాత్రమే నాలుగు వరుసల రహదారిని నిర్మించాల్సి ఉంది. కానీ రూ.13 కోట్లతో ప్రతిపాదనలు చేయడం గమనార్హం. ఆర్‌అండ్‌బీ అధికారుల తీరుపై పెద్దఎత్తున విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అవసరం లేకున్నా..గత వైకాపా ప్రభుత్వంలో నాలుగు వరుసల రహదారిని నిర్మించేందుకు నిధులు మంజూరైనా ఆక్రమణలు తొలగించకపోవడంతో పనులు ముందుకు సాగలేదు. ఇటీవలే తిరిగి పనులు ప్రారంభించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలోనే మూలసాగరం ఆర్వోబీ మంజూరైంది. రహదారి, ఆర్వోబీ రెండూ.. బొగ్గులైన్, గాంధీనగర్ ప్రాంతాల్లో 300 మీటర్ల పొడవునా జరగనున్నాయి. వంతెన నిర్మాణ పనులు పైన జరిగే సమయంలో కింద నాలుగు వరుసల రహదారి అవసరం లేదు. కానీ ఈ పనులు పునఃప్రారంభించేలా ఆర్‌అండ్‌బీ అధికారులు ప్రయత్నిస్తుండటం గమనార్హం. ఒకే మార్గంలో ఆర్వోబీ, నాలుగు వరుసల బాటకర్నూలు–చిత్తూరు 40వ నంబరు ఎన్‌హెచ్ పరిధిలో నంద్యాలలోని బొమ్మలసత్రం–నూనెపల్లె రహదారిని నాలుగు వరుసలుగా మార్చేందుకు రూ.13 కోట్లు మంజూరయ్యాయి. ఎండీఆర్ కింద మంజూరైన ఈ పనులను గతంలోనే గుత్తేదారుడు ప్రారంభించి రూ.2.60 కోట్లు ఖర్చు చేశారు. బొగ్గులైన్ ప్రాంతంలో ఆక్రమణలు తొలగించకపోవడంతో గత ప్రభుత్వ హయాంలోనే పనులు ఆగిపోయాయి. నంద్యాల రైల్వేస్టేషన్ సమీపంలోని మూలసాగరం రైల్వే గేటు వద్ద నిత్యం ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతుండటంతో ఇక్కడ ఆర్వోబీ (రైల్వే ఓవర్ బ్రిడ్జి) నిర్మించాలని రైల్వే శాఖ నిర్ణయించింది. ఆర్వోబీని 'టీ' ఆకారంలో నిర్మించాలని గతంలోనే ప్రతిపాదనలు రూపొందించారు. దీనికి రూ.40 కోట్లు ఖర్చు చేయనున్నారు. మూలసాగరం, గాంధీనగర్, బొగ్గులైన్ మీదుగా వంతెన నిర్మాణం సాగనుంది. పై రెండు నిర్మాణాలు జరిగేవి నంద్యాల పట్టణంలోని బొగ్గులైన్ మీదుగానే.. బొమ్మలసత్రం నుంచి నూనెపల్లె వరకు నాలుగు వరుసల రహదారి నిర్మాణం జరుగుతుంది. బొగ్గులైన్, గాంధీనగర్ ప్రాంతాల్లో పనులు చేపట్టనున్నారు. ఈ ప్రాంతాల మీదుగానే ఉపరితల రైల్వే వంతెన ఏర్పాటుచేయనున్నారు. వంతెన నిర్మించనున్న ప్రాంతంలోనే నాలుగు వరుసల మార్గం నిర్మించేలా ప్రయత్నాలు జరుగుతుండటంపై విమర్శలు వినిపిస్తున్నాయి. కాగా వంతెనను, నాలుగు వరుసల రహదారిని నిర్మించేది ఆర్‌అండ్‌బీ శాఖనే కావడం గమనార్హం.

# వైద్య విద్యార్థిని ఆత్మహత్య

**నెల్లూరు (మనసులో మాట), అక్టోబరు 4:** వైద్య విద్యార్థిని ఉర్దేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన నెల్లూరులోని జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాల మహిళా హాస్టల్‌లో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. నంద్యాల జిల్లా బండి ఆత్మకూరు మండలం సంతజూటూరుకు చెందిన కె.సంజీవ రాయుడు, కె.లక్ష్మీదేవి దంపతుల కుమార్తె గీతాంజలి(21). విద్యార్థిని నెల్లూరు ఏసీఎస్ఆర్ ప్రభుత్వ వైద్య కళాశాలలో మొదటి సంవత్సరం మెడిసిన్ చదువుతూ కళాశాల హాస్టల్‌లో ఉంటున్నారు. ఇటీవలే ఆమెకు థియరీ పరీక్షలు పూర్తయ్యాయి. దసరా పండగ సెలవుల నేపథ్యంలో గతనెల 28న స్నేహితురాలు సాయిశ్రీతో కలిసి తిరుపతిలోని ఆమె ఇంటికి వెళ్లారు. 30న అక్కడి నుంచి బయల్దేరి ఈ నెల ఒకటో తేదీన స్వగ్రామానికి వెళ్లారు. తల్లిదండ్రులతో గడిపి ప్రాక్టికల్స్ ఉన్నాయని గురువారం తిరిగి హాస్టల్‌కు వచ్చారు. గురువారం రాత్రంతా చదివారు. శుక్రవారం ఉదయం సహచర విద్యార్థిని హిమనందిని త్వరగా పరీక్షకు వెళ్లింది. ఏం జరిగిందో ఏమో తెలియదుగానీ గీతాంజలి తన గదికి తలుపు గడియ వేసుకుని చున్నీతో ఫ్యానుతో ఉర్దేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. విద్యార్థిని పరీక్షకు వెళ్లకపోవడంతో వసతి గృహ, అధ్యాపక సిబ్బంది ఆమె గది వద్దకు వెళ్లి తలుపులు తట్టగా లోపల నుంచి ఎలాంటి అలికిడి లేదు. దీంతో వారు తలుపును బలంగా నెట్టడంతో తెరచుకుంది. గీతాంజలి ఉరికి వేలాడుతూ ఉంది. పరీక్షించగా అప్పటికే మృతి చెందింది. వారు దర్గామిట్ట పోలీసులకు, బాధిత కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఇన్‌స్పెక్టర్ ఎం.రోశయ్య సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. విగత జీవిగా పడి ఉన్న గీతాంజలిని చూసి కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. తన కుమార్తె ఆత్మహత్యపై విచారణ జరపాలని తండ్రి సంజీవరాయుడు దర్గామిట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతదేహాన్ని జిల్లా ప్రభుత్వాస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఆత్మహత్యకు కారణాలు తెలియాల్సి ఉంది.

## పరిశ్రమలకు భూములిచ్చి.. కూలీగా మారి



**ఏర్పేడు (మనసులో మాట), అక్టోబరు 4:** సాగు భూమి కోల్పోయి ఏళ్లు గడుస్తున్నా పరిహారం అందకపోవడంతో జీవనాధారం కష్టంగా మారిందని ఏర్పేడు మండలం వికృతమాలకు చెందిన హరి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం కుటుంబ సభ్యులతో ఇంటివద్ద నిరసన తెలిపారు. హరి మాట్లాడుతూ.. ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల తయారీ కేంద్రం(ఈఎంసీ–2)కు 2017లో తనకున్న 2.28 ఎకరాలు ప్రభుత్వం తీసుకుందన్నారు. దీనికి రూ.30 లక్షల పరిహారం ఇప్పటికీ ఇవ్వలేదన్నారు. ప్రస్తుతం కూలీ పనులు చేస్తున్నారు. సమస్యను తహసీల్దార్ భార్గవి వద్ద 'ప్రస్తావించగా.. పరిహారం కోసం ప్రతిపాదనలు పంపించామన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమం..కూటమి ప్రభుత్వ లక్ష్యం

**ఏలేశ్వరం దత్త నగర్ లో 'ఆటో డ్రైవర్ల సేవలో పాల్గొన్న మంత్రి పీ నారాయణ**



**ప్రత్తిపాడు (మనసులో మాట), అక్టోబరు 4:** రాష్ట్రంలో అనేక ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ వివిధ వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ మేనిఫెస్టోలో చెప్పినవే కాకుండా చెప్పనవి కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో అమలు చేస్తున్నట్లు రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కాకినాడ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగురి నారాయణ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నేడు లాంఛనంగా ప్రారంభించిన ఆటో రిక్షా, మ్యాక్సీ క్యాబ్, మోటార్ క్యాబ్ డ్రైవర్ల కు ఏడాదికి రూ.15 వేలు ఆర్థిక సాయం అందించే ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రత్తిపాడు నియోజకవర్గ స్థాయి కార్యక్రమం ఏలేశ్వరంలో దత్త నగర్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పురపాలక శాఖ మంత్రి, కాకినాడ జిల్లా ఇన్చార్జి మంత్రి పీ నారాయణ, రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు, కాకినాడ పార్లమెంటు సభ్యుడు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ షణ్మోహన్, డీసీసీబీ ఛైర్మన్ తుమ్మల రామస్వామి, ఎమ్మెల్సీ పెరాబత్తులు రాజశేఖరం, ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ, మాజీ జడ్పీ ఛైర్మన్ జ్యోతుల నవీన్ ఇతర ప్రజాప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరై ఆటో రిక్షా, మ్యాక్సీ క్యాబ్, మోటార్ క్యాబ్ డ్రైవర్ల కు ఏడాదికి రూ.15 వేలు ఆర్థిక సాయం అందించే మెగా చెక్కును ఆటో డ్రైవర్లకు అందజేశారు. తొలత మంత్రి నారాయణ, ఎంపీ సానా సతీష్ బాబు, జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎమ్మెల్సీ పెరాబత్తుల రాజశేఖరం, ఎమ్మెల్యే సత్యప్రభ..ఏలేశ్వరం లింగవరపు కాలనీ నుంచి స్వయంగా ఆటోను నడుపుతూ ఏలేశ్వరం దేవి చౌక్ మీదుగా ఆటోలతో ర్యాలీగా దత్త నగర్ లో ఏర్పాటు చేసిన సభ వేదికకు చేరుకున్నారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలతో పాటు హామీ ఇవ్వని పథకాలను కూడా అమలు చేస్తున్నారన్నారు. ఇటీవల సూపర్ సిక్స్ లో ప్రకటించిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం స్త్రీ శక్తి పథకానికి సంబంధించి ఆటో డ్రైవర్లు ఇబ్బందులు పడుతున్నారని గుర్తించి, వారిని కూడా ఆదుకోవాలనే ఉద్దేశంతో ఆటోడ్రైవర్ల సేవలో పథకానికి ఎన్డీఏ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఈ పథకం ద్వారా అర్హత కలిగిన రిక్షా, మ్యాక్సీ క్యాబ్, మోటార్ క్యాబ్ డ్రైవర్ల కు ఏడాదికి రూ.15 వేలు ఆర్థిక సాయం అందించడం జరుగుతుందన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 2.9 లక్షల మందికి రూ.436 కోట్లు ఆటో డ్రైవర్ల బ్యాంకు ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం అవకతవకల వల్ల ఎన్డీఏ కూటమి ప్రభుత్వంపై రూ.10 లక్షల కోట్లు అప్పు భారం పడిందన్నారు. రాష్ట్రంలో అనేక ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సీఎం చంద్రబాబు వివిధ వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ సుపరిపాలన అందిస్తున్నారని మంత్రి నారాయణ తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చినా ప్రతి హామీని తూ.చా తప్పకుండా అమలు చేయడం జరుగుతుందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోను లేనివిధంగా 60 లక్షల మందికి ప్రతి నెల పింఛన్లు సక్రమంగా పంపిణీ చేస్తున్నామన్నారు. మహిళలకు దీపం పథకం ద్వారా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్ల ఉచితంగాను, స్త్రీ శక్తి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణానం, అన్నదాత సుఖీభవ ఇలా అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్నామన్నారు. అదే విధంగా పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా రోడ్ల నిర్మాణం చేపట్టడంతో ఆటో డ్రైవర్లకు భారం తగ్గిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే ప్రతిపాదించిన ప్రాధాన్యత పనులపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని మంత్రి నారాయణ ఈ సందర్భంగా తెలిపారు. రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల కుటుంబం సంతోషంగా ఉండాలనే ఉద్దేశంతోనే ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారన్నారు. ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించేందుకు తాను ఎప్పుడూ అందుబాటులోనే ఉంటానని తెలిపారు. జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సంక్షేమ నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం నేటి నుంచి అమలు చేస్తున్నాడు ఆటో డ్రైవర్ల సేవలో పథకం లబ్ధిదారులను కుల, మత, రాజకీయ బేధాలకు తావులేకుండా అత్యంత పారదర్శకంగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ పథకం కింద కాకినాడ జిల్లాలో 12,966 మంది లబ్ధిదారులకు రూ.19.44 కోట్ల మేర లబ్ధి చేకూరిందన్నారు. ఈ సొమ్మును అర్హులైన లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా జమ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. అర్హత ఉండి బ్యాంకులో సొమ్ము సొమ్ము జమ కాని ఆటో డ్రైవర్లులు ఆందోళన చెందవద్దని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకుర్చేందుకు అవసరమైన చర్యలు



తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం మాట్లాడుతూ.. చిన్న చిన్న కుటుంబాలతో ఆటోలు నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న ఆటో డ్రైవర్లు అందరికీ ఆటో డ్రైవర్ల సేవలో పథకం ద్వారా అందిస్తున్న ఆర్థిక సహాయం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. గత ఐదు సంవత్సరాలలో రోడ్లు నిర్మాణం చేపట్టక ఆటో డ్రైవర్లు, ప్రయాణికులు ఎంతమంది ఇబ్బందులు పడ్డారన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టగానే రోడ్ల మరమ్మతులు, కొత్త రోడ్లు పనులు చేపట్టామన్నారు. ఆటో డ్రైవర్లు నిబంధనలు పాటిస్తూ పాసింజర్లకు సురక్షితమైన ప్రయాణాన్ని అందించాలని ఆయన సూచించారు. సంక్షేమ పథకాలు కొంత మందికి మాత్రమే దక్కుతాయని..రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అమలు చేస్తున్న నూతన జీఎస్టీ విధానం ద్వారా ప్రతి ఒక్కరికి మేలు చేకూరుతుందన్నారు. నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్సీ తెలిపారు. ప్రత్తిపాడు శాసన సభ్యురాలు వరుపుల సత్యప్రభ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు ప్రతీ ఏడాది అందిస్తున్నది ఆర్థిక సహాయం మాత్రమే కాదని వారి కుటుంబాలకు కల్పిస్తున్న ఆసరా అని అన్నారు. ఈ పథకం ద్వారా ప్రత్తిపాడు నియోజకవర్గంలో 1,561 మంది ఆటో డ్రైవర్లకు రూ. 2.34 కోట్లు లబ్ధి చేకూరుతుందని ఆమె తెలిపారు. రాష్ట్రం పైన ఆర్థికంగా భారం పడుతున్నప్పటికీ కార్మికుల పక్షాన నిలువబడి మరోసారి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన చిత్తశుద్ధిని చాటారన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఏలేశ్వరం ఏకైక మున్సిపాలిటీ అని ఈ ప్రాంతం అభివృద్ధికి కృషి చేయాలని మంత్రి నారాయణను ఆమె కోరారు. ఏలేశ్వరం నగర పంచాయతీ అభివృద్ధికి తోడ్పాటు అందించడంతో పాటు జడ్డంగి- అన్నవరం రోడ్డు పనులపై ప్రత్యేక దృష్టి పెట్టి నిర్మాణానికి కృషి చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్య ప్రభ తెలిపారు. అనంతరం ప్రజాప్రతినిధులు, అధికారులు.. ఆటో డ్రైవర్ల యూనియన్ల కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ ఈడీ ఏ శ్రీనివాసరావు, డీటీసీ కే శ్రీధర్, ఏలేశ్వరం నగర పంచాయతీ చైర్మన్ అలమండ సత్యవతి, టీడీపీ అధికార ప్రతినిధి సిరిసిల్ల రాజేష్, ఇతర ఎన్డీఏ కూటమి ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో చక్రం కదిలే..డ్రైవరన్న మురిసే..

**ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్ల భారీ ర్యాలీ**

**వందకుపైగా ఆటోల్లో కదిలిన ఆటో డ్రైవర్లు**

**థాంక్యూ సీఎం సార్ అంటూ నినాదాలు**

గుంటూరు (మనసులో మాట) : ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభం సందర్భంగా గుంటూరు నగరంలో శనివారం ఎమ్మెల్యే నసీర్ అధ్వర్యంలో ఆటోడ్రైవర్లు భారీ ర్యాలీ నిర్వహించారు. తొలుత సుమారు వందకు పైగా ఆటోల్లో బస్టాండ్ నుంచి ర్యాలీగా రెవెన్యూ కల్యాణ మండపం వద్ద ఏర్పాటు చేసిన సభకు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ ఆటో డ్రైవర్లతో మాట్లాడారు. ఇప్పటివరకు స్త్రీ శక్తి పథకం ద్వారా ఆటో డ్రైవర్లకు ఎలాంటి ఇబ్బంది రాకుండా సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో



కూటమి ప్రభుత్వం మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు మాట్లాడుతూ తమకు దసరా, సంక్రాంతి, క్రిస్మస్ పండగలు అన్ని ఒకేసారి వచ్చాయని ఆనందం వ్యక్తం చేశారు.

# ఆజాద్ చౌక్ లో ఎమ్మెల్యే ఆదిరెడ్డి సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ ప్రచారం

రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 4:

పేద మధ్య తరగతి వర్గాలకు ఎన్డీయే ప్రభుత్వం సూపర్ గిఫ్ట్ ఇచ్చిందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. జీఎస్టీ 2.%ా% ను ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ నినాదంతో ముద్రించిన కరపత్రాలను స్థానిక ఆజాద్ చౌక్ లోని వ్యాపారులు, ప్రజలకు కూటమి నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ జీఎస్టీ 2.%ా% కింద అనేకమైన స్లాబ్స్ ఏవైతే ఉన్నాయో మధ్య తరగతి, దిగువ మధ్యతరగతి వారికి చాలా ఉపయుక్తంగా ఉన్నాయన్నారు. కిరాణా సామాగ్రిపై గతంలో ఉన్న స్లాబ్‌ను తగ్గించడం జరిగిందని, కొన్నింటిపై జీఎస్టీ తీసివేయడం జరిగిందన్నారు. జీఎస్టీ 2.%ా% ద్వారా





ప్రతి కుటుంబానికి కూడా నెలసరి రూ. 15 వేలు ఆదా కానుందన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, అలాగే ఫైనాన్స్ మినిస్టర్ నిర్మల సీతారామన్ తీసుకున్న నిర్ణయాన్ని ఈ రోజు భారత దేశంలో ఉన్న ప్రజానీకం అందరు కూడా హర్షిస్తున్నారని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ఈ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ- విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ యొక్క నాయకత్వంలో ఈ రాష్ట్రం ప్రగతి పథంలో నడుస్తోందన్నారు. అందుకు ప్రజలంతా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ప్రకృతి సిద్ధమైన ఎరువు

**నంద్యాల(మనసులో మాట), అక్టోబరు 4:** రైతునగరం కూటమి ప్రభుత్వం ఇళ్లలోని వ్యర్థాలతో ఎరువు తయారు చేసి కూరగాయలు, ఆకుకూరలు పండించడం ద్వారా ప్రజల ఆరోగ్యంతోపాటు ఆదాయం సమకూరుతుందని భావించింది. గృహ ఆవరణ లేదా అనుకూలంగా ఉన్న స్థలాల్లో కంపోస్ట్ పిట్లు ఏర్పాటు చేసుకోవాలని అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. ఖర్చు లేకుండా ఉపాధి హామీ పథకంలో వీటిని ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతున్నారు. ఇప్పటికే కొన్ని చోట్ల ఈ పిట్‌లను ఏర్పాటు చేశారు. నంద్యాల జిల్లాలో 2026 మార్చి చివరి నాటికి 59,094 కంపోస్ట్ పిట్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటి వరకు 3,515 పిట్లను ఏర్పాటు చేశారు. డ్వామా అధికారుల పర్యవేక్షణలో అన్ని గ్రామాల్లో అధికారులు, కార్యదర్శులు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఉపయోగాలు ఇలా..నేల దృఢత్వాన్ని, నీటి నిలుపుదల సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుంది. రసాయనిక ఎరువుల, పురుగుమందుల అవసరాన్ని తగ్గిస్తుంది. పర్యావరణాన్ని కాపాడుతుంది. మట్టిలోని సారాన్ని, పోషకాల సమృద్ధిని పెంచుతుంది.భూసారం తగ్గిన ప్రదేశాల్లో పంట దిగుబడిని మెరుగుపర్చడంలో సహాయపడుతుంది. పంటకు తెగుళ్లను తట్టుకొనే శక్తిని పెంచుతుంది. ఇంట్లో కూరగాయలు, ఇతర వ్యర్థాలను బయట వేస్తుంటాం. అలా కాకుండా అనువైన ఇంటి ఆవరణలో 3.3 అడుగుల పొడవు, వెడల్పు, 3 అడుగుల లోతు గుంతలు తవ్వి అడుగున రాళ్ళు



, పెంకులు వేసి.. ఆకులు, వాటిపైన పశువుల పేడ వంటి వ్యర్థాలు వేసి మూసివేయాలి. కొన్ని రోజులకు అవి కుళ్లి వర్మి కంపోస్టు తయారవుతుంది. దీన్ని ఇంటి ఆవరణంలో వేసిన ఆకుకూరలు, కూరగాయలు, పూల మొక్కలతోపాటు పొలాల్లో పంటలకు సైతం వేయవచ్చు.కంపోస్ట్ పిట్ ఏర్పాటు చేసుకోవాలనుకుంటే ఇంటి వద్ద లేదా పొలాల్లో ఉపాధి హామీ పథక కూలీలతో ఉచితంగా ఏర్పాటు చేయిస్తాం. ఆసక్తి ఉన్నవారు రెండు పిట్లను కూడా ఏర్పాటు చేసుకోవచ్చు. ఆర్గానిక్ రైతులు సద్వినియోగం చేసుకోవాలి. ఎరువుల తయారీ గురించి వ్యవసాయ అధికారులు ఉపాధి కూలీలకు

## ప్రభుత్వ భూములపై ఓ ముఠా కన్నుపడింది



కడప, **(మనసులో మాట), అక్టోబరు 4:** అటుగా కడప-రేణిగుంట గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణం సాగుతుండడంతో భూముల ధరలు అమాంతం పెరిగాయి. ఎకరా రూ. కోటి వరకు పలుకుతోంది. దీంతో సమీపంలోని ప్రభుత్వ భూములపై ఓ ముఠా కన్నుపడింది. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ నాయకులతో అంటకాగడం.. తమ వ్యవహారాలు చక్కబెట్టుకోవడం ఆ సభ్యులకు అలవాటు. ఇదే పెట్టుబడిగా సిద్దవటం మండలం కనుమలోపల్లి రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ భూములను కాజేయాలనే ఎత్తులు వేశారు. కొందరు రెవెన్యూ అధికారులు వీరితో చేతులు కలిపారు. కలిసికట్టుగా కుట్రలు చేస్తున్నారు. రీ-సర్వే పేరిట నిర్వహించే గ్రామ సభను తమకు అనుకూలంగా మార్చుకోవాలనే కుతంత్రాలు సాగిస్తున్నారు. లేకున్నా.. నిర్వహిద్దాంకనుమలోపల్లి రెవెన్యూ గ్రామంలో ఎనిమిది సర్వే నంబర్ల కింద 20.74 ఎకరాల ప్రభుత్వ భూములున్నాయి. వీటిని కొట్టేసేందుకు భూబకాసురుల ముఠా వక్ర మార్గాలు తొక్కుతోంది. సదరు భూములపై ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం కాకూడదనే ఉద్దేశంతో స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారం లేకుండా భూముల రీ సర్వేకు సంబంధించిన గ్రామసభ నిర్వహణకు ఎత్తులు వేశారు. భూముల అనుభవం ముసుగులో దగాకోరులకు కట్టబెట్టేందుకు కొందరు అధికారులు కూడా లోపాయికారీ ఒప్పందాలు చేసుకున్నారు.నకిలీ పత్రాలతో సొంతానికి యత్నంరీసర్వే గ్రామసభలో ప్రభుత్వ భూమికి తాము అనుభవంలో ఉన్నట్లుగా చెప్పిస్తారు. ఇందుకుగాను ఇటీవల వాటిలో యంత్రాలతో దుక్కి కూడా చేశారు. అనుభవానికి ఆధారాలు నకిలీ పత్రాలు చూపి ఆపై నోటీసులే ఆధారంగా వక్ర మార్గాల్లో హక్కులు సాధించుకునే కుతంత్రానికి తెర లేపారు. అంతా సవ్యంగా సాగితే మొత్తం రూ. 20 కోట్లకు పైగా విలువైన 20.74 ఎకరాల ప్రభుత్వ భూములను తమ పేరిట అధికారిక ముద్ర వేయించుకు నేందుకు తహతహలాడుతున్నారు.

# రాష్ట్ర స్థాయిలో మెరిసిన చెన్నూరు పంచాయతీ

**కడప (మనసులో మాట), అక్టోబరు 4:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పల్లె, పట్టణాల్లో పరిశుభ్రత-పచ్చదనంపై ప్రత్యేకంగా దృష్టి సారించింది. పంచాయతీ, పురపాలకల్లో పనిచేస్తున్న అధికారులకు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించింది. ఈ క్రమంలో వివిధ విభాగాల్లో పనితీరును పరిశీలించి ఉత్తమ సేవలు అందించిన ప్రాంతాలు, సిబ్బందికి రాష్ట్ర, జిల్లా స్థాయిలో అవార్డులను ప్రకటించింది. చెన్నూరు పంచాయతీకి రాష్ట్ర స్థాయి ఉత్తమ పురస్కారం దక్కింది. జిల్లా స్థాయిలో బేతాయపల్లి(గోపవరం), రంగసముద్రం(పోరుమామిళ్ల), చాపాడు(చాపాడు), బయనపల్లి(చెన్నూరు) చోటు దక్కించుకున్నాయి. పరిశు భ్రతలో సిద్దవటం వ్యవసాయ మార్కెట్ కమిటీ పర్యవేక్షణలో నడుస్తున్న రైతుబజార్‌కు అవార్డు లభించింది.పెరటి తోటల పెంపకంలోనల్లాయపల్లి(అట్లూరు),ఇప్పెంట(చింతకొమ్మదినె),గొందిపల్లి(పెండ్లిమర్రి),టక్కోలు(సిద్దవటం),టి.వెలమవారిపల్లె(వేంపల్లె) గ్రామ సమాఖ్యలు భేష్ అనిపించుకున్నాయి. స్వచ్ఛ ఆర్టీసీ బస్టాండ్‌గా మైదుకూరు ఎంపికైంది.మానవత స్వచ్ఛాంధ్ర సేవా సంస్థ(ప్రొద్దుటూరు), ఎస్ఆర్‌డీఎస్ (ఖాజీపేట) స్వచ్ఛంధ సంస్థలు జాబితాలో చోటు దక్కించుకున్నాయి. కడప నగరపాలక సంస్థ స్వచ్ఛ అవార్డును దక్కించుకుంది. కడప నగరం రాధాకృష్ణా నగర్‌లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జమ్మలమడుగు మండలం మోరగుడి పీహెచ్‌సీ, సిద్దవటం సీహెచ్‌సీలు మెప్పు పొందాయి. వేపరాల జడ్పీ ఉన్నత పాఠశాల (మైలవరం)



,హిమకుంట్ల జడ్పీ(సింహాద్రిపురం), కేజీబీవీ(దువ్వూరు), ఎంపీఎల్ హెచ్ఎస్ మెయిన్(కడప), రామేశ్వరం ఎంపీపీఎస్(పోరుమామిళ్ల) భేష్ అనిపించాయి. ఆంజనేయపురం-యుఐ(చక్రాయపేట), దస్తగిరిపేట-2(ప్రొద్దుటూరు), ఓబన్నపేట(కొండాపురం), రంగసముద్రం (పోరుమామిళ్ల), ఎర్రబల్లి(పులివెందుల)కి అవార్డులు దక్కాయి. చింతకొమ్మదిన్నె ఎంపీడీవో, జమ్మలమడుగు రెవెన్యూ డివిజన్ కార్యాలయాలు జాబితాలో నిలిచాయి. షిర్డీసాయి ఎలక్ట్రికల్ సంస్థ, టెక్సానా వరల్డ్, టెక్నోడోమ్ ఇండియా అనే ప్రైవేట్ సంస్థలు ప్రశంసలు అందుకున్నాయి.సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం(సిద్దవటం), బీసీ బాలికల హాస్టల్(మైలవరం), ప్రీ మెట్రిక్ మైనార్టీ హాస్టల్, మద్రాసు రోడ్డు, కడప వసతి గృహాలు మన్ననలు పొందాయి.

# డైనోసార్స్ కాలం నాటిది ఈ చెట్టు పుట్టుక



తిరుపతి **(మనసులో మాట), అక్టోబరు 4:** తూర్పు కనుమల్లో అంతర్భాగంగా ఉన్న శేషాచలం అడవులు ఎన్నో అద్భుతాలకు, విశేషాలకు నిలయాలు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి ఆవాసంగా ఉన్న కొండల పరిధిలో అంతరించిపోతున్న అరుదైన జీవ, వృక్షజాతులు ఇంకా మనుగడ సాగిస్తున్నాయి. అలాంటి వాటిల్లో వ్యవహారికంగా పేరీత చెట్టుగా చెప్పుకునే సైకస్ బెడ్డోమి చెట్టు ఒకటి. దీని విశేషాలు తెలుసుకుందామా..

పెర్మియన్ కాలంగా చెప్పుకునే 280 మిలియన్ సంవత్సరాల క్రితం నుంచి ఈ చెట్లు శేషాచలం అడవుల్లో ఉన్నాయి.

## తిమ్మరాజు చెరువుకట్ట లోపలి భాగంలో రాతి గోడ శుక్రవారం

**(మనసులో మాట), అక్టోబరు 4:**: అవుకు జలాశయం రాతి పరుపు(రివిట్‌మెంట్) కుంగింది. తిమ్మరా జు చెరువుకట్ట లోపలి భాగంలో రాతి గోడ శుక్రవారం చెదిరిపోయింది. స్థానికులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వారు అప్రమత్తమై గాలేరు-నగరి కాల్వ గేట్లను తెరిచి గండికోట కాల్వకు నీటిని మళ్లించారు. జలాశయం నిల్వ సామర్థ్యం 4.18 టీఎంసీలు. ప్రస్తుతం 3.62 టీఎంసీలు ఉండగా.. గాలేరు-నగరి గేట్లు తెరిచి గండి కోటకు 12,500 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. దీంతో ఒత్తిడి తగ్గి లీకేజీ ఆగింది. మరమ్మతులు లేకపోవడంతో పాత తూము లీకేజీకి గురవుతోంది. ఇదే కొనసాగితే కట్ట భద్రత ప్రశ్నార్థకంగా మారనుంది. పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపడతామని ఏడాది కిందట ప్రకటించినా కనీస చర్యలు కరవయ్యాయి."ప్రస్తుతం కట్టకు ముప్పేమీ లేదు. నిర్మాణ సమయంలో జరిగిన లోపం వల్లే గోడ కుంగింది.. త్వరలోనే శాశ్వత పరిష్కారం చేస్తామని" ఎస్ఈ రెడ్డి శేఖర్ తెలిపారు.

### గంగమ్మ ఆలయ అభివృద్ధికి రూ. 5 లక్షలు విరాళం

తిరుపతి **(మనసులో మాట), అక్టోబరు 4:** పరిధిలోని తాతాయ్యగుంట గంగమ్మ ఆలయ అభివృద్ధికి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష రూ. 5 లక్షలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఎంపీ గురుమూర్తి, వైకాపా జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఖరీఫ్ పంటలను దున్నేసి

# శనగ సాగుకు సిద్ధమవుతున్నారు



**కర్నూలుజిల్లా(మనసులో మాట), అక్టోబరు 4:** అధిక వర్షాలు ఖరీఫ్‌ను ముంచాయి..రబీ సీజన్‌కు అధికారుల నిర్లక్ష్యం 'విత్తు'కో వడంతో అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నష్టపో యిన ఖరీఫ్ పంటలను దున్నేసి శనగ సాగుకు సిద్ధమవుతున్నారు. కర్నూలు జిల్లా పరిధిలో 70 వేలు, నంద్యాలలో 50 వేల హెక్టార్లలో సాగయ్యే అవకాశం ఉంది. ఉమ్మడి జిల్లాకు ప్రభుత్వం పప్పుశనగ విత్తన కేటాయింపులు చేసింది. కిలో రూ.78 కాగా.. రూ.19.50 రాయితీ పోనూ రైతులకు రూ.58.50కు విక్రయించాలని ఆదేశించింది. ఏపీ సీడ్స్ అధికారులు ఇప్పటివరకు కేవలం 10 శాతం మేర మాత్రమే శనగ విత్తనాల ప్రాసెసింగ్ చేయించారు. ఉమ్మడి జిల్లాకు కేటాయించిన లక్ష్యం మేరకు ప్రాసెసింగ్ చేసి ప్యాకింగ్ చేయించేందుకు మరో వారం, పది రోజులవుతుంది. శనగ విత్తనాల నాణ్యత అంతంత మాత్రంగానే ఉందని.. స్థానికంగా వ్యాపారుల నుంచి సేకరించారన్న విమర్శలున్నాయి. 25 కిలోల ప్యాకెట్‌గా ముద్రించిన సంచిలో 20 కిలోల విత్తనాలను నింపి 25 కిలోలను 20గా దిద్ది..బయట మార్కెట్లోనే తక్కువబహిరంగ మార్కెట్‌లో శనగలు క్వింటా రూ.5 వేల నుంచి రూ.5,500 పలుకుతోంది. ప్రభుత్వం టెండరు ద్వారా క్వింటా రూ.7,800కు కొనుగోలు చేస్తోంది. క్వింటాపై 25 శాతం రాయితీ రూ.1,950 పోనూ.. రైతు క్వింటాకు రూ.5,850ను నాన్ సబ్సిడీ కింద చెల్లించాల్సి ఉంది. ఏపీ సీడ్స్ ద్వారా ఒక రైతుకు ఒక ప్యాకెట్ (20 కిలోలు) నుంచి గరిష్ఠంగా 5 ప్యాకెట్ల వరకు ఇవ్వనున్నారు. ప్రభుత్వం రాయితీపై ఇచ్చే ధరకు మార్కెట్‌లో శనగ విత్తనాలు అందుబాటులో దొరుకుతాయని అన్నదాతలు పేర్కొంటున్నారు. కేటాయింపులో కోతగత రబీ సీజన్‌లో కర్నూలుకు 29,967, నంద్యాలకు 18,865 క్వింటాళ్లు కలిపి ఉమ్మడి జిల్లాకు 48,832 క్వింటాళ్ల విత్తనాన్ని రాయితీపై పంపిణీ చేశారు. ఈ సీజన్‌లో కర్నూలుకు 46 వేలు, నంద్యాలకు 25 వేల క్వింటాళ్లు అవసరమని వ్యవసాయశాఖ అధికారులు ప్రభుత్వానికి నివేదించారు. ఉమ్మడి జిల్లాకు తాజాగా జేజీ-11 రకం శనగలు.. 36,461 క్వింటాళ్ల విత్తనాల కేటాయింపులు మాత్రమే జరిగాయి.అవగాహన కల్పించడంలో విఫలం రైతు సేవా కేంద్రాల ద్వారా డి.క్రిషి యాప్‌లో రాయితీ విత్తనాల కోసం రైతులు పేర్లు నమోదు చేసుకోవాలి. 3వ తేదీ నుంచి విత్తనాల పంపిణీ ప్రారంభించనున్నట్లు వ్యవసాయశాఖ చెబుతున్నా జిల్లాలో ఎక్కడా పంపిణీ ప్రారంభం కాలేదు. రాయితీ విత్తనాల కోసం రైతు సేవా కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకోవాలంటూ అవగాహన కల్పించడం లేదు.

# రాష్ట్రంలోని పలు జిల్లాలకు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ



**హైదరాబాద్,(మనసులోమాట) అక్టోబర్ 4:** తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాలకు హైదరాబాద్ వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. శనివారం రాత్రి 7 గంటల వరకు పలు జిల్లాల్లో వర్షం కురి సే అవకాశం ఉందని, అలాగే ఈనెల 8వ తేదీ వరకు రాష్ట్రం లో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికా రులు వెల్లడించారు. హైదరాబాద్, రంగారెడ్డి, యాదాద్రి, సిద్దిపేట, ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్, కరీంనగర్ జిల్లాల్లో తేలికపాటి వర్షాలు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మెదక్ జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించా రకొన్ని జిల్లాల్లో గంటకు 40 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో కూడిన ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. దీంతో రాష్ట్రంలోని పలు జిల్లాలకు వాతావరణ కేంద్రం ఎల్లో అలర్ట్ ప్రకటించింది. హైదరాబాద్‌లో ఇవాళ మధ్యాహ్నం పలు ప్రాంతాల్లో వర్షాలు కురిశాయి. కొన్ని ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ అయింది. గచ్చిబౌలి, జూబ్లీహిల్స్, హబ్సిగూడ, నాగోల్, బండ్లగూడ, తట్టి అన్నారం సహా అనేక ప్రాంతాల్లో వర్షాలు కురిశాయి.

## టికెట్ ఎవరికి దక్కిన కలిసి పని చేయాలి..

స్థానిక సంస్థల ఎన్నికలపై కాంగ్రెస్ నేత కంది నేతృత్వంలో సన్నాహక సమావేశం..

**ఆదిలాబాద్ (మనసులోమాట) అక్టోబర్ 4:** స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక జడ్పీటీసీ, యంపీటీసీ స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుదని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి ధీమా వ్యక్తం చేసారు. శనివారం తన క్యాంపు కార్యాలయంలో ఆయా మండలాల ముఖ్యనాయకులు కార్యకర్తలతో విడివిడిగా సమావే శమయ్యారు. బేల, భోరజ్, జైనథ్ మండల నాయ కులతో భేటీలో పలు అంశాలపై చర్చించారు. పోటీకి సిద్ధంగా ఉండే ఆశావహులు వారికి ఆయా ప్రాంతాలలో ఉన్న బలాబలాలపై సమీక్ష జరిపారు.జడ్పీటీసీ, యంపీ టీసీలలో ప్రతీ స్థానం నుండి కొందరి ఆశావహుల పేర్లు పరిశీలనలోకి తీసుకుని అధిష్టానం సూచనలతో తుది జాబితా ఖరారు చేస్తామన్నారు. గెలిచే సత్తా ఉన్న అభ్యర్థులకు



తప్పకుండా తుదిజాబితాలో చోటు దక్కుందన్నారు. ఎవరికి టికెట్ లభించినా అంతా కలిసి స్థానిక ఎన్నికల్లో గెలుపేలక్ష్యంగా పని చేస్తామని తెలిపారు. ఆ కార్యక్రమంలో ఆదిలాబాద్ నియోజకవర్గంలోని బేల, జైనథ్, భోరజ్ మండలాలలకు చెందిన ముఖ్యనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బ్యాంక్ పథకాలు ప్రజలకు మేలు

**ములకలపల్లి,(మనసులోమాట) అక్టోబర్ 4:** ప్రజలకు మేలు చేసే అనేక పథకాలను ఎస్బిఐ బ్యాంకు అందజేస్తుందని పూసుగూడెం ఎస్బిఐ బ్రాంచి మేనేజర్ బి.నాగేంద్ర బాబు తెలిపారు. శనివారం శాఖలో కస్టమర్ కుంజా ముత్యాలు మరణానంతరం నామినీగా ఉన్న ఆయన భార్య కుంజా వెంకటమ్మకు ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన కింద మంజూరైన రూ.2,00,000/- బీమా క్లెయింను అందజేశారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ నాగేంద్ర బాబు మాట్లాడుతూ... ప్రభుత్వం అమలు చేస్తున్న (ప్రధాన మంత్రి సురక్షా బీమా యోజన), (అటల్ పెన్షన్ యోజన)తో పాటు మా ఎస్బిఐ శాఖ అందిస్తున్న రుణ సౌకర్యాలు, చిన్న పొదుపు పథకాలు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, డిజిటల్ బ్యాంకింగ్ సేవలు ప్రజలకు అందుబాటులో ఉండడమే గాక ఎంతగానో మేలు చేస్తాయన్నారు. ప్రతి కుటుంబం ఈ పథకాలలో చేరి తమ భవిష్యత్తును భద్రపరచుకోవాలని సూచించారు.

# ముగిసిన దామన్న శకం

-దామన్న మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు.-దామన్న పార్థివ దేహానికి మంత్రులు ఘనంగా శ్రద్ధాంజలి.
-మంత్రులు, ఎమ్మెల్యేలు, అశేష ప్రజానిక మధ్య, అంత్యక్రియలు

**తుంగతుర్తి,(మనసులోమాట) అక్టోబర్ 4:** కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిలో, తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రజా నాయకునిగా రాణించిన మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడమరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిరోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరు లక్ష్మణ్ అన్నారు. శనివారం తుంగతుర్తి మండల కేంద్రంలో రాంరెడ్డి దామోదర్ రెడ్డి(73) నివాసములో ఆయన భౌతిక కాయాన్ని ఏర్పాటు చేయగా, కుమారుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి చూస్తూ ఏడుస్తూ కన్నీటి పర్వంతమయ్యారు. ఆయన భౌతికకాయంపై మంత్రులు ఎమ్మెల్యేలు, అధికారులు, అభిమానులు పెద్ద ఎత్తున శ్రద్ధాంజలి ఘటించారు.1952 సంవత్సరములలో రాంరెడ్డి దామోదర్ రెడ్డి జన్మించి, విద్యాభ్యాసం నిర్వహించారు. 1969 సంవత్సరంలోనే రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా ఎదిగి, అంచలంచెలుగా కాంగ్రెస్ పార్టీలో రాణించారు. 1986 సంవత్సరంలో మొట్టమొదటిసారిగా తుంగతుర్తిలో కమ్యూనిస్టు పార్టీపై ఎమ్మెల్యేగా నిలిచి, కమ్యూనిస్టులతో పోరాడి గెలిచారు. మొత్తం 5 పర్యాయాలు, ఎమ్మెల్యేగా, 2 మార్లు క్యాబినెట్ మంత్రివర్గంలో స్థానం సంపాదించి, తుంగతుర్తి, సూర్యాపేట నియోజకవర్గాల్లో వేల కోట్ల అభివృద్ధి పనులు పూర్తి చేసిన ఘనత దామోదర్ రెడ్డికి దక్కింది. గడిచిన 40 సంవత్సరాలుగా ఎంతోమంది కార్యకర్తలు రాజకీయ నాయకులుగా తీర్చిన ఘనత ఆయనదే అని వారు కొనియాడారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఒక సీనియర్ నాయకుడిని కోల్పోవడం బాధాకర విషయం అని అన్నారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో ఉండి, అక్టోబర్ 1 హైదరాబాదులోని ఏఐజి హాస్పిటల్ లో తుది శ్వాస విడిచారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిలో శక్తి వంచన లేకుండా కృషి చేసిన నాయకునిగా పేర్కొనవచ్చు అని పలువురు అభివర్ణించారుతుంగతుర్తి సూర్యాపేట నియోజకవర్గాల ప్రజల సందర్శన కోసం3 వ రోజు, సూర్యాపేటలో 4 న తుంగతుర్తిలో అశేష ప్రజానిక మధ్య, తన వ్యవసాయ క్షేత్రంలో, అధికార లాంచనాలతో అంత్యక్రియలు ఏర్పాటు చేశారు. దీనితో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు దామన్న అమరహై.. జై కాంగ్రెస్, టైగర్ దామన్న నినాదాలతో మారుమోగింది. దామన్న శకం ముగిసిందని నియోజకవర్గ కార్యకర్తలు ఆవేదనకు గురయ్యారు. సూర్యాపేట ఎస్పీ నరసింహ, పర్యవేక్షణలో, డీఎస్పీ ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో తుంగతుర్తిలో భారీ బందోబస్తు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,



సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు హనుమంతరావు, ఎమ్మెల్యేలు మందుల సామేలు, వేముల వీరేశం, యశస్విని రెడ్డి, రవీందర్ నాయక్, రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ సత్యం, కోటిరెడ్డి, రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, పర్యాటక శాఖ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, టి పి సి సి ఉపాధ్యక్షులు బోయినపల్లి రేఖ, జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు, టీ పీసీసీ నాయకులు గుడిపాటి నరసయ్య, అనపర్తి జ్ఞాన సుందర్, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, ప్రముఖ పారిశ్రామికవేత్త సంకినేని కృష్ణారావు, నియోజకవర్గ నాయకులు ,మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తెరవే ఆధ్వర్యంలో జలవిలయం పుస్తకావిష్కరణ

కామారెడ్డి వర్ష బీభత్సాన్ని రికార్డ్ చేసిన జలవిలయం పుస్తకం
తెరవే జిల్లా అధ్యక్షులు గఫూర్ శిక్షక్

**కామారెడ్డి (మనసులోమాట) అక్టోబర్ 4:** ఇటీవల కామారెడ్డి జిల్లాను అతలాకుతలం చేసిన వర్ష బీభత్స రోదనను భవిష్యత్తులో జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను కవులు తమ కవిత్వంతో వివరించిన పుస్తకం "జలవిలయం" లో అనేక సూచనలు ఉన్నాయని తెలంగాణ రచయితల వేదిక జిల్లా అధ్యక్షులు గఫూర్ శిక్షక్ అన్నారు. శనివారం కామారెడ్డి లోని తెలంగాణ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో కామారెడ్డి వర్ష బీభత్సం, కవిత్వం జలవిలయం పుస్తకాన్ని తెరవే జిల్లా అధ్యక్షులు గఫూర్ శిక్షక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గఫూర్ శిక్షక్ మాట్లాడుతూ కామారెడ్డిలో మేఘ విస్ఫోటనం సృష్టించిన వరద తాకిడిలో కామారెడ్డి జిల్లా అతలాకుతలం అయ్యిందని వరద ఒకవైపు చుట్టుకుంటే ప్రజలు సర్వం కోల్పోయారని రైతుల పంటలన్నీ నష్టపోయాయని ఊహించని విధంగా ఈ విస్ఫోటనం జరిగినప్పటికీ కామారెడ్డి ప్రాంత ప్రజలకు తీరని శాపాన్ని మిగిలిచ్చిందని కామారెడ్డిలోని నాలాలు కబ్జాలకు గురి అయ్యాయని అండర్ డ్రైనేజ్ వ్యవస్థ లేకపోవడం నీటిని సరి అయిన రీతిలో పంపించే వ్యవస్థ లేకపోవడం చెరువులు, వాగులు కబ్జాలకు గురికావడం కామారెడ్డికి తీరని నష్టాన్ని కలిగించిందని ప్రజల బాధలను,




రైతుల బాధలను ఈ జలవిలయం పుస్తకంలో రికార్డ్ చేశామని పర్యావరణ సమస్యల పట్ల జనం జాగృతం కావలసిన అవసరం ఉన్నదని అన్నారు. ఈ పుస్తకంలో భవిష్యత్తులో ఇలాంటి విపత్తులు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు కవితల రూపంలో సూచించామన్నారు. ఈ వరదల్లో నష్టపోయిన ప్రజలకు రైతులకు ఈ పుస్తకాన్ని అంకితం చేసామన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రచయితల వేదిక కామారెడ్డి పలు తీర్మానాలను ప్రకటించిందన్నారు. 28 మంది కవులు రాసిన కవితలు వ్యాసాలు ఈ పుస్తకంలో ఉన్నాయని సమాజానికి ఎప్పుడూ బాధ కలిగిన తెరవే అండగా నిలుస్తుందని అన్నారు. కరోనా సమయంలో కరోనాపై కవితాస్త్రం పుస్తకాన్ని, ఆర్టీసీ కార్మికులకు మద్దతుగా సైరన్ పుస్తకాన్ని గతంలో తెచ్చామని అదేవిధంగా కామారెడ్డి లో జలవిలయం సృష్టించిన బీభత్సం నష్టపోయిన ప్రజలకు అక్షరాలతో అండగా నిలిచామన్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు వెంకటి అధ్యక్షత వహించగా తెరవే ప్రధాన కార్యదర్శి మోహన్ రాజ్, ఎన్నిల ముచ్చట్లు సమన్వయకర్త గంగా ప్రసాద్, తెరవే జిల్లా ఉపాధ్యక్షులు మంద పీతాంబర్, నాగభూషణం, రామచంద్రం, సంగ గౌడ్, తిరుపతిరావు, తెలంగాణ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కందుకూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జునసాగర్‌కు కొనసాగుతున్న వరద ప్రవాహం

26 గేట్లను ఎత్తిన అధికారులు



**హైదరాబాద్(మనసులోమాట) అక్టోబర్ 4:** నాగార్జునసాగం జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. 26 గేట్లను ఎత్తిన అధికారులు నీటిని విడుదల చేస్తున్నారు. నాగార్జునసాగర్ జలాశయం ఇన్ ఫ్లో 2.70 లక్షల క్యూసెక్కులు, నాగార్జునసాగర్ జలాశయం ఔట్ ఫ్లో 2.70 లక్షల క్యూసెక్కులు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. సాగర్ కుడి కాల్వకు 10,040 క్యూసెక్కుల నీరు, ఎడమ కాల్వకు 8,193 క్యూసెక్కులు, నాగార్జున సాగర్ పవర్ హౌస్ కు 33,291 క్యూసెక్కులు, నాగార్జున స్పెల్ వే ద్వారా 2.16 లక్షల క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. నాగార్జునసాగర్ జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా, నాగార్జున సాగర్ జలాశయం ప్రస్తుత నీటిమట్టం 587.30 అడుగులు ఉంది. సాగర్ జలాశయం పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 312.04 టీఎంసీలు, సాగర్ జలాశయం ప్రస్తుత నీటి నిల్ల 305.68 టీఎంసీలుగా ఉందని నాగార్జున సాగర్ సంబంధింత అధికారులు పేర్కొన్నారు. గేట్లు ఎత్తడంతో పర్యటకులు భారీగా నాగార్జున సాగర్ డ్యామ్ ను చేసేందుకు వెళ్తున్నారు.

## అధికార లాంఛనాలతో దామోదర్‌రెడ్డి అంత్యక్రియలు



**హైదరాబాద్,(మనసులోమాట) అక్టోబర్ 4:** అధికార లాంఛనాలతో రాంరెడ్డి దామోదర్ రెడ్డి అంత్యక్రియలు నిర్వహించనున్నారు. మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అంత్యక్రియలను అధికార లాంఛనాలతో నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఏర్పాట్లను పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేసింది. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి మూత్రపిండాల సంబంధిత అనారోగ్యంతో ఆసుపత్రిలో మరణించారు. ఆయన వయసు 73. దామోదర్ రెడ్డి బుధవారం రాత్రి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో తుది శ్వాస విడిచినట్లు కాంగ్రెస్ పార్టీ వర్గాలు తెలిపాయి. ఐదుసార్లు అసెంబ్లీకి ఎన్నికైన రెడ్డి, 2004-2009 మధ్య కాలంలో వైఎస్ రాజశేఖర రెడ్డి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఐటీ మంత్రిగా పనిచేశారు. ఆయన అసెంబ్లీలో సూర్యాపేట, తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గాలకు ప్రాతినిధ్యం వహించారు. దామోదర్ రెడ్డి భౌతికకాయాన్ని అక్టోబర్ 3న సూర్యాపేటకు తీసుకువెళ్లి ప్రజలు అంతిమ నివాళులు అర్పిస్తారు. నేడు సూర్యాపేట జిల్లాలోని తుంగతుర్తిలో ఆయన అంత్యక్రియలు జరుగుతున్నాయి. దామోదర్ రెడ్డి మృతికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, ఇతర నాయకులు సంతాపం తెలిపారు.

# గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**బూర్గంపాడు,(మనసులోమాట) అక్టోబర్ 4:** మారుమూల ఆదివాసి, గిరిజన గ్రామాలలో నివసిస్తున్న గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటీడీఏ ఎడిఎంహెచ్వో డాక్టర్ సైదులు అన్నారు.శనివారం ఐటీడీఏ పీవో బి.రాహుల్ ఆదేశాల మేరకు మొరంపల్లి బంజర పీహెచ్సీని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పీహెచ్సీకి వచ్చే రోగులకు అందిస్తున్న వైద్యం తీరును,రికార్డులను పరిశీలించారు. వర్షాకాలం నడుస్తున్నందున పీహెచ్సీ పరిధిలోని గిరిజన గ్రామాలలో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ ఇతర వైరల్ ఫీవర్స్ విజృంభించే అవకాశం ఉన్నందున పీహెచ్సీలలో పనిచేసే మెడికల్ ఆఫీసర్లు, వైద్య సిబ్బంది సమయపాలన పాటించి విధులు సక్రమంగా నిర్వహించాలని అన్నారు.ఐదు నెలలు నిండిన గర్భిణీ స్త్రీలకు తప్పనిసరిగా టిప్పా స్కానింగ్ చేయించే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. పీహెచ్సీలలో గర్భిణీ స్త్రీల నమోదు పెంచాలని, ప్రసూతి కోసం వచ్చే గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని నార్మల్ డెలివరీ అయ్యే విధంగా చూడాలని, పీహెచ్సీకి వచ్చే రోగుల పట్ల మర్యాద పాటించి వారికి సరైన వైద్య చికిత్సలు అందించి తగినన్ని మందులు అందించాలని అన్నారు. పీహెచ్సీ పరిధిలో పనిచేస్తున్న ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు ఇంటింటికి తిరిగి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునేలా అవగాహన కల్పించాలని, ఇంటి ముందు ఇంటి వెనక నీరు నిలువ ఉండకుండా జాగ్రత్తలు వహించేలా ప్రజలకు తెలియజేయాలని, డ్రైనేజీలలో మురికి నీరు నిల్వ ఉండుట వలన దోమలు ప్రబలి మలేరియా, టైఫాయిడ్, డెంగు వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున పీహెచ్ సి లలో సరిపడా మందులు అందుబాటులో ఉంచుకొని, మలేరియా డెంగ్యూ మరణాలు సంభవించకుండా చూడాలని అన్నారు.



## సైకిల్ దుకాణంలో అగ్నిప్రమాదం.. ఆరు దుకాణాలు దగ్ధం

**హైదరాబాద్,(మనసులోమాట) అక్టోబర్ 4:** సికింద్రాబా ద్ పరిధిలోని లోతుకుంట వద్ద సైకిల్ దుకాణంలో శనివారం అగ్నిప్రమాదంసంభవించింది. ఈ అగ్నిప్రమాదం ధాటికి ఆరు దుకాణాలు దగ్ధమయ్యాయి. భారీగా మంటలు ఎగిసిపడ్డాయి. దీంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే అగ్నిప్రమాదం జరిగినట్లు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. స్థానికుల సమాచారంతో రంగంలోకి దిగిన అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపుచేస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ ప్రమాదంలో ఎంత మేర



ఆస్తి నష్టం వాటిల్లిందో తెలియాల్సి ఉందని అధికారులు పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక

కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే పాయం..

**ఆళ్లపల్లి ,(మనసులోమాట) అక్టోబర్ 4:** వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు నాయకులు శనివారం ఎమ్మెల్యే వెంకటేశ్వర సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మణుగూరులోని కాంగ్రెస్ క్యాంప్ కార్యాలయంలో శనివారం వారిని పార్టీ కండువ కప్పి ఆహ్వానించినట్లు మండల కో ప్రచార కమిటీ అధ్యక్షులు వాసం శ్రీకాంత్ ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో వనపర్తి రమేష్, పోకల మహేష్ రెడ్డి, మల్లరాజు మంద సాయిరాజు, ప్రశాంత్, శ్రీరామ్, సంపత్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలలో భాగస్వాములుగా నూతనంగా యువత కాంగ్రెస్ పార్టీలో చేరడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అలాగే రాబోయే స్థానిక ఎన్నికలలో విజయదుందుభి మోగించడంలో యువత ప్రధాన పాత్ర పోషిస్తారని కాంగ్రెస్ పార్టీ వారందరికీ ఎప్పటికీ తోడుగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపిటిసి పరిక సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# జనగామలో వసూళ్లకు పాల్పడుతున్న నకిలీ పోలీసు అరెస్టు




**జనగామ టౌన్,(మనసులోమాట) అక్టోబర్ 4:** నకిలీ పోలీసుగా చలామణి అవుతూ మోసాలకు పాల్పడుతున్న ఓ యువకుడిని జనగామ పోలీసులు శనివారం అరెస్టు చేశారు. పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పట్టణ సీఐ సత్యనారాయణ రెడ్డి వివరాలు వెల్లడించారు. జనగామ పట్టణం బాలాజీ నగర్‌కు చెందిన కిరణ్ అనే యువకుడు కొన్ని రోజుల క్రితం పోలీస్ వాహనానికి డ్రైవర్‌గా పనిచేసి మానేశాడు. అనంతరం కుమారస్వామి పేరిట నకిలీ పోలీసు గుర్తింపు కార్డు తయారు చేసుకుని మోసాలు చేయడం ప్రారంభించాడు. జనగామ చుట్టుపక్కల ప్రధాన రహదారులపై వాహనదారులకు పోలీసునని చెబుతూ డబ్బు వసూళ్లకు పాల్పడుతున్నాడు. ఇటీవల జనగామలో యువతిని గ్యాంగ్ రేప్ చేసిన కేసులో ఇద్దరు నిందితులను కాపాడుతామని చెబుతూ పట్టణానికి చెందిన అన్వర్ అనే వ్యక్తి నుంచి రూ.2.5 లక్షలు డిమాండ్ చేశాడు. అన్వర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. శనివారం నిందితుడు కిరణ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకొని ప్రశ్నించగా నేరాలను అంగీకరించాడు. నిందితుడు వద్ద నుంచి ఒక చరవాణి, నకిలీ పోలీసు గుర్తింపు కార్డును స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. సమావేశంలో పట్టణ ఎస్ఐ భరత్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ స్థలంలో ఆక్రమణలు..

# కొండాపూర్‌లో 36 ఎకరాల్లో హైడ్రా కూల్చివేతలు



కొండాపూర్, **(మనసులోమాట) అక్టోబర్ 4:** హైదరాబాద్‌లోని కొండాపూర్‌లో హైడ్రా కూల్చివేతలు చేపట్టింది. ఆర్టీఏ కార్యాలయం పక్కన భిక్షపతి నగర్‌లో ఉన్న 36 ఎకరాల ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలను హైడ్రా సిబ్బంది తొలగించారు. భారీ పోలీసు బందోబస్తు నడుమ కూల్చివేతలు చేపట్టారు. కూల్చివేతల వద్దకు ఎవరినీ అనుమతించలేదు. రెండు కిలోమీటర్ల దూరంలోనే బారికేడ్లను ఏర్పాటు చేసి స్థానికులను అడ్డుకున్నారు. ఈ భూమిని కొంతమంది కబ్జా చేశారు. ఈ విషయమై హైకోర్టు తీర్పు మేరకు హైడ్రా ఆక్రమణల తొలగింపును చేపట్టింది. తాత్కాలిక షెడ్లను ఏర్పాటు చేసి వ్యాపారం చేసుకుంటున్న వారిని ఖాళీ చేయించింది. చుట్టూ కంచె వేసి ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ బోర్డులు ఏర్పాటు చేసింది. సర్వే నంబర్ 59లోని ఈ భూముల విలువ రూ.3,600 కోట్లు ఉంటుందని అధికారులు తెలిపారు. మరోవైపు 60 ఏళ్లుగా తమ అధీనంలో భూములున్నాయని రైతులు చెబుతున్నారు

### పూడ్చినా.. కాల్చినా కాలుష్యమే..

# తొలగించిన ఫైబర్ కేబుళ్లపై తదుపరి చర్యలేవీ?



**తొలగించిన ఫైబర్ కేబుళ్లపై తదుపరి చర్యలేవీ**

**జీహెచ్ఎంసీ, విద్యుత్తుశాఖల నిర్లక్ష్యం**

, హైదరాబాద్, **(మనసులోమాట) అక్టోబర్ 4:** : జీహెచ్ఎంసీ, విద్యుత్తుశాఖల నిర్లక్ష్యం.. జవహర్‌నగర్ డంపింగ్ యార్డులో చిచ్చు రేపుతోంది. నిబంధనలకు విరుద్ధంగా టన్నులకొద్దీ ఫైబర్ ఆప్టిక్ కేబుళ్లు చెత్తకుప్పల్లో కలుస్తున్నాయి. వాటిని విద్యుదుత్పత్తికేంద్రంలో మండిస్తే తీవ్ర వాయుకాలుష్యం ఏర్పడుతుంది. నేలలో పూడ్చితే భూమి విషతుల్యమై భూగర్భ జలాలు పాడవుతాయి. ఇప్పటికైనా అధికారులు ఈ సమస్యపై దృష్టి పెట్టి ఫైబర్ ఆప్టిక్ కేబుళ్ల వ్యర్థాలను రీసైక్లింగ్ కేంద్రాలకు తరలించే విధానం రూపొందించాలని నిపుణులు సూచిస్తున్నారదు ర్ఘట నతో తొలగింపు.. ఇటీవల రామంతాపూర్‌లో ఫైబర్ ఆప్టిక్ కేబుళ్ల వల్ల విద్యుదాఘాతంతో ఐదుగురు మరణించారనే కారణంతో విద్యుత్తుశాఖ ప్రజాభద్రత దృష్ట్యా నగరవ్యాప్తంగా కేబుల్ వైర్ల తొలగింపు చేపట్టింది. సగం వ్యర్థాలను సబ్‌స్టేషన్లకు తరలించి కుప్పలుగా పోశారు. మిగతావాటిని రోడ్లపైనే వదిలేశారు. ఒకట్రెండురోజుల తర్వాత బల్దియా సిబ్బంది వాటిని డంపింగ్‌యార్డుకు పంపించారుతీవ్ర ప్రమా దం.. కేబుళ్లలో ప్లాస్టిక్‌తోపాటు సిలికాన్, జెర్మానియం డయాక్సైడ్, ఫాస్పరస్ పెంటాక్సైడ్ వంటి మూలకా లుంటాయి. డంపింగ్‌యార్డుకు చేరుకునే ఆయా కేబుళ్లు సహజంగానే పొడిచెత్తలో కలిసి విద్యుదుత్పత్తి కేంద్రంలో బూడిదవుతాయి. తీగలను మండించడంవల్ల గాలి కాలుష్యం ఏర్పడుతుంది. వాటి నుంచి వచ్చే బూడిదా ప్రమాదమే. చెత్తకుప్పలపైకి వెళ్లే వాహనాలు అదుపుతప్పకుండా అధికారులు ఆ బూడిదతో తాత్కాలిక రోడ్లు వేస్తుంటారు. వర్షాలొచ్చినప్పుడు ఆబూడిదంతా భూమిలోకి ఇంకిపోతుంది. బూడిదలోని కాలుష్య కారకాలు నేలనువిషతుల్యం చేస్తాయిఏం చేయాలంటే. ఫైబర్ ఆప్టిక్ కేబుళ్లను డిజిటల్ వ్యర్థాలంటారు. నిబంధనల ప్రకారం రీసైక్లింగ్ కేంద్రాలకు తీసుకెళ్లాలి. పైనున్న రబ్బరు తొలిచి లోపలి తీగలను వేరు చేయాలి. ఆ తీగలను దుండిగల్‌లోని ప్రమాదకర వ్యర్థాల నిర్వహణ కేంద్రానికి అప్పగించాలి. నెలల కిందట బల్దియాలో చర్చ జరిగింది. అయినా బల్దియా పారిశుద్ధ్య విభాగం ఆ దిశగా చర్యలు తీసుకోలేదు.

# స్థలం సర్కారుది.. పట్టా ప్రైవేటుది..

### రూ.500 కోట్ల విలువ.. స్థిరాస్తి సంస్థ భారీ పన్నాగం




హైదరాబాద్, (మనసులోమాట) అక్టోబర్ 4: రాజధానికి అత్యంత సమీపంలోని ఇబ్రహీంపట్నం మండలం కొంగర కలాన్ గ్రామంలోని సుమారు 100 ఎకరాల ప్రభుత్వ భూమి. ప్రస్తుతం ఎకరా రూ.5 కోట్లు పలుకుతోంది. అంటే విలువ రూ.500 కోట్లు. ఆ భూమిని అక్రమార్కులు రియల్ సంస్థ పేరు మీద రికార్డుల్లో నమోదు చేయించుకున్నారు. ఇప్పుడు హద్దులు పాతి సొంతం చేసుకునేందుకు పావులు కదుపుతున్నారు.

నాటి నేతల ఆశీస్సులతో..

కొంగరకలాన్ గ్రామంలోని వ్యవసాయ సీలింగ్ భూములపై కొందరు అక్రమార్కుల కన్ను పడింది. సీలింగ్ పరిమితిలోని భూముల యజమానులతో మాట్లాడి వాటిని మినహాయింపజేస్తామని, తమకు విక్రయించాలంటూ ఒప్పందం కుదుర్చుకున్నారు. రెవెన్యూ ఉన్నతాధికారులు, గత ప్రభుత్వంలోని ముగ్గురు ప్రజాప్రతినిధుల ఆశీస్సులతో సీలింగ్ నుంచి వాటికి మినహాయింపు తెప్పించుకున్నారు.

ఎలా చేశారంటే..ఈ వ్యవహారం వెనుక ముగ్గురు రెవెన్యూ అధికారులు కీలకపాత్ర పోషించినట్టు తెలిసింది. కిందిస్థాయి అధికారి ఒకరు, ఒక డివిజన్ అధికారి, ఒక జిల్లా రెవెన్యూ ఉన్నతాధికారి అంతా తామై వ్యవహరించారని విశ్వసనీయ సమాచారం ఐదేళ్ల కిందటి వరకు ఈ భూములు 22ఏ షెడ్యూలు నిషేధిత జాబితాలో ఉన్నాయని ఇబ్రహీంపట్నం తహసీల్దారు ధ్రువీకరించి రికార్డుల్లో నమోదు చేశారు రియల్ సంస్థ ప్రతినిధులు భూ యజమానులను తెరపైకి తీసుకొచ్చారు. అవి సీలింగ్ భూములు కావని.. తామూ, తమ కుటుంబ సభ్యులందరూ పంచుకున్నామంటూ రంగారెడ్డి కలెక్టర్, ఇబ్రహీంపట్నం ఆర్డీవోకు సమాంతరంగా దరఖాస్తులు సమర్పించారు. భూ యజమానుల దరఖాస్తులను పరిశీలించిన ఆర్డీవో వాటిని జిల్లా ట్రైబ్యునల్‌కు పంపించారు. సరిగ్గా ఇక్కడే ఒక రెవెన్యూ అధికారి, ఒక జిల్లా రెవెన్యూ అధికారి రంగప్రవేశం చేశారు. రెవెన్యూ అధికారి ట్రైబ్యునల్‌లో నిర్ణయం తీసుకునే అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి భూ యజమానుల కోరిక మేరకు సీలింగ్ పరిమితి నుంచి మినహాయింపు ఇప్పించారు. పక్కా రికార్డులుండేలా జిల్లా రెవెన్యూ అధికారి సూచనలతో ధరణి రికార్డుల్లో రియల్ సంస్థ, ప్రతినిధుల పేర్లను నమోదు చేయించారు.

చర్యలకు సీఎంవో ఆదేశం..

# పల్లెలకు నిధులు



కరీంనగర్ **(మనసులోమాట) అక్టోబర్ 4:** గ్రామాల అభివృద్ధికి ఖర్చు చేసిన నిధులను ఎట్టకేలకు రాష్ట్ర సర్కారు విడుదల చేసింది. జిల్లాకు రూ.2.50 కోట్లు అందాయి. గత ప్రభుత్వ హయాం నుంచి గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసిన సర్పంచులు బిల్లులు చెల్లించాలని, గ్రామ పంచాయతీ కార్యదర్శులు గ్రామంలో ఖర్చు చేసిన నిధుల విడుదలకు విజ్ఞప్తులు చేస్తూ వస్తున్నారు. పండగ ఏర్పాట్లు చేయడానికి కూడా ఇబ్బంది పడ్డారు. దసరా నేపథ్యంలో పెండింగ్‌లోని నిధుల్లో కొంత వరకు విడుదల చేసిం2024 నుంచి 15వ ఆర్థిక సంఘం నిధులు రాకపోవటంతో జిల్లాకు రూ.60 కోట్ల వరకు బకాయిలున్నాయి. సాధారణ నిధులు రూ.9 కోట్లు వాడుకోలేని పరిస్థితి నెలకొంది. రాష్ట్ర ఆర్థిక కార్పొరేషన్ నిధులూ 2023 నుంచి రావటం లేదు. కేవలం పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది జీతాలు మాత్రమే టీఎస్ బీపాస్ ఖాతాలో వేస్తూ వస్తున్నారుసర్పంచుల పదవీకాలం పూర్తయి ఏడాదిన్నర గడుస్తోంది. అప్పటి నుంచి పల్లెలు నిధుల లేమితో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. సకాలంలో పారిశుద్ధ్య సిబ్బందికి జీతాలు అందకపోవడంతోపాటు గ్రామాల్లో మరమ్మతులు, వీధి దీపాలకు, విద్యుత్తు బిల్లులు, ట్రాక్టర్ ఈఎంఐలు, డీజిల్ బిల్లులకు కార్యదర్శులు బయట అప్పులు తీసుకొచ్చి పనులు చేయిస్తున్నారు. తాజా మాజీ సర్పంచులు మన ఊరు మన బడి కింద పాఠశాలల భవనాలు, సీసీ రహదారులు, ఇతర అభివృద్ధి పనులు చేయించారు. ఏడాదిన్నరగా వారు సైతం బిల్లుల మంజూ రు కోసం ఎదురు చూస్తున్నారు. ఎట్టకేలకు వారు సమర్పించిన పలు చెక్కులకు నిధులు జమయినట్లు తాజా మాజీ సర్పంచులకు, గ్రామ కార్యదర్శుల చరవాణులకు సందేశాలు అందుతున్నాయిఅధికారి ఏమన్నారంటేజిల్లా పంచాయతీ అధికారి వి.జగదీశ్వర్ మాట్లాడుతూ.. జిల్లావ్యాప్తంగా పెండింగ్‌లోని బిల్లుల కోసం ప్రభుత్వం రూ.2.50 కోట్లు విడుదల చేసిందన్నారు. దీంతో మాజీ సర్పంచులు, కార్యదర్శులు ఆనందం వ్యక్తం చేశారన్నారు. ఆ నిధులు వారి వారి ఖాతాల్లో జమ అవుతున్నాయని ఆయన వివరించారు.

### చిరుమొగ్గలను తుంచకు..

# పసిడి ఆశలను చంపకు



**నిజామాబాద్ (మనసులోమాట) అక్టోబర్ 4:** ఆడపిల్ల పుడితేనే కొందరు ఈసడించు కుంటున్నారు. పుట్టేది ఆడబిడ్డ అని తెలియగానే భ్రూణ హత్యలకు ఒడిగడుతున్న వారూ లేకపోలేదు. పోషణ భారమని భావించి ఆడ శిశువలను విక్రయిస్తున్న ఉదంతాలూ ఆందోళనకు గురిచేస్తున్నాయి. తరచూ వెలుగుచూస్తున్న ఇలాంటి ఘటనలను చూసి ఆ యువకుడు చలించిపోయాడు. తనవంతుగా ఆడబిడ్డలను సంరక్షిం చేందుకు ప్రచారం చేయాలని సంకల్పించాడు. అందుకు తన కారునే ప్రచారాస్త్రంగా మలచుకుని ముందుకు సాగుతున్నారు నిజామాబాద్ అంబేద్కర్‌కాలనీకి చెందిన శ్రీనివాస్. శ్రీనివాస్ నివాసం ఉండే కాలనీలో ఓ వ్యక్తి 2016 వ సంవత్సరంలో.. మగసంతానం కలగలేదని, ఆడ పిల్ల భారమని తలిచి తన కుమార్తెను కిరాతకంగా చంపేశాడు. ఆ సమయంలోనే శ్రీనివాస్ ఆడపిల్లల ప్రాధాన్యం గురించి ప్రచారానికి శ్రీకారం చుట్టి అందరినీ ఆకట్టుకుంటున్నారు. తన కారుపై 'ఇంటి వారసుడి కోసం నెలలు నిండని ఆడపిల్లలను చంపకండి', 'భ్రుణహత్యలను నివారించండి, ఆడ పిల్లలను, వారి ఆశలు, ఆశయాలను కాపాడండి' అంటూ తన కారుపై రాయించి ప్రచారం చేస్తున్నారు.

# ప్రకృతి వనాల కబ్జాకు పన్నాగం

### ఎదిర సమీపంలో అధ్వానంగా ఉన్న పట్టణ ప్రకృతి వనం




**పాలమూరు (మనసులోమాట) అక్టోబర్ 4:** నగరపాలక సంస్థ పరిధిలో ఐదేళ్ల కిందట ఏర్పాటు చేసిన పట్టణ ప్రకృతి వనాలు మాయమవుతున్నాయి. చాలాచోట్ల వెంచర్లలో స్థిరాస్తి వ్యాపారులు వదిలిన పదిశాతం ఖాళీ స్థలాల్లో వీటిని ఏర్పాటు చేశారు. ఆలోచన బాగానే ఉన్నా నగరపాలక సంస్థ క్షేత్రస్థాయిలో సంరక్షణకు చర్యలు చేపట్టకపోవడంతో అవి కబ్జాకు గురవుతున్నాయి. తాత్కాలిక కంచెలునగరపాలక సంస్థ రికార్డుల ప్రకారం 1, 2, 3, 4, 5, 9, 10, 11, 13, 22, 25, 33 డివిజన్ల పరిధిలో 33 చోట్ల వెంచర్లలో 10 శాతం ఖాళీ స్థలాల్లో పలుచోట్ల పట్టణ ప్రకృతి వనాలు ఏర్పాటు చేశారు.

మరికొన్ని స్థలాల చుట్టూ తాత్కాలిక కంచెలు నిర్మించి వదిలేశారు. కనీసం పార్కు స్థలం ఉందనే బోర్డైనా పాతలేదు. దీన్ని అదునుగా చేసుకొని స్థిరాస్తి వ్యాపారులు ఖాళీ స్థలాలు ఆక్రమించి ప్లాట్లుగా మార్చేందుకు పావులు కదుపుతున్నారు. పట్టణ ప్రకృతి వనాలు ఉన్నచోట ఎలాంటి రక్షణ చర్యలు లేవు. నాటిన మొక్కలు వృక్షాలుగా మారాయి. రాత్రిళ్లు ఆ ప్రదేశాలు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయి. చుట్టూ రక్షణ గోడలు నిర్మించి గేట్లు ఏర్పాటు చేయాలని, లోపల వాకింగ్ ట్రాక్‌లు నిర్మిస్తే ఉదయం, సాయంత్రం నడకకు ఉపయోగపడతాయని ఆయా కాలనీల ప్రజలు కోరుతున్నారు.

# కష్టపడి పని చేద్దాం విజయాన్ని సాధిద్దాం: పాడి కౌశిక్‌రెడ్డి



హుజూరాబాద్ **(మనసులోమాట) అక్టోబర్ 4:** రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ, గ్రామపంచాయతీ ఎన్నికల్లో అందరం కలిసికట్టుగా పనిచేసి విజయాన్ని సాధించాలని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శనివారం హుజూరాబాద్‌లోని ఎస్సార్ కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మాజీ సీఎం ముఖ్యమంత్రి కేసీఆర్.. రైతును రాజుగా చేయాలన్న తపనతో వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గుండెల్లో పెట్టుకుని చూసుకున్నారన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అదే రైతుల గుండెలపై తన్నిందని ఆవేదన వ్యక్తం చేశారు. నాట్లు వేసి వ్యవసాయ క్షేత్రం వద్ద పనులు చేసుకోవాల్సిన రైతులు.. కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థ పాలనతో యూరియా కేంద్రాల ఎదుట రోడ్లపై పడిగాపులు కాస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### జ్ఞాపకశక్తిలో చిచ్చరపిడుగు.. అక్షర



నిజామాబాద్, **(మనసులోమాట) అక్టోబర్ 4:** నిజామాబాద్ నగరానికి చెందిన మూడేళ్ల అక్షర జ్ఞాపకశక్తిలో రాణించి సూపర్ టాలెంటెడ్ కిడ్ అవార్డు అందుకుంది. శ్లోకాలను వేగంగా పఠించడంతోపాటు 50 దేశాల రాజధానులు, దేశంలోని సౌర వ్యవస్థలోని గ్రహాలు, వాటి వివరాలను చెప్పడంలో దిట్టగా పేరు సంపాదించింది. బుక్ ఆఫ్ రికార్డులో ప్రతిభచాటింది. అనంతరం ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ పరీక్ష నిర్వహించింది. ఆ సంస్థ ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు రికార్డు సమయంలో సమాధానం చెప్పి 3 సంవత్సరాల 8 నెలల చిన్నారిగా అక్షర సూపర్ టాలెంటెడ్ కిడ్ అవార్డును దక్కించుకుందని ఆమె తాతయ్య రమేశ్, అమ్మమ్మ సునీత తెలిపారు. చిన్నారి తల్లిదండ్రులు సాహితీ, రాహుల్ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగులు. ఈ అవార్డుకు సంబంధించిన పత్రం శుక్రవారం పోస్టు ద్వారా అందినట్లు అక్షర తాతయ్య రమేశ్ తెలిపారు.

### ఉబికి వస్తున్న జలం

**రాచర్ల గొల్లపల్లి (మనసులోమాట) అక్టోబర్ 4:** మెట్ట ప్రాంతమైన రాజన్న సిరిసిల్ల జిల్లాలో గొట్టపుబావులు, బావులు(ఓపెన్ వెల్స్) వ్యవసాయానికి ప్రధాన జీవనాధారం. ఈ ఏడాది వానాకాలం సీజన్ ప్రారంభంలో వర్షాలు ముఖం చాటేసిన ప్పటికీ జులై, ఆగస్టు మాసాల్లో కురిసిన భారీ వర్షాలకు అత్యధికశాతం చెరువులు, కుంటలు జలకళ సంతరించు కున్నాయి. వాగుల్లో వరదనీరు ఉద్ధృతంగా ప్రవహించింది. దీంతో జిల్లాలో భూగర్భజల మట్టాలు ఉబికి వస్తున్నాయి. ఆగస్టు మాసం నుంచి సెప్టెంబరు వరకు నెల రోజుల వ్యవధిలోనే సగటు భూగర్భజల మట్టాలు 2.51 మీటర్ల పెరగడం విశేషం. సాగునీరు సమృద్ధిగా లభిస్తుండడంతో ప్రస్తుత పంటకాలంతోపాటు వచ్చే యాసంగిలోనూ సాగునీటికి ఢోకా ఉండబోదని అన్నదాతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. రైతులకు ఊర ఈ ఏడాది సమృద్ధిగా వర్షాలు కురవగా భూగర్భజల మట్టాలు ఆశించిన స్థాయిలో వృద్ధిచెందడంతో రైతులు ఊరట చెందుతున్నారు. ఈ వానాకాలం సీజన్‌తోపాటు రాబోయే యాసంగిలోనూ తాగు, సాగునీటికి ఎలాంటి కొరత ఉండబోదని చెబుతు న్నారు జిల్లాలో అక్టోబరు 3 నాటికి సగటున 736.7 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా 813.7 మిల్లీమీటర్లు కురిసింది. 10 శాతం అదనపు వర్షపాతం నమోదైంది. మండలంలో లోటు వర్షాలు పడ్డాయి ఆశించిన స్థాయిలో వర్షాలు కురవడం వల్ల నీటి వనరులు జలకళతో ఉట్టిపడుతుండగా అదే స్థాయిలో భూగర్భజల మట్టాలు వృద్ధిచెందుతుండటం పంటల సాగుకు అనుకూలమవుతోంది.

# కష్టాలు తీరే 'దారి' చూపారు



**కందనూలు, (మనసులోమాట) అక్టోబర్ 4:** జిల్లాలోని పలు గ్రామాలకు, తండాలకు వెళ్లే మట్టి రహదారులు అధ్వానంగా ఉన్నాయని, వాటిని బాగు చేయాలని స్థానికులు ఎన్నోసార్లు అధికారులకు, రాజకీయనాయకులకు ఫిర్యాదులు చేశారు. ఎవరూ పట్టించుకోకపోవడంతో స్థానికులే ముందుకొచ్చారు. తమరాతను తామే రాసుకోవాలనుకున్నారు. ఒక్కటిగా శ్రమించి రోడ్ల నిర్మాణాలు చేపట్టారు. అందరిలోనూ స్ఫూర్తిని నింపారు. జిల్లాలోని పదర, ఊర్కొండ మండలాల్లో దాతలు ముందుకు వచ్చి వర్షాకాలంలో స్థానిక ప్రజలు పడుతున్న అవస్థలు గమనించి మట్టి రహదారుల నిర్మాణానికి శ్రీకారం చుట్టి వాటిని బాగు చేశారుముందుకొచ్చిన ఆటోడ్రైవర్ : పదర మండల కేంద్రంలో ఏటా అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. బస్టాండ్ వద్ద అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తారు. బస్టాండ్ నుంచి గ్రామంలోకి వెళ్లే రహదారి పూర్తిగా మూసుకుపోవడంతో గ్రామస్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమస్యను పలుమార్లు ప్రజా ప్రతినిధుల, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదు. ప్రజల కష్టాలను గమనించి అదే గ్రామానికి చెందిన డ్రైవర్ ఆంజనేయులుయాదవ్ రూ.60 వేల ఖర్చుతో 300 మీటర్ల పొడవైన మట్టి రహదారిని నిర్మించారు. దీంతో పొలాలకు రైతులు, శివాలయానికి వెళ్లే భక్తులు సంతోషించి ఆయన కృషిని అభినందించారు3 కి.మీ. వరకు మట్టిఊర్కొండ మండలంలోని అమ్మపల్లి తండా నుంచి మఠంతండా వరకు సరైన రహదారి సౌకర్యం లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆ తండాకు ద్విచక్ర వాహనం వెళ్లలేని పరిస్థితి. రోడ్డు నిర్మించాలని స్థానికులు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారానికి మాత్రం నోచుకోలేదు. దీంతో కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి సొంత నిధులు సుమారు 30 వేల వరకు ఖర్చు చేసి దాదాపు 3 కిలో మీటర్ల మేరకు మట్టిపోసి రహదారిని చదును చేయించారు. ప్రస్తుతం తండా వరకు మట్టి రహదారి ఏర్పడటంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పాత రూల్స్‌కు గుడ్‌బై.. అక్టోబర్ 4 నుంచి చెక్ క్లియరెన్స్‌కు కొత్త విధానం

చెక్ క్లియరెన్స్ ప్రక్రియలో అక్టోబర్ 4 నుంచి సంచలన మార్పులు రాబోతున్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకొత్త నిబంధనలను అమలు చేయబోతోంది. దీని ద్వారా చెక్‌లు ఇకపై గంటల్లోనే క్లియర్ అవుతాయి.చెక్ క్లియరెన్స్‌విషయంలో అక్టోబర్ 4, 2025 నుంచి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్త నిబంధనలను అమలు చేయనుంది. ఈ కొత్త విధానం ద్వారా చెక్‌లు కేవలం కొన్ని గంటల్లోనే క్లియర్ అవుతాయి. గతంలో చెక్‌లు క్లియర్ కావడానికి రెండు పని దినాలు పట్టేవి. కానీ, అక్టోబర్ 4 నుంచి అమలులోకి వచ్చే కొత్త విధానంతో, ఒకే రోజులో కొన్ని గంటల్లోనే మీ చెక్ క్లియర్ అవుతుం%ఈ విధానం చెక్ ట్రంకేషన్ సిస్టమ్‌ఆధారంగా పనిచేస్తుంది. లో చెక్‌ను భౌతికంగా బ్యాంకుకు పంపాల్సిన అవసరం లేదు. చెక్ ఫొటో వివరాలు డ్రాయీ బ్యాంకుకు పంపబడతాయి. దీని వల్ల క్లియరెన్స్ వేగవంతం అవుతుంది. బ్యాంక్, బ్యాంక్ వంటి ప్రైవేట్ బ్యాంకులు ఈ మార్పును స్వాగతిస్తూ, తమ కస్టమర్లకు కొత్త విధానాల గురించి సమాచారం అందిస్తున్నాం అవ్వండభద్రత కూడచెక్‌ల భద్రతను పెంచడానికి %=దీ×% పాజిటివ్ పే సిస్టమ్‌ను తప్పనిసరి చేసింది. ఈ విధానంలో రూ.50,000 కంటే ఎక్కువ విలువైన చెక్‌ల కోసం కస్టమర్లు ముందుగానే కొన్ని వివరాలు బ్యాంకుకు సమర్పించాలి. వాటిలో అకౌంట్ నంబర్, చెక్ నంబర్, చెక్ తేదీ, చెక్ మొత్తం లబ్ధిదారుడి పేరు తెలియజేయాలి. ఈ వివరాలను చెక్ డిపాజిట్ చేయడానికి కనీసం 24 పని గంటల ముందు బ్యాంకుకు ఈ-మెయిల్ ద్వారా పంపించాబ్యాంక్ వాటిని ధృవీకరించిన తర్వాత చెక్ వివరాలు సరిపోలితే క్లియర్ అవుతుంది. ఒకవేళ వివరాలు సరిపోలకపోతే చెక్ తిరస్కరించబడుతుంది. మీరు మళ్లీ వివరాలను సమర్పించాల్సి ఉంటుంది. రూ.5లక్షల కంటే ఎక్కువ విలువైన చెక్‌లకు పాజిటివ్ పే సిస్టమ్ తప్పనిసరి. అయితే రూ.50,000 పైన ఉన్న చెక్‌లకు దీనిని ఉపయోగించమని బ్యాంకులు సిఫార్సు చేస్తున్నాయిచెక్ బౌన్స్ కాకుండా జాగ్రత్తల చెక్ బౌన్స్ కాకుండా ఉండాలంటే మీ బ్యాంక్ ఖాతాలో తగినంత బ్యాలెన్స్ ఉంచుకోవాలి. అలాగే, చెక్‌లోని వివరాలను కూడా జాగ్రత్తగా నింపాలి మొత్తాన్ని అక్షరాల్లో, అంకెల్లో సరిగ్గా రాయాలి చెక్ తేదీ సరైనదిగా ఉందో లేదో చూసుకోవాలి లబ్ధిదారుడి పేరు, మొత్తంలో ఎలాంటి దిద్దుబాట్లు ఉండకూడ మీ సంతకం బ్యాంక్ రికార్డులతో సరిపోలాలి ఈ చిన్న జాగ్రత్తలు మీ చెక్ తిరస్కరణను నివారిస్తాయికొత్త విధానం దశ ఈ కొత్త విధానాన్ని రెండు దశల్లో అమలు చేయనుంది. మొదటి దశ అక్టోబర్ 4, 2025 నుంచి మొదలవుతుంది. రెండో దశ




జనవరి 3, 2026 నుంచి అమలు చేయనున్నారు. ఈ కొత్త విధానం చెక్ క్లియరెన్స్‌ను వేగవంతం చేయడమే కాకుండా, మీ లావాదేవీలను మరింత సురక్షితం చేస్తుంది. కస్టమర్లు తమ చెక్ వివరాలను జాగ్రత్తగా నింపడం, పాజిటివ్ పే సిస్టమ్‌ను ఉపయోగించడం ద్వారా పూర్తి ప్రయోజనాన్ని పొందవచ్చు.

# మార్కెట్‌కు ఆర్‌బీఐ జోష్

%ముంబై: ఈక్విటీ మార్కెట్లో ఆర్‌బీఐ పాలసీ ఉత్తేజం నింపింది. వడ్డీరేట్లు యథాతథంగా కొనసాగించడంతో పాటు ఈ ఏడాదికి వృద్ధిరేటు అంచనాను 6.8 శాతానికి పెంచడం సెంటిమెంట్ బలపడేందుకు దోహదపడింది. దీనికి తోడు ప్రపంచ మార్కెట్లలో సానుకూల ధోరణులు, క్రూడాయిల్ ధరల తగ్గుదలతో ఇన్వెస్టర్లు తక్కువ రేట్లకు అందుబాటులో ఉన్న నాణ్యమైన షేర్ల కొనుగోలుకు ఉత్సా హం చూపారు. ప్రధానంగా వడ్డీరేట్ల ప్రభావానికి లోనయ్యే రంగాల షేర్లు లాభాల బాట పట్టాయి. ఎనిమిది రోజుల వరుస నష్టాలకు తెర దించిన సెన్సెక్స్ 715.69 పాయింట్ల లాభంతో 80,893.31 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 225.20 పాయింట్ల లాభంతో 24,836.30 వద్ద ముగిసింది. ప్రధానంగా బ్యాంకింగ్, ఆటో, రియల్టీ కౌంటర్లలో కొనుగోళ్లు జోరుగా సాగాయి. బ్యాంకెక్స్ 1.44్న లాభపడి 62,401.58 పాయింట్లకు చేరింది. ఆటో ఇండెక్స్ 0.74్న, రియల్టీ ఇండెక్స్ 1.11్న వృద్ధిని నమోదు చేశాయి. రంగాల వారీ సూచీలన్నీ కూడా లాభాల్లో ముగిశాయి అమెరికన్ డాలర్ మారకంలో రూపాయి జీవితకాల కనిష్ట స్థాయిల నుంచి 9 పైసలు కోలుకుని 88.71 వద్ద ముగిసింది. మంగళవారం విదేశీ ఇన్వెస్టర్లు రూ.2,327 కోట్ల విలువ గల షేర్లను విక్రయించారు.ఎల్‌జీ ఇష్యూ ధర శ్రేణి రూ.1080-114ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఈ నెల 7వ తేదీన ప్రారంభించనున్న రూ.11,607 కోట్ల విలువ గల ఐపీఓలో షేరు ధర శ్రేణిని రూ.1080-రూ.1140గా ప్రకటించిందిపసిడి ధర రూ.1,21,10న్యూఢిల్లీ: బులియన్ మార్కెట్‌లో ర్యాలీ కొనసాగుతోంది. బుధవారం ఢిల్లీలో 10 గ్రాములు మేలిమి (24 కేరట్స్) బంగారం ధర రూ.1,100 పెరిగి రికార్డు స్థాయిలో రూ.1,21,100కు చేరింది. కిలో వెండి ధర



మాత్రం ఎదుగూ బొదుగు లేకుండా రూ.1,50,500 వద్ద కొనసాగింది. అంతర్జాతీయ మార్కెట్‌లోనూ ఔన్స్ (31.10 గ్రాములు) పసిడి ధర 3,895.33 డాలర్లకు చేరి సరికొత్త రికార్డు నమోదు చేసిందినేడు సెలవదసరా పర్వదినం, గాంధీ జయంతిని పురస్కరించుకుని గురువారం మార్కెట్లకు సెలవు. ఈక్విటీ, బులియన్, ఫారెక్స్, కమోడిటీ మార్కెట్లు పనిచేయవు.

# : బాండ్ల ద్వారా రూ 355 కోట్లు శాంప్రి న్యూట్రిషన్స్




%న్యూఢిల్లీ: హైదరాబాద్ కేంద్రంగా పనిచేసే శాంప్రి న్యూటిషన్స్ కంపెనీ ఫారిన్ కరెన్సీ కన్వర్టబుల్ బాండ్స్ (ఎఫ్‌సీసీబీ) ద్వారా నాలుగు కోట్ల డాలర్లు (సుమారు రూ.355.06 కోట్లు) సమీకరించనుంది. కంపెనీ డైరెక్టర్ల బోర్డు సమావేశం ఇందుకు ఆమోదం తెలిపింది. ఇందుకోసం ఒక్కోటి లక్ష డాలర్ల ముఖ విలువ ఉండే 400 ఎఫ్‌సీసీబీలను జారీ చేయనుంది. ఈ నిధులను ఈజిప్టు, లైబీరియాతో సహా ప్రపంచవ్యాప్తంగా వ్యాపార విస్తరణ కోసం వినియోగించనున్నట్లు కంపెనీ తెలిపింది.

## బంగారం ధర మరింత పైకి..
## ఈ రోజు బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..



బంగారం ధర రోజూ పెరుగుతూ సరికొత్త రికార్డులను నమోదు చేస్తోంది. భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతుండడంతో బంగారానికి డిమాండ్ పెరుగుతోంది డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి క్షీణిస్తుండడం కూడా బంగారం పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ రోజు (అక్టోబర్ 5న) 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 1, 19, 400కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 1, 09, 450కి చేరిందిఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 1, 19, 550కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 1, 09, 600కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1, 19, 400కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 1, 09, 450కి చేరింది (%+శీశ్రీ౹ు జూతీఅఐవ ఔఅ ఎఎఎవతీఖుఝి౹ు%). వెండి ధరలు నిన్నటితో పోల్చుకుంటే వంద రూపాయిల మేర తగ్గాయి. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం,

వెండి రేట్లను ఇప్పుడు తెలుసుకుందాం (%స్త్రశీశ్రీ౹ు ఝితీనివ్ బజూఝ్వం)దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం రేట్లు (10 గ్రాములకు) (24 క్యారెట్, 22 క్యారెట్ హైదరాబాద్‌లో రూ. 1, 19, 400, రూ. 1, 09, 45 విజయవాడలో రూ. 1, 19, 400, రూ. 1, 09, 450 ఢిల్లీలో రూ. 1, 19, 550, రూ. 1, 09, 600

ముంబైలో రూ. 1, 19, 400, రూ. 1, 09, 45 వడోదరలో రూ. 1, 19, 450, రూ. 1, 09, 50 కోల్‌కతాలో రూ. 1, 19, 400, రూ. 1, 09, 45 చెన్నైలో రూ. 1, 19, 400, రూ. 1, 09, 450 బెంగళూరులో రూ. 1, 19, 400, రూ. 1, 09, 45 కేరళలో రూ. 1, 19, 400, రూ. 1, 09, 450 పుణెలో రూ. 1, 19, 400, రూ. 1, 09, 45ప్రధాన నగరాల్లో వెండి ధరలు (కేజీకి హైదరాబాద్‌లో రూ. 1, 65, 00 విజయవాడలో రూ. 1, 65, 00 ఢిల్లీలో రూ. 1, 55, 00 చెన్నైలో రూ. 1, 65, 00 కోల్‌కతాలో రూ. 1, 55, 000 కేరళలో రూ. 1, 65, 00 ముంబైలో రూ. 1, 55, 00 బెంగళూరులో రూ. 1, 55, 0 వడోదరలో రూ. 1, 55, 00 అహ్మదాబాద్‌లో రూ. 1, 55, 000

# 6 నెలలురూ.23 లక్షల కోట్లు

న్యూఢిల్లీ: వర్తమాన ఆర్థిక సంవత్సరంలో దేశీయ స్టాక్ మార్కెట్ మూడడుగులు ముందుకు, ఆరడుగు లు వెనక్కి వేస్తోంది. సెప్టెంబరుతో ముగిసిన ఆరు నెలల కాలంలో బీఎసఈ మార్కెట్ క్యాప్ రూ.23 లక్షల కోట్లు ఆవిరైపోయి రూ.451.6 లక్షల కోట్ల కు చేరింది. అయినా గత ఆరు నెలల్లో సెన్సెక్స్ 4.6్న, నిఫ్టీ 3.7్న లాభపడ్డాయి. 2022-23 ఆర్థిక సంవత్సరం ప్రథమార్ధం తర్వాత సూ చీలు ఇంత కనిష్ఠ లాభాలతో ట్రేడవడం ఇదే మొదటిసారి. ఆ సమయంలో ఈ రెండు ప్రధాన సూచీలు దాదాపు రెండు శాతం వరకు నష్టపోయాయి. అయితే గత ఆరు నెలల్లో నిఫ్టీ మిడ్‌క్యాప్-100, నిఫ్టీ స్మాల్‌క్యాప్-100 సూచీలు మాత్రం తొమ్మిది శాతం వరకు లాభాలు పంచాయిఆదుకుంటున్న డీఐఐలు : అంతర్జాతీయ ఉద్రిక్తతలతో విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పీఐ) గత ఆరు నెలల్లో దాదాపు రూ.37,000 కోట్ల పెట్టుబడులను వెనక్కి తీసుకున్నారు. భారత్ కంటే చైనా మార్కెట్ చౌకగా ట్రేడవడం ఇందుకు దోహదం చేస్తోంది. ఎఫ్‌పీఐలు అమ్మకాలు చేస్తుంటే దేశీయ సంస్థలు (డీఐఐ) మాత్రం మార్కెట్‌ను ఆదుకుంటున్నాయి. గత ఆరు నెలల్లో ఈ సంస్థలు దాదాపు రూ.4 లక్షల కోట్ల విలువ చేసే షేర్లను కొనుగోలు చేసినట్టు అంచనా. డీఐఐలు ఆదుకోకపోతే సెన్సెక్స్, నిఫ్టీ భారీ నష్టాలకు లోనయ్యేవిసత్తా చాటిన రంగాలు: గత ఆరు నెలల్లో ఆటోమొబైల్, ప్రభుత్వ రంగ బ్యాంకులు, మెటల్ కంపెనీల షేర్ల మాత్రం మదుపరులకు మంచి లాభాలే పంచాయి. ఐటీ, సిమెంట్, ఎఫ్‌ఎంసీజీ కంపెనీల షేర్లు మాత్రం బేర్‌మంటున్నాయి. ఐటీ ఇండెక్స్ దాదాపు తొమ్మిది శాతం నష్టపోయిందిదేశీయ స్టాక్ మార్కెట్ వరుసగా ఎనిమిదో రోజూ నష్టాలతో ముగిసింది. సెన్సెక్స్ 97.32 పాయింట్ల నష్టంతో 80,267.62 వద్ద, నిఫ్టీ 23.80 పాయింట్ల నష్టంతో 24,611 వద్ద ముగిశాయి. గత ఎనిమిది రోజుల్లో సెన్సెక్స్ 2,746.34 పాయింట్లు నష్టపోయింది. ఎడతెగని ఎఫ్‌పీఐ అమ్మకాలు, బుధవారం వెలువడే ఆర్‌బీఐ ద్రవ్య, పరపతి విధానం ఎలా ఉంటుందోననే ఆందోళన, గురువారం ముగిసే సెప్టెంబరు నెల డెరివేటివ్స్ సెటిల్‌మెంట్ మంగళవారం ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. ప్రధాన సానుకూల అంశాలేవీ లేకపోవడమూ మార్కెట్‌కు కలిసి రాలేదు.




## అహ్మదాబాద్ టెస్టులో భారత్ ఘనవిజయం



అహ్మదాబాద్ టెస్టులో వెస్టిండీస్‌పై భారత జట్టు ఘన విజయం సాధించింది. ఇన్నింగ్స్ 140 పరుగుల తేడాతో భారత్ గెలుపొందింది. భారత్ 448/5 వద్ద డిక్లేర్డ్ ప్రకటించింది. తొలి ఇన్నింగ్స్ లో వెస్టిండీస్ 162కి, రెండో ఇన్నింగ్స్ లో 146 వద్ద ఆలౌట్ అయింది. తొలి ఇన్నింగ్స్ లో సిరాజ్ 4, బుమ్రా 3, కుల్దీప్ యాదవ్ 2 వికెట్లు తీసుకున్నారు. రెండో ఇన్నింగ్స్ లో జడేజా 4, సిరాజ్ 3, కుల్దీప్ 2 వికెట్లు పడగొట్టాడు. భారత బ్యాటర్లు రాహుల్, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్ శతకాలతో రాణించారు. రెండు టెస్టుల సిరీస్ లో భారత్ 1-0 ఆధిక్యంలో ఉంది.

## టీమిండియా టీ20 కెప్టెన్‌గా సూర్యకుమార్



అహ్మదాబాద్: ఆస్ట్రేలియాతో టీ20 సిరీస్‌కు భారత కెప్టెన్‌గా సూర్యకుమార్, వైస్ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్‌ను బీసీసీఐ నియమించింది. శనివారం అహ్మదాబాద్‌లో సెలెక్టర్ల చైర్మన్ అజిత్ అగార్కర్ అధ్యక్షతన జరిగిన ఎంపిక సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. అక్టోబర్ 19 నుండి ప్రారంభం కానున్న ఆస్ట్రేలియా మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ తర్వాత, అక్టోబర్ 29 నుండి ఆస్ట్రేలియాతో జరిగే ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు భారత జట్టునుబీసీసీఐ ప్రకటించింమెన్ ఇన్ బ్లూ జట్టులో ఒక మార్పు తప్ప, 2025 ఆసియా కప్ సమయంలో వారు కలిగి ఉన్న అదే జట్టు ఉంటుంది. స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా టీ20 జట్టు నుండి తన స్థానాన్ని కోల్పోయాడు. శ్రీలంకతో జరిగిన 2025 ఆసియా కప్ సూపర్ ఫోర్ మ్యాచ్‌లో భారత్ మూడవ సూపర్ ఫోర్ ఘర్షణలో అతనికి గాయం కావడంతో పాండ్యా పాకిస్తాన్‌తో జరిగిన టైటిల్ డిసైడర్‌కు దూరమయ్యాడు. దీంతో సెలెక్టర్ల చైర్మన్ అజిత్ అగార్కర్ హార్దిక్ ఎంపికకు సరిపోలేదని ధృవీకరించారు. హార్దిక్ పాండ్యాను తొలగించడంతో పాటు, నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్‌లను ఆస్ట్రేలియా సిరీస్ కోసం ప్రకటించిన టీ20 జట్టులో చేర్చారుభారత టీ20 జట్టు: సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్), తిలక్ వర్మ, నితీష్ కుమార్ రెడ్డి, శివమ్ దూబే, అక్షర్ పటేల్, జితేష్ శర్మ (డబ్ల్యుకె), వరుణ్ చక్రవర్తి, జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్‌సన్ యాదవ్, సంజూకిన్ యాదవ్, సంజూకిన్ యాదవ్, వాషింగ్టన్ సుందర్.

## టీమిండియా వన్డే కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్



%అహ్మదాబాద్: టీమిండియా వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ నియమితులయ్యారు. ఆస్ట్రేలియాతో జరిగే వన్డే సిరీస్ లో పురుషుల 50 ఓవర్ల జట్టుకు రోహిత్ శర్మ స్థానంలో శుభ్‌మన్ గిల్ ను బీసీసీఐ కెప్టెన్‌గా నియమించింది. శనివారం అహ్మదాబాద్‌లో సెలెక్టర్ల చైర్మన్ అజిత్ అగార్కర్ అధ్యక్షతన జరిగిన ఎంపిక సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. అక్టోబర్ 19 నుండి ఆస్ట్రేలియాలో జరిగే మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో గిల్ భారత జట్టుకు నాయకత్వం వహించనున్నారు. ఫిబ్రవరి ప్రారంభంలో భారత్‌కు ఛాంపియన్స్ ట్రోఫీ విజయాన్ని అందించిన రోహిత్ శర్మ, మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీతో పాటు రాబోయే వన్డే సిరీస్ కోసం జట్టులో చేరనున్నారు.2025 ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) సీజన్ తర్వాత రోహిత్, కోహ్లీ ఇద్దరూ మొదటిసారి పోటీ క్రికెట్‌లోకి తిరిగి వస్తున్నారు. ఈ ఏడాది ప్రారంభంలో టెస్టులో కెప్టెన్‌గా బాధ్యతలు స్వీకరించిన శుభ్‌మన్ గిల్‌ను భారత జట్టుకు అన్ని ఫార్మాట్‌లలోనూ కెప్టెన్‌గా చూస్తున్నారు. ఐపీఎల్ సీజన్ మధ్యలో రోహిత్ శర్మ సుదీర్ఘ ఫార్మాట్ నుండి రిటైర్ అయిన తర్వాత ఆతని స్థానంలో గిల్ టెస్ట్ కెప్టెన్‌గా నియమితులయ్యారు. శుభ్‌మన్ నాయకత్వంలో భారతదేశం ఆండర్సన్-టెండూల్కర్ ట్రోఫీని 2-2తో డ్రాగా ముగించింది. ఐదు టెస్టుల సిరీస్‌లో తన ప్రదర్శనతో విమర్శకుల నోళ్లు మూయించారు.

## కెప్టెన్సీ విషయంలో రోహిత్‌తో చర్చించనున్న సెలెక్టర్లు



: టీమ్ఇండియా అక్టోబర్ 19 నుంచి ఆస్ట్రేలియాలో పర్యటించనుంది. ఇందులోభాగంగా మూడు వన్డేలు, అయిదు టీ20లు ఆడనుంది. దీనికి సంబంధించి బీసీసీఐ శనివారం స్క్వాడ్‌ను ప్రకటించే అవకాశముంది. అయితే దీనికి ముందు బీసీసీ సెలక్టర్లు వన్డే కెప్టెన్సీ విషయంలో రోహిత్ శర్మతోచర్చించనున్నట్లు సమాచారం. వన్డేలకు కెప్టెన్‌గా కొనసాగించాలా, వద్దా అనే విషయాన్ని సెలక్టర్లు నేరుగా అతడితోనే చర్చించాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే దీనిపై ఎటువంటి అధికారిక ప్రకటన వెలువడలేదురోహిత్ ఇటీవలే బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో తన ఫిట్‌నెస్ పరీక్షను క్లియర్ చేశాడు. విరాట్ కోహ్లీ అభ్యర్థన మేరకు అతడికి ఇంగ్లాండ్‌లోనే ఈ పరీక్ష నిర్వహించారు. ప్రస్తుతం టీమ్ఇండియా అహ్మదాబాద్ వేదికగా వెస్టిండీస్‌తో మొదటి టెస్ట్ మ్యాచ్ ఆడుతోంది. ఆసియా కపఆడిన తర్వాత రోజుల వ్యవధిలోనే జస్‌ప్రీత్ బుమ్రా శుభ్‌మన్ గిల్ వెస్టిండీస్ టూర్‌లో భాగమయ్యారు. వర్క్‌లోడ్ నేపథ్యంలో ఈ ఇద్దరూ ఆసీస్ టూర్‌కు దూరమయ్యే అవకాశాలు ఉన్నాయి. అయితే గిల్‌ను వన్డేల్లో ఆడనీయకుండా విశ్రాంతినిచ్చి, టీ20 మ్యాచుల్లో ఆడించే ఛాన్స్ సైతం ఉంది. ఇంగ్లాండ్ పర్యటనలో గాయపడిన రిషభ్ పంత్ ఆస్ట్రేలియా టూర్‌లో పాల్గొనే అవకాశాలు దాదాపుగా లేవు. అలాగే టీమ్ఇండియా స్టార్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఇప్పటికే టెస్టులు, టీ20లకు తమ రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. వీరిద్దరూ చివరిసారిగా ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో టీమ్ఇండియా తరపున ఆడుతూ కనిపించారు. దాదాపు ఏడు నెలల విరామం తర్వాత వారు తిరిగి వన్డే జట్టులో భాగం కావాలని చూస్తున్నారు. అలాగే వీరిద్దరూ 2027లో సౌతాఫ్రికా వేదికగా జరగనున్న వన్డే వరల్డ్‌కప్‌లో పాల్గొనాలనుకుంటున్నారు. అయితే రోహిత్‌శర్మను ఇప్పటికిప్పుడు వన్డే కెప్టెన్సీ నుంచి తొలగించే అవకాశాలు కనిపించడం లేదు. కానీ ఈ సిరీస్‌లో విఫలమైతే మాత్రం భవిష్యత్తులో ముప్పు తప్పకపోవచ్చు. ఈ సీజన్‌లో టీమ్ఇండియా కేవలం తొమ్మిది వన్డేలు మాత్రమే ఆడనుంది. బీసీసీఐ ప్రస్తుతం టీ20 వరల్డ్ కప్, వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ సైకిల్‌పై దృష్టిసారిస్తోంది.

## అశ్విన్ లేకుండా స్వదేశంలో తొలి టెస్టు.. రవీంద్ర జడేజా రియాక్షన్ ఇదే



వెస్టిండీస్‌తో జరిగిన తొలి టెస్టులో భారత్ ఘన విజయం సాధించింది. 286 పరుగుల లక్ష్యఛేదనలో విండీస్ 146 రన్స్‌కే ఆలౌటైంది. దీంతో భారత్ ఇన్నింగ్స్ 140 రన్స్ తేడాతో గెలిచింది. రవీంద్ర జడేజా (4/54), (104) ఇటు బౌలింగ్, అటు బ్యాటింగ్‌లో చెలరేగి టీమ్ఇండియా విజయంలో కీలకపాత్ర పోషించాడు. తొలి ఇన్నింగ్స్‌లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన జడ్డూ మ్యాచ్ అనంతరం మాట్లాడాడు. తన చిరకాల బౌలింగ్ భాగస్వామి రవిచంద్రన్ అశ్విన్‌ను మిస్ అవుతున్నానని జడేజా పేర్కొన్నాడు. ఈ స్పిన్ ద్వయం చాలా ఏళ్లపాటు ప్రత్యర్థులకు కొయ్యగా ఉన్న సంగతి తెలిసిందే. వీరిద్దరూ కలిసి 58 మ్యాచ్‌లు ఆడి 587 వికెట్లు పడగొట్టారు. అశ్విన్ గత ఏడాది అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. యాష్ లేకుండా స్వదేశంలో తొలి టెస్టు ఆడిన జడ్డూ.. తన మిత్రుడిని గుర్తుచేసుకున్నాడ'మేము అతడిని (అశ్విన్) మిస్ అవుతున్నాం. చాలా సంవత్సరాలుగా యాష్ భారత క్రికెట్‌కు ఎంతో సేవ చేశాడు. అతను మ్యాచ్ విన్నర్. భారత్‌లో టెస్ట్ ఆడుతున్నప్పుడు అతను బౌలింగ్ చేస్తాడని ఎక్కడో అనిపిస్తుంది. కానీ అతను రిటైర్ అయ్యాడని తర్వాత గుర్తొస్తోంది. కుల్‌దీప్ యాదవ్, వాషింగ్టన్ సుందర్ టెస్టు క్రికెట్‌లో చాలా మ్యాచ్‌లు ఆడారు. కాబట్టి మేము వారిని యువకులు అని పిలవలేము. కానీ అది వేరే కాంబినేషన్. భవిష్యత్తులో జడేజా లేడని మీరు అంటారు. కానీ అప్పుడు మరొకరు వస్తారు. అది జరగాలి. ఇది కొనసాగుతుంది. జట్టు విజయానికి తోడ్పడటం చాలా బాగుంది. బ్యాటింగ్ విషయానికొస్తే నా బలాలపై ఫోకస్ పెట్టి మనస్తత్వాన్ని కొంచెం మార్చుకున్నాను. గతంలో నేను వేరే మనస్తత్వంతో ఆడేవాడిని. ఇప్పుడు కొన్ని మార్పులు చేశాను' అని జడేజా వివరించాడు.

## ఆసీస్‌తో వన్డే సిరీస్.. జడేజాను ఎంపిక చేయకపోవడానికి కారణమిదే: అగార్కర్



త్వరలో టీమ్ఇండియా ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనుంది. ఆతిథ్య జట్టుతో మూడు వన్డేలు, ఐదు టీ20ల సిరీస్‌లో తలపడనుంది. ఈ సిరీస్‌ల కోసం జట్లను ప్రకటించారు. యువ ఆటగాడు శుభ్‌మన్ గిల్‌ను వన్డే సారథిగా నియమించి శ్రేయస్ అయ్యర్‌ను వైస్ కెప్టెన్ చేశారు.మరోవైపు, స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా ను వన్డే జట్టులోకి తీసుకోకపోవడంపై అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మళ్లీ జడ్డూను 50 ఓవర్ల ఫార్మాట్‌లో చూస్తామా? లేదా? అని ఆందోళన చెందుతున్నారు. ఈ విషయమై చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్‌ను ప్రశ్నించగా క్లారిటీ ఇచ్చాడు. ఇది వ్యూహాత్మక నిర్ణయమని, జట్టు సమతుల్యత దృష్ట్యా జడేజాను ఎంపిక చేయలేదని పేర్కొన్నాడ'ప్రస్తుతానికి ఇద్దరు ఎడమచేతి వాటం స్పిన్నర్లను ఆస్ట్రేలియాకు తీసుకెళ్లడం సాధ్యం కాదు. జడేజా సమర్థుడే. బ్యాటింగ్, బౌలింగ్‌తోపాటు ఫీల్డింగ్ అద్భుతంగా చేస్తాడు.

అతను ఛాంపియన్స్ ట్రోఫీ జట్టులో ఉన్నాడు. ఎందుకంటే అక్కడి పరిస్థితుల కారణంగా మేము ఆ అదనపు స్పిన్నర్లను తీసుకున్నాం. ఇప్పుడు మేము ఒకరికి అవకాశం ఇవ్వగలం. వాషింగ్టన్ సుందర్, కుల్‌దీప్ యాదవ్‌లతో జట్టులో సమతుల్యతను కాపాడుకోగలం. ఆస్ట్రేలియాలో మనకు అంతకంటే ఎక్కువ అవసరం ఉంటుందని నేను అనుకోను. ఇది కేవలం మూడు మ్యాచ్‌ల చిన్న సిరీస్. అందరికి అవకాశం ఇవ్వలేము. దురదృష్టవశాత్తు ఈ సారి జడేజా మిస్ అవుతున్నాడు. కానీ అది అంతకు మించి ఏమీ కాదఆస్ట్రేలియా పర్యటనకు భారత వన్డే జట్టు: శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), అక్షర్ పటేల్, కేఎల్ రాహుల్, నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్‌దీప్ యాదవ్, హర్షిత్ రాణా, మహ్మద్ సిరాజ్,, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ, ధ్రువ్ జురెల్, యశస్వి జైస్వాల్.

## పెద్ద మ్యాచ్‌లు ఎలా గెలవాలో రోహిత్ శర్మ నేర్పించాడు: డీకే




: భారత వన్డే జట్టు కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్‌ను నియమించిన సంగతి తెలిసిందే. రోహిత్ శర్మనుంచి గిల్ పగ్గాలు అందుకోనున్నాడు. ఈ లెక్కన అంతర్జాతీయ క్రికెట్‌లో హిట్ మ్యాన్ కెప్టెన్ ఇన్నింగ్స్ ముగిసినట్లే. ఈ నేపథ్యంలో సారథిగా ఉన్నంత కాలం అద్భుతమైన విజయాలు అందించిన రోహిత్‌పై ఇప్పుడు అభిమానులు, సహచర, మాజీ ఆటగాళ్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. మాజీ వికెట్‌కీపర్ దినేశ్ కార్తీకరోహిత్‌ను గొప్ప నాయకుడిగా కొనియాడాడు. పెద్ద మ్యాచ్‌లు ఎలా గెలవాలో రోహిత్ భారత జట్టుకు నేర్పించాడని ప్రశంసించాడు"రోహిత్ శర్మ. చాలా ధన్యవాదాలు. మీరు వ్యూహాత్మకంగా చతురత కలిగిన అద్భుతమైన కెప్టెన్. ఎంతో స్నేహపూర్వకంగా ఉన్నారు. అందరితో కలిసిపోయారు. ఆటగాళ్లు ఎలాంటి ఒత్తిడి లేకుండా సౌకర్యంగా ఉండేలా చేశారు. పెద్ద టోర్నీల్లో అతి ముఖ్యమైన మ్యాచ్‌ల్లో గెలవడానికి ఏమి అవసరమో ప్రస్తుత జట్టుకు నేర్పించావు. కొన్నిసార్లు మేము వెనక్కి తగ్గేవాళ్లం. కానీ నువ్వు.. 'మనం ముందుకు సాగాలి. ప్రత్యర్థిపై మరింత ఒత్తిడి తీసుకురావాలి. మరిన్ని రిస్కులు తీసుకోవాలి. దానిని (ట్రోఫీలు) మరెవరికీ వదిలి వేయవద్దు' అని చెప్పావు. పెద్ద మ్యాచ్‌లలో మరింత బాధ్యత తీసుకుని బ్యాటింగ్ చేశావు. మనం ఆడిన చివరి 3 పెద్ద టోర్నమెంట్లలో భారత్ ఒక మ్యాచ్ మాత్రమే ఓడింది. 2024 టీ20 ప్రపంచ కప్, ఛాంపియన్స్ ట్రోఫీలో అజేయంగా ముందుకు సాగాం. 2023 ప్రపంచ కప్ ఫైనల్‌లో మాత్రమే ఓడాం. అదే జోరు ఇప్పుడు కూడా చూస్తున్నాం. యువ జట్టు అజేయంగా ఆసియా కప్‌ను గెలిచింది. అదే మీరు ఈ టీమ్‌కు అందించారు. మీరు ప్రారంభించినప్పుడు ఉన్నదానికంటే మెరుగైన స్థానంలో ఉంచారు. అది గొప్ప నాయకుడి లక్షణం' అని డీకే వివరించాడు.

# ఫేస్‌బుక్‌లో యువతి పరిచయం.. గోల్డ్ ట్రేడింగ్ పేరిట మోసం



**హైదరాబాద్(మనసులోమాట) అక్టోబర్ 4:** గోల్డ్ (ట్రేడింగ్) పేరిట సైబర్ నేరగాళ్లు యువతి పేరుతో ఓ వ్యక్తిని బురిడీ కొట్టించారు. హిమాయత్ నగర్ కు చెందిన వ్యక్తి సైబర్ నేరగాళ్ల వలలో పడి డబ్బు పోగొట్టుకున్నాడు. గోల్డ్ ట్రేడింగ్ పేరిట సైబర్ నేరగాళురూ. 6.32 లక్షలు దండుకున్నారు. సోషల్ మీడియా ప్లాట్ పామ్ అయిన ఫేస్ బుక్ లో అమృతరెడ్డి పేరిట బాధితుడికి యువతి పరిచయమైంది. ఎన్‌ఎఫ్‌ఎం క్యాపిటల్ మార్కెటింగ్ ఏజెంట్ నంటూ యువతి వ్యక్తితో పరిచయం పెంచుకుంది. గోల్డ్ ట్రేడింగ్ లో హిమాయత్ నగర్ వ్యక్తితో అమృత రెడ్డి పెట్టుబడులు పెట్టించింది. వ్యక్తి అమృతరెడ్డికి రూ. 6.32 లక్షలు బదిలీ చేశాడు. అనంతరం వ్యాలెట్ లో 38,694 డాలర్ల లాభం ఉన్నట్లు వెబ్ సైట్ చూపించింలాభం విత్ డ్రా చేసుకోవాలంటే రూ. 8 లక్షలు చెల్లించాలని సైబర్ నేరగాళు డిమాండ్ చేశారు. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయానని గ్రహించిన బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఎన్‌ఎఫ్‌ఎం క్యాపిటల్ మార్కెట్స్ వంటి ఆన్‌లైన్ ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా అధిక రాబడిని ఇస్తామని హామీ ఇచ్చే ఏజెంట్ల నుండి ఫేస్‌బుక్, వాట్సాప్, ఇతర సోషల్ మీడియా సందేశాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని పోలీసులు కోరారు. పెట్టుబడులు, పన్నులు, ఉపసంహరణ రుసుములు, సమ్మతి ఛార్జీల కోసం తెలియని ఖాతాలకు డబ్బును బదిలీ చేయవద్దని పేర్కొన్నారునకిలీ ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్‌లు బాధితులను మరింత డబ్బు పంపేలా ఆకర్షించడానికి వాలెట్ బ్యాలెన్స్‌లు, లాభాలను పెంచి చూపవచ్చని పోలీసులు పేర్కొన్నారు. ఏదైనా పెట్టుబడి పెట్టే ముందు ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్ చట్టబద్ధత, సెబీ, అధికారిక నియంత్రణ ధృవీకరించని ఏజెంట్లు, ప్లాట్‌ఫామ్‌లతో వ్యక్తిగత బ్యాంకింగ్, కేవైసీ వివరాలను చెప్పవద్దని హెచ్చరించారు. అనుమానాస్పద సందేశాలు, కాల్‌లు లేదా వెబ్‌సైట్‌లను వెంటనే మీ బ్యాంక్, స్థానిక సైబర్ క్రైమ్ అధికారులకు తెలియజేయండన్నారు. సైబర్ మోసాలకు సంబంధించిన ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడితే దయచేసి 8712665171 కు కాల్, వాట్సాప్ సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు.




వరంగల్ మహానగరంలో ఆదివారం ఉదయం

## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పద సంచలన్



**హనుమకొండ(మనసులోమాట) అక్టోబర్ 4:** బీఆర్ఎస్ శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని వరంగల్ మహానగరంలోని కాజీపేట, భవాని నగర్, విశ్వవిద్యాలయ నగర్, హసన్ పర్తి నగర్, హనుమకొండ నగర్, కాశీబుగ్గ నగర్, ఖిలానగర్, వరంగల్ నగరాలలో ఆదివారం ఉదయం రూట్ మార్చ్ (పద సంచలన్) నిర్వహిస్తున్నట్లు బీఆర్ఎస్ మహానగర సంఘ చాలకులు డాక్టర్ బందెల మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పద సంచలన్ లో వేలాది మంది స్వయం సేవకులు పూర్తి గణవేశ(యూనిఫాం)తో పాల్గొంటారఈ రూట్ మార్చ్ లో ముందు వాహనంపై భరతమాత, డాక్టర్ జీ, గురూజీ చిత్రపటాలతోపాటు భగవద్ ధ్వజం అలంకరింపబడి ఉంటుంది. మధ్యలో ఘోష్ వాదకులు ఆనక్ ,వంశీ(వేణువు), పణవ, త్రిభుజి , జల్లరి, శంఖ, శృంగ వాయిద్యాలు వాయిస్తూ రూట్ మార్చ్ లో ఉంటారు. ఈ రూట్ మార్చ్ కు ఘోష్ ప్రముకుడు నేతృత్వం వహిస్తారు. ఆ వెనక స్వయం సేవకులు రూట్ మార్చ్ చేస్తూ గీతాలాపన చేస్తూ అనుసరిస్తారు. హిందూ సమాజంలో జాగృతిని కలిగిస్తూ స్ఫూర్తిని నింపడానికి శతజయంతి సందర్భంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ దేశవ్యాప్తంగా ఈ రూట్ మార్చ్ లను నిర్వహిస్తుందని తెలిపారు.

## యాదాద్రి ఆలయంలో భక్తుల రద్దీ



**హైదరాబాద్, మనసులోమాట) అక్టోబర్ 4:** యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి భక్తుల రద్దీ గణనీయంగా పెరిగింది. వరుస సెలవుల వల్ల యాదగిరిగుట్టకు అధిక సంఖ్యలో భక్తులు భారీగా తరలి వచ్చారు. యాదాద్రిలో స్వామివారిని దర్శించుకోడానికి రెండు గంటల సమయం, ప్రత్యేక ప్రవేశ దర్శనానికి గంట సమయం పడుతుంది. భక్తులు స్వామివారికి ప్రత్యేకంగా కుంకుమార్చనలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తజనసంద్రంగా మారాయి.



మనసులో మాట KANCHARLA




## శోభిత నిక్ నేమ్ ఇండియన్ అంకుల్?

ఇప్పుడు అక్కినేని కోడలు శోభిత కూడా ఒక గమ్మత్తయిన ఆలోచనను ప్రెజెంట్ చేసి ఆశ్చర్యపరిచారు. తనను తాను శోభిత ఇండియన్ అంకుల్! అని బోల్డ్ గా పిలుచుకోవడం ఆశ్చర్యపరిచిందికొన్నిసార్లు సెలబ్రిటీలకు గమ్మత్తయిన ఐడియాలు వస్తుంటాయి. ఇప్పుడు అక్కినేని కోడలు శోభిత కూడా ఒక గమ్మత్తయిన ఆలోచనను ప్రెజెంట్ చేసి ఆశ్చర్యపరిచారు. తనను తాను శోభితఇండియన్ అంకుల్ అని బోల్డ్ గా పిలుచుకోవడం ఆశ్చర్యపరిచింనేను సెల్ఫీ తీసుకునేటప్పుడు ఎప్పుడూ కెమెరా మీద కాకుండా స్క్రీన్ మీద నన్ను నేను చూసుకుంటాను. అది నన్ను %-%ఇండియన్ అంకుల్%-%లాగా మార్చేస్తే.. అయినా ఫర్వాలేదు అని రాసారు ఈ నటి. శోభిత తనను తాను ఇలా పిలవడానికి కారణం తను ధరించిన హ్యాట్ ప్రభావం అంటూ అభిమానులు గెస్ చేస్తున్నారుహ్యాట్ ధరించిన ఫోటోగ్రాఫ్ లోనే కాదు ఇతర ఫోటోల్లోను శోభిత ఈ స్పెషల్ ఫోటోగ్రాఫ్ లో శోభితను హగ్ చేసుకున్న చైతూ తన ముఖం కనిపించకుండా దాచేయడం కూడా గమ్మత్తయిన విషయమేనంటూ  డిజైనర్ దుస్తులు, మేకప్, హెయిర్ స్టైల్ ప్రతిదీ అభిమానులను ఆకట్టుకున్నాయి. వేషధారణల పరంగా ప్రయోగానికి వెనకాడని శోభిత ధరించిన గాజులు, బ్రౌన్ షూస్, స్పోర్టీ ఇన్నర్ లు ప్రతిదీ ప్రత్యేకతను కలిగి ఉన్నాయని అందరూ ప్రశంసిస్తున్నారు. శోభిత ఏం చేసినా అది ప్రత్యేకంగా ఉంటుందని, కెరీర్ లో నటన పరంగా తన ఎంపికలు ప్రత్యేకం..



### ఐదేళ్ల తర్వాత చేతిలో...

## హీరోయిన్ ఆనందం!

తెలుగు ప్రేక్షకులకు తునీగా తునీగా సినిమాతో పరిచయం అయిన ముద్దుగుమ్మ రియా చక్రవర్తి.తెలుగు ప్రేక్షకులకు తునీగా తునీగా సినిమాతో పరిచయం అయిన ముద్దుగుమ్మ రియా చక్రవర్తి. తెలుగులో ఈమె పెద్దగా సినిమాలు చేయకున్నా హీరో సుశాంత్ సింగ్ రాజ్‌పూత్ ఆత్మహత్య తర్వాత దేశం మొత్తం ఈమె పేరు పాపులర్ అయింది. సుశాంత్ ప్రియురాలు రియా చక్రవర్తి అనే విషయం చాలా మందికి తెలుసు. దాంతో ఆమె వల్లే సుశాంత్ చనిపోయాడు అంటూ పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. ఆ సమయంలో దేశవ్యాప్తంగా రియా చక్రవర్తిపై విమర్శలు వచ్చాయి. ముఖ్యంగా రియా చక్రవర్తి స్వయంగా డ్రగ్స్‌ను తెప్పించి సుశాంత్‌కి అలవాటు చేసి, అతడు ఆత్మహత్య చేసుకునే విధంగా ప్రేరేపించింది అంటూ కేసు కూడా నమోదు అయింది. ఇన్నాళ్లు విచారణ జరిగిన విషయం తెల్సిందే. కేసు విచారణలో ఉన్న కారణంగా రియా చక్రవర్తి ఇన్నాళ్లు మీడియా ముందుకు పెద్దగా రాలేదు, విదేశాలకు వెళ్లే అవకాశం దక్కలేరియా చక్రవర్తి తాజాగా ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఆసక్తికర విషయాన్ని షేర్ చేసుకుంది. రియా చక్రవర్తి సోషల్ మీడియాలో తన ఆనందంను అందరితోనూ పంచుకుంది. ఐదేళ్ల తర్వాత నా పాస్‌పోర్ట్ నా చేతికి వచ్చింది. నేను గత ఐదేళ్ల కాలంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నాను. ముఖ్యంగా నా పర్సనల్ జీవితంలో ఎన్నో విషయాల పట్ల రాజీ పడాల్సి వచ్చిందని సన్నిహితుల వద్ద రియా ఆవేదన వ్యక్తం చేస్తూ కామెంట్స్ చేసింది. కేసు విచారణ జరుగుతున్న సమయంలో రియా కు విదేశీ ప్రయాణంకు అనుమతి ఇవ్వలేదు. పాస్ పోర్ట్‌ను స్వాదీనం చేసుకున్న కోర్ట్ ఎట్టకేలకు రియాకు ఆమె పాస్ పోర్ట్‌ను తిరిగి ఇవ్వడం జరిగింది. దాంతో రెక్కలు వచ్చిన పక్షి మాదిరిగా మళ్లీ రియా చక్రవర్తి విదేశాల్లో ప్రయాణించే అవకాశం దక్కిందని ఆమె సన్నిహితులు, ఇండస్ట్రీ వర్గాల వారు మాట్లాడుతున్నారుసుశాంత్ సింగ్ రాజ్‌పూత్ ఆత్మహత్య కేసులోతన పాస్‌పోర్ట్ రావడంతో సెకండ్ ఇన్నింగ్స్‌ను మొదలు పెడతాను అంటూ రియా చక్రవర్తి ఇన్‌స్టాగ్రామ్‌లో తన పాస్‌పోర్ట్ ను చేతిలో పట్టుకుని ఉన్న ఫోటోను షేర్ చేసింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈమె షేర్ చేసిన ఫోటో వైరల్ అవుతోంది. సుశాంత్ సింగ్ రాజ్ పూత్ చనిపోయి దాదాపుగా అయిదు ఏళ్లు పూర్తి అవుతుంది.




## ఆలియా చేయలేనిది పల్లవి చేస్తుందా?

ఇండస్ట్రీలో ఒకరు చేయాల్సిన సినిమాలు మరొకరి చేతిలోకి వెళ్లడం, ఒకరి సినిమాలను మరొకరు చేయడం చాలా కామన్.%ఇండస్ట్రీలో ఒకరు చేయాల్సిన సినిమాలు మరొకరి చేతిలోకి వెళ్లడం, ఒకరి సినిమాలను మరొకరు చేయడం చాలా కామన్. ఇప్పటివరకు అలా ఎన్నో సినిమాలు రాగా, ఇప్పుడు అలా ఒక హీరోయిన్ కోసం అనుకున్న సినిమా మరొక హీరోయిన్ చేతిలోకి వెళ్తున్నట్టు టాక్ వినిపిస్తుంది. టాలీవుడ్ టాలెంటెడ్ డైరెక్టర్ నాగ్ అశ్విన్ ఓ లేడీ ఓరియెంటెడ్ సినిమా చేయాలని ఎప్పట్నుంచో అనుకుంటున్నారనే సంగతి తెలిసిందదీపికా వాకౌట్ తో కల్కి2 మరింత ఆలఆ లేడీ ఓరియెంటెడ్ సినిమాను ఆలియా భట్ తో చేయాలని ఆమెతో డిస్కషన్స్ కూడా జరిపారు. ఆలియా కూడా నాగి చెప్పిన కథపై ఆసక్తిగానే ఉన్నారు. కానీ కల్కి మూవీకి సీక్వెల్ చేయాలనే ఆలోచనతో నాగి ఆ లేడీ ఓరియెంటెడ్ సినిమాను పక్కన పెట్టారు. అన్నీ అనుకున్నట్టు జరిగి ఉంటే కల్కి2 ఇప్పటికే సెట్స్ పైకి వెళ్లి ఉండేది. కానీ అనుకోకుండా దీపికా ఈ ప్రాజెక్టు నుంచి తప్పుకోవడంతో మేకర్స్ ఆమె ప్లేస్ లో ఎవరిని తీసుకోవాలా అని ఆలోచిస్తున్నారులేడీ ఓరియెంటెడ్ మూవీపై నాగి ఫోకపైగా ప్రభాస్ కూడా పలు ప్రాజెక్టులతో బిజీగా ఉండటంతో కల్కి2 సెట్స్ పైకి వెళ్లడానికి టైమ్ పట్టేట్టుంది. ఈ నేపథ్యంలో నాగ్ అశ్విన్ తన దృష్టిని కల్కి2 నుంచి లేడీ ఓరియెంటెడ్ సినిమా వైపు మరల్చాలని చూస్తున్నట్టు తెలుస్తోంది. అందులో భాగంగానే ఆలియాతో చేయాలనుకున్న ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లాలని నాగ్ ప్లాన్ చేస్తున్నారని సమాచారంగత కమిట్‌మెంట్స్ తో బిజీగా ఆలియకానీ ఆలియా తన కమిట్‌మెంట్స్ తో చాలా బిజీగా ఉన్నారు. ఆల్రెడీ 2026 మార్చి నుంచి మడోక్ ఫిల్మ్ బ్యానర్ లో ఛాముండా కోసం బల్క్ లో డేట్స్ ఇచ్చేయడంతో నాగితో కలిసి సినిమా చేయడానికి అవకాశాలు పెద్దగా కనిపించడం లేదు. దీంతో ఆ కథను సాయి పల్లవి తో చేయాలని నాగి ఆలోచిస్తున్నారని తెలుస్తోంది. సాయి పల్లవికి దేశవ్యాప్తంగా మంచి క్రేజ్ ఉంది. పైగా ఆమె గొప్ప నటి కూడాప్రస్తుతం నితేష్ తివారీ దర్శకత్వంలో బాలీవుడ్ లో రామాయణ చేస్తున్న సాయి పల్లవి, రీసెంట్ గానే ఆ సినిమా మొదటి భాగం షూటింగ్ ను పూర్తి చేసుకున్నారు. రెండో భాగం షూటింగ్ మొదలయ్యే వరకు పల్లవి ఖాళీగానే ఉంటారు. ఆ ఖాళీ టైమ్ ను వినియోగించుకోవాలని నాగి ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే సాయి పల్లవితో నాగి ఆ సినిమాకు సంబంధించిన డిస్కషన్స్ చేస్తున్నారని, త్వరలోనే మరిన్ని వివరాలు వెల్లడయ్యే అవకాశముందని చెప్తున్నారు. మరి సాయి పల్లవి ఆ ప్రాజెక్టులో నటించడానికి ఒప్పుకుంటారా లేదా అనేది తెలియాల్సి ఉంది.

# రుక్మిణి నేషనల్ క్రష్ రీప్లేస్..!

ఐతే ఈ సినిమాలో మరో హైలెట్ ఏంటంటే కనకావతి రోల్ చేసిన రుక్మిణి వసంత్. సప్త సాగరాలు దాటి సినిమాతో సౌత్ ఆడియన్స్ కి దగ్గరైన రుక్మిణి వరుస సినిమాలతో అదరగొట్టేస్తుంరిషబ్ శెట్టి కాంతారా ప్రీక్వెల్ గా కాంతారా చాప్టర్ 1 గురువారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. రిషబ్ శెట్టి డైరెక్ట్ చేస్తూ నటించిన ఈ సినిమా మళ్లీ అతని మ్యాజిక్ తో మెస్మరైజ్ చేశాడు. సినిమా చూసిన ఆడియన్స్ సూపర్ అనేస్తున్నారు. కాంతారా సినిమా ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చి సక్సెస్ అయ్యింఆ సినిమాలో క్లైమాక్స్ యాక్టింగ్ తో రిషబ్ శెట్టి నేషనల్ అవార్డ్ అందుకున్నాడు. కాంతారా ప్రీక్వెల్ అదే కాంతారా చాప్టర్ 1 లో కూడా రిషబ్ శెట్టి నెక్స్ట్ లెవెల్ యాక్టింగ్ తో అదరగొట్టాడు. సినిమాపై ఉన్న అంచనాలకు తగినట్టుగానే ఈ సినిమా విజువల్ ఎక్స్ పీరియన్స్ అందించిందిసప్త సాగరాలు దాటి సినిమాతోఐతే ఈ సినిమాలో మరో హైలెట్ ఏంటంటే కనకావతి రోల్ చేసిన రుక్మిణి వసంత్. సప్త సాగరాలు దాటి సినిమాతో సౌత్ ఆడియన్స్ కి దగ్గరైన రుక్మిణి వరుస సినిమాలతో అదరగొట్టేస్తుంది. ఈమధ్యనే శివ కార్తికేయన్ మదరాసి సినిమాలో నటించింది రుక్మిణి. ఇక కాంతారా చాప్టర్ 1లో తన రోల్ తో సర్ ప్రైజ్ చేసింది రుక్మిణి. ఆల్రెడీ యూత్ ఆడియన్స్ ఆమె వల్లో పడగా.. తన పెర్ఫార్మెన్స్ తో మరింత సర్ ప్రైజ్ చేస్తుంది అమ్మడుకాంతారా చాప్టర్ 1 చూసిన ప్రతి ఒక్కరు కూడా రుక్మిణి గురించి ప్రత్యేకంగా చెప్పుకుంటున్నారు. ఇక కొందరైతే నేషనల్ క్రష్ ట్యాగ్ ని రుక్మిణికి ఇచ్చేయాల్సిందే అని అంటున్నారు. నేషనల్ క్రష్ గా రష్మిక మందన్న కొనసాగుతుంది. గ్లామర్, యాక్టింగ్ రెండిటిలో రష్మిక దూసుకెళ్తుంది. ఐతే ఇప్పుడు ఆ నేషనల్ క్రష్ ట్యాగ్ ని రుక్మిణితో రీప్లేస్ చేస్తుందని అంటున్నారు. రుక్మిణి నిజంగానే ఆ రేంజ్ కెపాసిటీ ఉందని ప్రూవ్ చేసుకుంటుందిఎన్టీఆర్ సినిమాలో.కాంతారా చాప్టర్ 1లో ఆమె లుక్స్, యాక్టింగ్ అన్నీ కూడా అదుర్స్ అనిపిస్తున్నాయి. ఇక నెక్స్ట్ అమ్మడు ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబో సినిమాలో ఛాన్స్ అందుకుంది. సో ఆ సినిమాతో మళ్లీ అమ్మడు పాన్ ఇండియా లెవెల్ లో డిస్కషన్స్ లో ఉంటుంది. రుక్మిణి వసంత్ చూస్తుంటే సౌత్ లో టాప్ రేంజ్ కి వెళ్లే ఛాన్స్ ఉందని అనిపిస్తుంది. కాంతారా 1 ని రిషబ్ శెట్టి కోసం మాత్రమే కాదు రుక్మిణి వసంత్ కోసం చూసే వాళ్లు కూడా ఉన్నారంటే నమ్మాల్సిందే. సౌత్ లో ఏమో కానీ టాలీవుడ్ లో మాత్రం రుక్మిణికి క్రేజీ ఫ్యాన్స్ ఉన్నారు. తారక్ సినిమాతో తెలుగులో అమ్మడు స్టార్ రేంజ్ కి వెళ్లబోతుంది. సో రష్మికకు టఫ్ ఫైట్ మొదలైనట్టే అని చెప్పొచ్చు.



# నారీ నారీ వాష్ రూమ్ వార్ హైలైట్

అమ్మాయి- అబ్బాయి మధ్య చిగురించే ప్రేమ, మధ్యలో ప్రవేశించే ఇతరులతో ఆకర్షణలు వెరసి నేటి జెన్ జెడ్ ప్రేమల్లో కన్ఫ్యూజన్ ని తెరపై చూపించారు.%రెండు జంటలు.. వారి మధ్య మకతిక ప్రేమకథలతో బాలీవుడ్ లో చాలా సినిమాలొచ్చాయి. హిందీ చిత్రసీమ స్ఫూర్తితో తెలుగులోను కొన్ని సినిమాలు తెరకెక్కించి దర్శకులు ఘన విజయం సాధించారు. అమ్మాయి అబ్బాయి, ఆ మధ్యలో ప్రవేశించే మరో అమ్మాయి లేదా అబ్బాయి కథల్లో ఎప్పుడూ రొమాన్స్, కామెడీ హైలైట్ గా నిలుస్తాయి. అలాంటి కథతోనే వచ్చింది %-%సన్నీ సంస్కారికి తులసి కుమారి%-%. ఈ చిత్రంలో యువతరం కథానాయకుడు వరుణ్ ధావన్ - జాన్వీ- సన్యా మల్హోత్రా, రోహిత్ సరాఫ్.. వీళ్ల మధ్యలో ప్రేమకథలు ఇంట్రెస్టింగ్ గానే ఉన్నా కానీ, కథ, కథనంలో కొత్తదనం లేకపోవడం అప్పటికే చూసేసిన ఫార్ములాతో సినిమాని నడిపించడంతో ఇది అంతంత మాత్రంగానే ఆడుతోంది. ఈ చిత్రానికి శశాంక్ ఖైతాన్ దర్శకత్వం వహించారఅయితే ఈ చిత్రంలో జాన్వీ కపూర్ - సన్యా మల్హోత్ర ఒకరితో ఒకరు పోటీపడి నటించిన బాత్రూమ్ సీక్వెన్స్ సోషల్ మీడియాల్లో వైరల్ గా మారింది. ఒకరినొకరు డామినేట్ చేసేందుకు పోటీపడే భామలుగా ఇద్దరి నటనా ఆకట్టుకుంది.. ఇలాంటి లైటర్ వెయిన్ ఎలిమెంట్స్ సినిమాకి ప్లస్ అయినా కానీ ఇప్పుడున్న యువతరం ఇంకా ఏదో కావాలని కోరుకుంటారు. కానీ దానిని ఇవ్వడంలో దర్శకుడు సఫలం కాలేదని విశ్లేషణలు వెలువడుతున్నాయిఅమ్మాయి- అబ్బాయి మధ్య చిగురించే ప్రేమ, మధ్యలో ప్రవేశించే ఇతరులతో ఆకర్షణలు వెరసి నేటి జెన్ జెడ్ ప్రేమల్లో కన్ఫ్యూజన్ ని తెరపై చూపించారు. ఈ చిత్రంలో సన్యా మల్హోత్రా, రోహిత్ సరాఫ్ ల నేచురల్ పెర్ఫామెన్స్ ప్రధాన ఆకర్షణ? ఇదొక టైమ్ పాస్ మూవీ. జాన్వీ ఇటీవలి కాలంలో ప్రయోగాత్మక సినిమాల్లో నటిస్తూనే, ఇలాంటి రొమాంటిక్ కామెడీల్లోను నటిస్తోంది. మునుముందు తెలుగులో %-%పెద్ది%-% సినిమాతో అలరించనుంది. వరుణ్ ధావన్ భేధియా 2 లాంటి వైవిధ్యమైన చిత్రం చేస్తూనే, ఇప్పుడు రొమాంటిక్ కామెడీలను వదిలి పెట్టడం లేదు.



Chief  In Editor By KANCHARLA ATCHUTA RAO  PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA...D.NO. 1-96-3,LIG-239/5,SECTOR-5,MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. "RNI,Title-Code:-APTEL/25/A2169", PRINTED By CHAITANYAVARADHI PRINTERSD.NO. 3-9, BHARINIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL : kancharlamedi-apvtltd@gmail.com, CELL : 8374758811*